వరుణ్ హాట్రిక్

- చైనాపై 7-2గోల్స్‌తో భారత్ ఘన విజయం
- ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ హాకీ

లోపలి పేజీలో..

PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 4 | విజయవాడ, శుక్రవారం 4 ఆగస్టు 2023 | 6 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Friday 4 August 2023 | Rs

ఇసుక తవ్వకాలు ఆపండి : ఎన్‌జిటి

న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్‌లో ఇసుక తవ్వకాలను వెంటనే ఆపేయాలని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్‌జిటి) తీర్పు వెలువరించింది. నాగేంద్రకుమార్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన ధర్మాసనం.. రాష్ట్రంలోని 110 ఇసుక రీచ్‌లలో వెంటనే తవ్వకాలు నిలిపేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఇసుక తవ్వకాలపై సుప్రీంకోర్టు ఆదేశాలను తీర్పులో పేర్కొన్న ఎన్‌జిటి.. గత ఉత్తర్వులు అరణియార్ నదిలోని 18 రీచ్‌లకే పరిమితం కాదని స్పష్టం చేసింది. తమ ఆదేశాలను ఎపి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఎన్‌జిటి వ్యాఖ్యానించింది. ట్రిబ్యునల్ తీర్పునకు ఎపి ప్రభుత్వం వక్రభాష్యం చెప్పిందని ఆగ్రహం వ్యక్తం చేసింది.

రాష్ట్ర పర్యావరణ అంచనా కమిటీ (సియా) ఆదేశాల తర్వాత ఇసుక తవ్వకాలపై నివేదించాలని ఎపి ప్రభుత్వాన్ని ఎన్‌జిటి ఆదేశించింది. ఇసుక తవ్వకాలపై జెపి వెంచర్స్ కూడా నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర పర్యావరణ అంచనా కమిటీ ఉత్తర్వులను అమలు చేయాలన్న ఎన్‌జిటి.. పర్యావరణ అనుమతులు తీసుకునే వరకు తవ్వకాలు చేపట్టరాదని స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేసింది.

చింతూరులో వరద బాధితులను పరామర్శిస్తున్న వి శ్రీనివాసరావు, మంతెన, కిరణ్ తదితరులు

ఇవి 'పోలవరం' వరదలే!

- బాధితుల పట్ల ప్రభుత్వ దుష్టబుద్ధి
- పునరావాసం ప్రకటించకపోతే సమరమే
- 7న ఢిల్లీలో ధర్నా
- ముంపు ప్రాంతాల పర్యటనలో వి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-యంత్రాంగం

'ఇవి సాధారణ వరదలు కావు. మామూలుగా వచ్చే వరదలైతే కిందకు వెళ్లిపోయేవి. కాఫర్ డ్యామ్ అడ్డుపడటంతో బ్యాక్ వాటర్ కారణంగా గ్రామాలు మునిగిపోతున్నాయి. కాబట్టి ఇవి పోలవరం బ్యాక్ వాటర్ వరదలే' అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. పోలవరం ముంపు మండలాలైన ఎటపాక, కూనవరం, వి.ఆర్.పురం, చింతూరు మండలాలలో ముంపునకు గురైన పలు గ్రామాలలో ఆయన గురువారం పర్యటించారు. బాధితుల కష్టాలు విన్నారు. వారిని ఓదార్చారు. పోలవరం ముంపు బాధితులందరికీ న్యాయం జరిగేంత వరకు సిపిఎం అండగా ఉంటుందని చెప్పారు. అనంతరం చింతూరు, వి.ఆర్.పురంలో ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ మామూలుగా అయితే భద్రాచలం దగ్గర 42 అడుగులకు వరద చేరితే వీరాయి గూడెం గ్రామంలోకి నీరు వచ్చేదని, ఇప్పుడు భద్రాచలం దగ్గర 35 అడుగులు వచ్చేసరికే ఊళ్లు అన్నీ మునిగిపోతున్నాయని చెప్పారు. కాఫర్ డ్యాం అడ్డు పడడంతో గ్రామాలు బ్యాక్ వాటర్‌తో మునిగిపోతున్నాయని వివరించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కారణంగానే ఈ పరిస్థితి ఏర్పడుతోంది కాబట్టి నీట మునిగిన గ్రామాలన్నింటిని ముంపు గ్రామాలుగా గుర్తించి, పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో ఉదారంగా స్పందించాల్సిన ప్రభుత్వం దానికి భిన్నంగా 'వరదలు వస్తాయి. కొట్టుకుపోండి. లేదా ఖాళీ చేసి వెళ్ళిపోండి. మా పని సులువైపోతుంది' అన్నట్లు నిర్దాక్షిణ్యంగా వ్యవహరిస్తోందన్నారు. ప్రజలను ఎలాగైనా ఇక్కడ నుండి తరిమేయాలనే దుష్ట బుద్ధి తప్ప ఆదుకోవాలి, పునరావాసం కల్పించాలన్న సత్సంకల్పం ప్రభుత్వంలో కనిపించడంలేదన్నారు. ఈ వైఖరిని సిపిఐ(ఎం) తీవ్రంగా ఖండిస్తోందని, ఇప్పటికైనా తప్పుదిద్దుకుని బాధితులని ఆదుకోకపోతే వైసిపి ప్రభుత్వానికి భవిష్యత్తు ఉండదని హెచ్చరించారు. బాధితులందరికి పునరావాసం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 7వ తేదీన ఢిల్లీలో ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. సిపిఐ(ఎం) నిర్వహించిన పాదయాత్ర తర్వాత మరలా సర్వే చేస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు ఈ వరదలను చూసైనా ప్రభుత్వం తక్షణమే స్పందించాలన్నారు. వరదలలో ప్రజానీకాన్ని రాష్ట్ర

మిగతా 5లో

ఆర్-5 జోన్‌లో ఇళ్ల నిర్మాణాలపై స్టే

హైకోర్టు కీలక ఉత్తర్వులు • రైతాంగంలో హర్షం • నిలిచిన పనులు

ప్రజాశక్తి-యంత్రాంగం

రాజధాని అమరావతిలో ఆర్-5 జోన్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇళ్ల నిర్మాణాలపై హైకోర్టు స్టే ఇచ్చింది. ఇళ్ల నిర్మాణాలను నిలిపేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ గురువారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఇక్కడ ఇళ్ల నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వానికి గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లైంది. హైకోర్టు తీర్పు పట్ల రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన రైతుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమైనాయి. న్యాయ వ్యవస్థకు ధన్యవాదాలు తెలుపుతూ అనేకచోట్ల రైతులు ప్రదర్శనలు, నినాదాలు చేశారు. తుళ్లూరు, కృష్ణాయపాలెంలోని దీక్షా శిబిరాల్లో న్యాయ దేవతలకు పాలాభిషేకం చేశారు. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో కృష్ణాయపాలెంలోని ఆర్-5 జోన్‌లో జరుగుతున్న ఇళ్ల నిర్మాణ పనులు నిలిచిపోయాయి. అక్కడ నిర్మాణ పనుల్లో ఉన్న కార్మికులను పోలీసులు బయటకు పంపించారు. అంతకముందు జస్టిస్ డివిఎస్ఎస్ సోమయాజులు, జస్టిస్ సిహెచ్ మానవేంద్రనాథ్ రాయ్, జస్టిస్ రవీనాథ్ తిల్హరితో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఆర్-5 జోన్‌లో ఇళ్ల నిర్మాణాలపై విచారణ జరిపింది. ఇళ్ల పట్టాల కేటాయింపు కోర్టు ఇచ్చే తుది ఉత్తర్వులకు లోబడి ఉంటాయని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను గుర్తు చేసిన ధర్మాసనం తుది తీర్పు ప్రభుత్వానికి వ్యతిరేకంగా వస్తే ఇళ్ల నిర్మాణాలకు చేసే ప్రజాధనం వృథా అవుతుందనే కోణంలో స్టే ఇస్తున్నట్లు ప్రకటించింది. ఇళ్ల నిర్మాణంపై దాఖలైన వివిధ పిల్‌లను పరిశీలించిన అనంతరం ఈ మేరకు ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.

తుళ్లూరు దీక్ష శిబిరంలో న్యాయదేవతకు పాలాభిషేకం చేస్తున్న రైతులు, మహిళలు

తీర్పులో ఏముంది?

'భూ సమీకరణ పథకం కింద సేకరించిన భూములను వివిధ సంస్థలకు కేటయించడంపై అమరావతి ల్యాండ్ అలాట్మెంట్ రూల్స్ 2017లో వచ్చాయి. వీటి ప్రకారం భూ కేటాయింపులకు ముందు పబ్లిక్ నోటీసు ఇవ్వాలి. సిఆర్‌డిఎ నిర్ణయించిన ధర మేరకు పూర్తి చెల్లింపులు జరిగాక 30 రోజుల్లోగా కొనుగోలుదారు ఒప్పందం చేసుకోవాలి. దీని ప్రకారం భూమి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.345 కోట్లు సిఆర్‌డిఎకు చెల్లించాల్సివుంది. జూన్ 23 వరకు ఎలాంటి సొమ్ము చెల్లించలేదు. సిఆర్‌డిఎ కమిషనరు సొమ్ము చెల్లింపు గడువును పొడిగిస్తున్నారు. నిర్మాణాలకు తగిన అనుమతులు తీసుకున్నట్లు ఆధారాలు చూపించలేదు. డబ్బులు చెల్లించకుండా, ఒప్పందాలు చేసుకోకుండా, నిర్మాణాలకు ఎటువంటి అనుమతి లేకుండా ఇళ్లు నిర్మించడం నిబంధనలకు వ్యతిరేకం. దీనిపై కూడా పూర్తిగా విచారణ చేయాల్సి వుంది. ఇళ్ల నిర్మాణం కోసం రూ.1,081 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. సిఆర్‌డిఎ నుంచి స్థలం కొనుగోలుకు రాష్ట్రం రూ.345 కోట్లు ఖర్చు చేస్తోంది. రెండూ కలిపితే రూ.1,426 కోట్లకు ఖర్చు చేరుతుంది. ఇళ్ల పట్టాల కేటాయింపులు తుది తీర్పుకు లోబడి ఉంటాయని సుప్రీంకోర్టు ఉత్తర్వుల్లో పేర్కొన్న నేపథ్యంలో రూ.1,426 కోట్ల ఖర్చు చేశాక తీర్పు వ్యతిరేకంగా వస్తే అంత భారీ మొత్తంలో చేసిన ప్రజాధనాన్ని తిరిగి రాబట్టలేం.' అని ఉత్తర్వుల్లో పేర్కొంది. 'అమరావతి అభివృద్ధి కోసం ఇళ్లు కోల్పోయిన వారికి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని చట్టంలో ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఇతర ప్రాంతాల వారికి కూడా రాజధాని ప్రాంతంలో స్థలాలు ఇచ్చి నిర్మాణం చేస్తామంటోంది. దీనికి చట్టం అనుమతిస్తుందో లేదో అనే అంశంపై సమగ్ర విచారణ జరగాల్సి వుంది' అని ధర్మాసనం అభిప్రాయపడింది. 'అమరావతి రైతుల హక్కులు, మాస్టర్ ప్లాన్ మార్పులు వంటి వివాదాలపై తుది తీర్పులు రావాల్సి వుంది. ఒకదానితో మరొకటి ముడిపడిన అంశాలివి. ఈ పరిస్థితుల్లోనే స్టే ఇవ్వడమే మా ముందున్న మార్గం. ఇతర అంశాలపై ఇరుపక్షాల వాదనలు చెప్పినప్పటికీ వాటి జోలికి వెళ్లలేదు' అని ధర్మాసనం పేర్కొంది.

సుప్రీంకు వెళ్తాం

- హైకోర్టు తీర్పుపై సజ్జల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అమరావతి ప్రాంతంలో ఆర్-5 జోన్‌లో పేదలకు ఇచ్చిన ఇళ్లస్థలాలపై హైకోర్టు ఇచ్చిన స్టేపై న్యాయపోరాటం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. అమరావతిలోని ప్రభుత్వానికి చెందిన భూములపై కొందరు రాజకీయం చేస్తున్నారని అన్నారు.

రాజకీయ కుట్రలు, కోర్టు కేసుల ఆటంకాలు దాటుకుని ఇటీవలే అమరావతిలోని ఆర్-5 జోన్‌లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 50 వేల మందికి పట్టాలు ఇచ్చి ఇళ్ల నిర్మాణాన్ని కూడా మొదలు పెట్టామని తెలిపారు. అయితే ఇళ్ల నిర్మాణాన్ని ఆపేలా కుట్రపూరితంగా కేసులు వేశారని విమర్శించారు. మొదటి నుండి అక్కడ పేదలు ఉండకూడదని టిడిపి పట్టుబడుతోందని అన్నారు. అమరావతిలో 1,400 ఎకరాల్లో పేదలకు ఇళ్లు కట్టి ఇస్తుంటే టిడిపికి చెందినవారు రైతుల ముసుగులో హైకోర్టుకు వెళ్లారని విమర్శించారు. హైకోర్టు తీర్పుపై వాస్తవాలను ప్రతిబింబించేలా సుప్రీంకోర్టులో కేసు వేయనున్నామని తెలిపారు.

పోలవరం పరిహారం, పునరావాసానికి

కేంద్ర ప్రభుత్వం నిధులివ్వాలి

- మొదటి దశ ఆర్ అండ్ ఆర్ పూర్తి చేసే దిశగా ఉన్నాం
- కేంద్ర జలశక్తి మంత్రిని కలిసిన అనంతరం రాష్ట్ర మంత్రి అంబటి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

పోలవరం ప్రాజెక్టు పరిహార, పునరావాసం (ఆర్ అండ్ ఆర్) పూర్తి కాలేదని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబు తెలిపారు. పరిహార, పునరావాస ప్యాకేజీ కేంద్ర ప్రభుత్వం ఇవ్వాల్సి ఉందని అన్నారు. గురువారం నాడిక్కడ కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ను రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబు కలిశారు. అనంతరం ఎపి భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైసిపి ఎంపిలు పిల్లి సుభాష్ చంద్రబోస్, నందిగం సురేష్‌లతో కలిసి మాట్లాడారు. "కేంద్ర మంత్రిని పోలవరం ప్రాజెక్టు సందర్శించాలని కోరాను. సాధ్యమైనంత త్వరలోనే పోలవరం సందర్శిస్తానని చెప్పారు. ఎపి ప్రభుత్వం నవంబర్‌లో విశాఖపట్నంలోని నిర్వహిస్తున్న అంతర్జాతీయ నీటిపారుదల, డ్రైనేజీ కాన్ఫెరెన్స్ (ఐసిఐడి)కు రమ్మని కోరా. ఆయన రాజస్థాన్ ఎన్నికలు ఉండటంతో స్పష్టత ఇవ్వలేదు. అలాగే డయాఫ్రం వాల్, పోలవరం నిధులు గురించి చర్చించా" అని తెలిపారు. "పోలవరం ప్రాజెక్టు రెండు దశల్లో ఉంటుందని, మొదటి దశ 41.5 మీటర్ల ఎత్తు, రెండో దశ 45.72 ఎత్తు. అయితే మొదటి దశ (41.5 మీటర్ల)కు సంబంధించిన మొత్తం పరిహారం, పునరావాసం (ఆర్ అండ్ ఆర్) పూర్తి చేసే దిశగా ఉన్నాం. కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వాల్సి ఉంది. కేంద్రం నుంచి రూ.12,911 కోట్లు విడుదల అయితే అన్నీ పూర్తి అవుతాయి. రెండో దశకు సంబంధించిన పునరావాస, పరిహార ప్యాకేజీ చాలా ఎక్కువ అవసరం అవుతుంది" అని అన్నారు. కాఫర్ డ్యాం నిర్మాణం జరగకుండానే డయాఫ్రం వాల్ నిర్మించడం వల్ల, వరదలు వల్ల దెబ్బతిన్నదని తెలిపారు. ఎగువ కాఫర్ డ్యాం, దిగువ కాఫర్ డ్యాంలు తమ ప్రభుత్వం హయాంలోనే పూర్తి చేశామని, ఇప్పుడు వరదల వల్ల నష్టమేమీ జరగదని అన్నారు. దెబ్బతిన్న డయా ఫ్రం వాల్ మరమ్మత్తులు చేయాలా? లేక కొత్త డయాఫ్రం వాలు కట్టాలా? అని చర్చ జరుగుతోందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర అధికారులు, నిపుణులు కొత్త డయాఫ్రం వాలు కట్టాలని ఆలోచనతో ఉన్నారని, అయితే సిడబ్ల్యుసి, పిపిఎ ఏం నిర్ణయం తీసుకుంటాయో చూడాల్సి ఉందని అన్నారు. డయాఫ్రం వాల్ ఒక్కటే కాదని, వాల్‌కి ముందు, వెనుక భాగాల్లో ఇసుక కొట్టుకుపోయి పెద్ద పెద్ద అగాధాలు ఏర్పాడ్డాయని, వాటిని పూడ్చడానికి అదనంగా రూ.2,500 కోట్లు ఖర్చు అవుతుందని తెలిపారు. తమ హయంలో గైడ్ బండ్ కుంగడం లాంటి చిన్న తప్పిదం జరిగిందని, దాన్ని సరిచేసేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. అయితే గైడ్ బండ్ ఒరిజినల్ డిజైన్‌లో లేదని, తరువాత స్పిల్‌వే వద్ద సమస్య వస్తుందేమోనని జత చేశారని చెప్పారు. రాయలసీమ పర్యటన చేస్తున్న చంద్రబాబు 14 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా ఉన్నారని, ఎన్ని ప్రాజెక్టులు కట్టారని ప్రశ్నించారు. బ్రో సినిమాకు పవన్ కల్యాణ్ ఎంత పారితోషికం తీసుకుంటారో బహిరంగంగా ప్రకటించాలని, అప్పుడు పారదర్శకంగా ఉన్నట్లు అని అన్నారు.

కేంద్ర మంత్రితో సమావేశమైన అంబటి

అక్రమ మైనింగ్‌లో బ్రిజ్ భూషణ్

- విచారణ జరపనున్న ఎన్‌జీటీ

5

10.36 కోట్ల జన్‌ధన్ ఖాతాల్లో లావాదేవీల్లేవ్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

గతేడాది దేశవ్యాప్తంగా 10.36 కోట్ల జన్‌ధన్ బ్యాంక్ ఖాతాల్లో జీరో లావాదేవీలు జరిగాయని కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి భగవత్ కరాడ్ తెలిపారు. రాజ్యసభలో సిపిఐ ఎంపి బినయ్ విశ్వం అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 2022-23లో ప్రభుత్వ బ్యాంకుల్లో (ప్రాంతీయ బ్యాంకులతో సహా) ఉన్న10.36 కోట్ల జన్‌ధన్ బ్యాంక్ ఖాతాల్లో ఒక్క రూపాయి కూడా లావాదేవీలు జరగలేదని మంత్రి తెలిపారు. 2022-23లో ప్రధాన మంత్రి జన్‌ధన్ యోజన (పిఎంజెడివై) ఖాతాల్లో జరిగిన మోసాలపై 796 కేసులు నమోదు అయ్యాయని తెలిపారు.

సమర్ధవంతంగా సహాయ చర్యలు

- వరదలపై సమక్షలో సిఎం ఆదేశం
- 7,8 తేదీలల్లో ముంపు ప్రాంతాల్లో పర్యటన

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయ, పునరావాస పనులను సమర్ధవంతంగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారు. వరద ప్రభావిత జిల్లాలైన అల్లూరిసీతారామరాజు, ఏలూరు, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, అంబేద్కర్ కోనసీమ జిల్లాల కలెక్టర్లతో సిఎం జగన్మోహన్‌రెడ్డి సోమవారం సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విమర్శలకు తావులేకుండా సహాయ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నెల 7, 8 తేదీల్లో తానే స్వయంగా వరద ప్రాంతాల్లో పర్యటిస్తానని తెలిపారు. వరద సహాయ కార్యక్రమాల్లో ఉదారంగా వ్యవహరించాలన్నారు. ఇంట్లోకి వరదనీరు వచ్చినా, అలాగే వరద కారణంగా సంబంధాలు తెగిపోయిన వారికి కచ్చితంగా నిర్ణయించిన రేషన్‌ను, తాగునీరు కూడా అందించాలన్నారు. ఈ సహాయం అందని వరద బాధిత కుటుంబం ఉండకూడదని ఆదేశించారు. సహాయ శిబిరాల్లో ఉండి, వారు తిరిగి ఇళ్లకు వెళ్లేటప్పుడు ప్రతి కుటుంబానికి రూ2000, వ్యక్తులైతే రూ1000లు ఇచ్చి పంపించాలన్నారు. కలెక్టర్లు బాగా చూసుకున్నారనే మాట వినిపించాలని చెప్పారు. వరద కారణంగా కచ్చా ఇల్లు పాక్షికంగానైనా, పూర్తిగానైనా ధ్వంసం అయితే ఎట్టిపరిస్థితుల్లోనూ వర్గీకరణ చేయొద్దని వారందరికీ కూడా రూ 10 వేలు చొప్పున సహాయం అందించాలన్నారు. వరదనీరు తగ్గగానే పారిశుద్ధ్య కార్యక్రమాలు కొనసాగించాలని ఆదేశించారు. సమావేశంలో మంత్రి ధర్మాన ప్రసాదరావు, సిఎస్ కెఎస్ జవహర్ రెడ్డి, డిజిపి కెవి రాజేంద్రనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సిఎం క్యాంపు కార్యాలయం వద్ద మహిళ ఆత్మహత్యాయత్నం

పటిష్టంగా ఉద్యోగుల ఆరోగ్య పథకం

- ఇహెచ్‌ఎస్ స్టీరింగ్ కమిటీలో సిఎస్

2

నడి రోడ్డుపై

మహిళా లెక్చరర్ హత్య

- మదనపల్లిలో దారుణం

ప్రజాశక్తి- మదనపల్లె అర్బన్

అన్నమయ్య జిల్లా మదనపల్లెలో దారుణం చోటు చేసుకుంది. పట్టపగలు నడిరోడ్డుపై మహిళా లెక్చరర్ హత్యకు గురయ్యారు. మృతురాలి కుటుంబసభ్యుల కథనం ప్రకారం... ప్రశాంత్ నగర్‌కు చెందిన కదీర్ అహ్మద్ భార్య రుక్సానా (32) మదనపల్లెలోని జ్ఞానాంబిక జూనియర్ కళాశాలలో ఇంగ్లీషు లెక్చరర్‌గా పనిచేస్తున్నారు. గురువారం సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో కాలేజీ నుంచి తన ఇంటికి ద్విచక్ర వాహనంపై ఆమె వెళ్తున్నారు. ప్రశాంత్ నగర్‌లోని సంగం ఫంక్షన్ హాల్ రోడ్డులో గుర్తు తెలియని దుండగులు ద్విచక్ర వాహనంపై వచ్చి ఆమెను వెంటాడి మరీ గొంతు కోసి హత్య చేశారు.

అనంతరం వారు తమ ద్విచక్ర వాహనాన్ని అక్కడే వదిలి పరారయ్యారు. ఘటనా స్థలాన్ని మదనపల్లి డిఎస్‌పి కేశప్ప, వన్‌టౌన్ సిఐ మహబూబ్ బాషా, టూ టౌన్ ఎస్ఐ మధుసూదన్‌రెడ్డి పరిశీలించారు. సిసి కెమెరాల ద్వారా నిందితులను గుర్తించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. మృతదేహాన్ని మదనపల్లి జిల్లా ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

రుక్సానా భర్త కదీర్ అహ్మద్ పట్టణంలో విద్యుత్ సబ్‌స్టేషన్‌లో డ్యూటీ ఆపరేటర్‌గా పని చేస్తున్నారు. రుక్సానాకు చాలా సంవత్సరాల క్రితం వివాహమైనా పిల్లలు లేకపోవడంతో కదీర్ 2వ వివాహం చేసుకున్నారు. రెండవ భార్య అయిషాకు కూడా పిల్లలు లేరు. రుక్సానాకు 18 నెలల క్రితం ఆడపిల్ల జన్మించింది. దీంతో, అప్పటి నుంచి అయిషా బంధువులు ఆమెపై కక్ష పెంచుకున్నారు. చంపుతామని బెదిరించారు. పలుమార్లు గొడవకు దిగారు. దీనిపై రెండవ పట్టణ పోలీసులకు తాము ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని రుక్సానా తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. అయిషా బంధువులే తమ కుమార్తెను హత్య చేసి ఉంటారన్న అనుమానాన్ని వ్యక్తం చేశారు.

రుక్సానా

మన్యం బంద్ సంపూర్ణం

మణిపూర్‌లో ఆదివాసీలపై మారణహోమాన్ని నిరసిస్తూ ఆగ్రహ జ్వాలలు

ప్రజాశక్తి- యంత్రాంగం

మణిపూర్‌లో ఆదివాసీలపై మారణహోమాన్ని నిరసిస్తూ చేపట్టిన గురువారం చేపట్టిన ఏజెన్సీ బంద్ విజయవంతమైంది. అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, ఏలూరు జిల్లాల్లో ఆర్‌టిసి బస్సులు, ప్రయివేట్ వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. బ్యాంకులు, వర్తక, వాణిజ్య సంస్థలు, హోటళ్లు మూతపడ్డాయి. వ్యాపారులు తమ దుకాణాలను స్వచ్ఛందంగా మూసివేసి బంద్‌కు మద్దతు ప్రకటించారు.

ప్రభుత్వ, ప్రయివేట్ రంగాల్లో కార్యకలాపాలు స్తంభించాయి. బంద్‌లో భాగంగా ప్రదర్శనలు, ర్యాలీలు, మానవహారాలు నిర్వహించారు. ఆదివాసీ గిరిజన సంఘం, గిరిజన సమాఖ్య, పలు ఆదివాసీ సంఘాలు బంద్ విజయవంతానికి కృషి చేశాయి. పర్యాటక కేంద్రాలైన అరకులోయలోని గిరిజన మ్యూజియం, పద్మావతి గార్డెన్, కాఫీ మ్యూజియం, అనంతగిరిలోని బొర్రా గుహలు మూతపడ్డాయి. చాపరాయి, కటికి, తాడిగుడ, జలపాతాలు నిర్మానుష్యంగా మారాయి. పెదబయలులో ఉదయం ఆరు గంటల నుండి జోరు వర్షం పడుతున్నా బంద్ విజయవంతమైంది. ముంచంగిపుట్టు నాలుగు రోడ్ల కూడలి నుంచి పోలీస్ స్టేషన్ బస్ స్టాప్ వరకు ర్యాలీ నిర్వహించి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. చింతపల్లిలో హనుమాన్ జంక్షన్ నుంచి సంతపాకల వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ మానవహారంగా ఏర్పడ్డారు. రంపచోడవరంలో వ్యాపారులు స్వచ్ఛందంగా షాపులు మూసివేసి బంద్‌కు సంపూర్ణ తెలిపారు. అంబేద్కర్ కూడలిలో నిర్వహించిన రాస్తారోకోలో ఎపి ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు, అరకులో గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర, పాడేరులో ఆదివాసి గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పలనర్స మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న హింసకాండ, మారణ

మిగతా 5లో

అరకులో చేపట్టిన నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర

జ్ఞాన్‌వాపి సర్వేకు ఎఎస్‌ఐ సిద్ధం

సుప్రీంను ఆశ్రయించిన ముస్లిం పెద్దలు

న్యూఢిల్లీ : జ్ఞాన్‌వాపి మసీదు ప్రాంగణాన్ని శాస్త్రీయంగా సర్వే చేసేందుకు అలహాబాద్ హైకోర్టు ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా(ఏఎస్‌ఐ)ను అనుమతించింది. దీంతో శుక్రవారం తెల్లవారు జామున సర్వేకు ఏఎస్‌ఐ సన్నాహాలు చేసుకుంది. మరోవైపు దీనికి వ్యతిరేకంగా ముస్లిం పెద్దలు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. మసీదు ప్రాంగణం లోపల ప్రార్థనలు చేసుకునే హక్కును కోరుతూ హిందూ న్యాయవాదుల బృందం వేసిన పిటిషన్‌పై గతనెల 21న వారణాసి జిల్లా కోర్టు మొదట సర్వేను ఆదేశించింది. అయితే, సర్వేకు వ్యతిరేకంగా మసీదు కమిటీ హైకోర్టును ఆశ్రయించేందుకు.. గతనెల 24న సుప్రీంకోర్టు మధ్యంతర స్టే విధించింది.అయితే గురువారం అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రిటింకర్ దివాకర్ మసీదు కమిటీ పిటిషన్‌ను తోసిపుచ్చారు. ప్రాంగణంలో ఏఎస్‌ఐ సర్వే కోసం వారణాసి కోర్టు ఆదేశాలను హైకోర్టు సమర్థించింది. న్యాయ ప్రయోజనాల దృష్ట్యా శాస్త్రీయ సర్వే అవసరమని న్యాయస్థానం అభిప్రాయపడింది. కేసులో ఇరు పక్షాలు తమ సాక్ష్యాలను సమర్పించిన తర్వాత తదుపరి దశలో మాత్రమే ఇటువంటి సర్వేలను అనుమతించాలని మసీదు ప్యానెల్ హైకోర్టు ముందు వాదించింది. తవ్వకం పనులు మసీదు నిర్మాణ సమగ్రతను దెబ్బతీస్తాయని కూడా వివరించింది.

వైసిపి హయాంలో 198 ప్రాజెక్టులు రద్దు

అధికారంలోకి వస్తే ప్రతి ఎకరానికీ నీరు : చంద్రబాబు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

వైసిపి అధికారంలోకి వచ్చాక రాష్ట్ర వ్యాప్తంగా 198 సాగునీటి ప్రాజెక్టులను (ప్రీ క్లోజర్) రద్దు చేసిందని టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి అజ్ఞానం, మూర్ఖత్వంతో రాయలసీమ ప్రాంతం విధ్వంసానికి గురైందని విమర్శించారు. తాము అధికారంలోకి వస్తే అనంతపురం జిల్లాతోపాటు, రాయలసీమను సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చారు. రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులపై ఆయన చేపట్టిన యాత్ర గురువారం అనంతపురం, సత్యసాయి జిల్లాల్లో కొనసాగింది. అనంతపురం నగరంలోని ఎంవైఆర్ ఫంక్షన్ హాలులో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సాగునీటి ప్రాజెక్టుల గురించి వివరించారు. గోదావరి-కృష్ణా-పెన్నా నదుల అనుసంధానం చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా తెలిపారు. నదుల అనుసంధానం ద్వారా రాయలసీమ ప్రాంతానికి 280 టిఎంసిల నీటిని నేరుగా అందించేందుకు వీలుందని పేర్కొన్నారు. తద్వారా రాయలసీమ ప్రాంతాన్ని రతనాల సీమగా మార్చవచ్చని తెలిపారు. పవర్ పాయింట్ ప్రజంటేషన్ అనంతరం ఆయన ఆత్మకూరు మండలంలోని సింగనగుట్టపల్లి వద్ద జరుగుతున్న హంద్రీనీవా పంప్ హౌస్ పనులను పరిశీలించారు. అనంతరం పెనుకొండ వద్ద కియా కార్ల పరిశ్రమను సందర్శించారు. అక్కడి నుంచి గోరంట్ల మీదుగా కదిరి చేరుకున్నారు.

ఈ సందర్భంగా పలుచోట్ల ప్రజలను ఉద్దేశించి చంద్రబాబు మాట్లాడారు. వైసిపి అధికారంలోకి వచ్చాక సాగునీటి ప్రాజెక్టుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శించారు. ఈ నాలుగేళ్ల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా 198 ప్రాజెక్టులను రద్దు చేసినట్టు తెలిపారు. ఇందులో రాయలసీమకు సంబంధించి 102 ప్రాజెక్టులున్నాయన్నారు. అనంతపురం జిల్లాలో 38 ప్రాజెక్టులను రద్దు చేశారని తెలిపారు.

అనంతపురం జిల్లా ఆత్మకూరు మండలం సింగనగుట్ట వద్ద ఆగిప హంద్రీనీవా కాలువ పనులను చూపిస్తున్న చంద్రబాబు నాయుడు

'కియా'పై జగన్‌వి పిట్టకథలు

కియా పరిశ్రమపై వైఎస్.రాజశేఖర్‌రెడ్డికి కల వస్తే ఇక్కడికొచ్చినట్టు ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి పిట్టకథలు చెబుతున్నారని చంద్రబాబునాయుడు ఎద్దేవా చేశారు. అన్ని రాష్ట్రాలు పోటీపడినా ఒప్పించి ఇక్కడ ఏర్పాటు చేయడానికి తాను కృషి చేశానని తెలిపారు. ఇక్కడ ఈ పరిశ్రమ ఏర్పాటు తరువాత పరిస్థితులు పూర్తిగా మారిపోయాయన్నారు. తమ హయాంలోనే ఈ పరిశ్రమ పూర్తవకుంటే ఈపాటికి ఇక్కడ ఉండేది కాదని అన్నారు. జాకీ పరిశ్రమ ఏమైందని ప్రశ్నించారు. రాయలసీమకు బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ నగరాలతోపాటు పోర్టులను అనుసంధానం చేస్తే పరిశ్రమలు, వ్యవసాయం రెండూ అభివృద్ధి చెందుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు, పరిటాల సునీత, పల్లె రఘునాథరెడ్డి, కాలవ శ్రీనివాసులు, సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు బికె.పార్థసారథి, మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, ప్రభాకర్‌చౌదరి, జెసి.ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్థిక అంశాలపై ఎగ్జిట్ కాన్ఫరెన్స్

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్ర ఆర్థిక రంగానికి చెందిన పలు అంశాలపై ప్రధాన అక్కౌంటింగ్ జనరల్ కార్యాలయ ఉన్నతాధికారులు గురువారం నాడు ఎగ్జిట్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సమీక్షలో పిఏజిలు చంద్రమౌళి మిశ్రా, ఇందు అగర్వాల్ తదితరులు ఆర్థిక శాఖ అధికారులతో భేటీ అయ్యారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన గణాంకాలపై చర్చించారు. వార్షిక నివేదికను సిద్ధం చేసేందుకు ఈ సమీక్ష జరగింది.

ఈ సమావేశంలో ప్రధానంగా రాష్ట్ర ఆర్థిక రంగంలోని ఆదాయ, వ్యయాలు, మార్కెట్ బారోయింగ్స్, ఇతర రుణాలు, రుణాలపై చెల్లించిన వడ్డీలు వంటి వాటిపై చర్చ జరిగింది. ఆర్థికశాఖ తరపున ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శంషేర్ సింగ్ రావత్, ప్రత్యేక కార్యదర్శి సత్యనారాయణ, ఇతర అధికారులు హాజరై, పిఏజి చర్చించిన అంశాలపై వివరణలు ఇచ్చారు.

వైసిపి శ్రేణులు అప్రమత్తం : సజ్జల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అక్రమాలతో ఎన్నికల్లో నెగ్గేందుకు టిడిపి కుట్రలు చేస్తోందని, వాటిని తిప్పి కొట్టేందుకు వైసిపి శ్రేణులు అప్రమత్తంగా వుండాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. తాడేపల్లిలోని ఫార్చ్యున్ గ్రాండ్ హోటల్‌లో వైసిపి నియోజకవర్గ పరిశీలకులతో గురువారం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పార్టీ అనుసరించాల్సిన వ్యూహంపై రామకృష్ణారెడ్డి పరిశీలకులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం ఆయన తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనలో కొత్త శకానికి నాంది పలికారని అన్నారు.

దేశంలో ఎక్కడా లేని వ్యవస్థలను ఏర్పాటుచేసి నేరుగా ప్రజల వద్దకే పాలన వెళ్లేలా చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వమే ప్రజల దగ్గరకు వెళ్లేలా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతమైందన్నారు. ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గాల్లోని పరిస్థితులపై సమీక్షించామని, తరచూ ఇలాంటి వర్క్‌షాపులు జరుగుతాయని అన్నారు. 175కు 175 సీట్లు గెలుపొందాలన్న ముఖ్యమంత్రి లక్ష్యానికి చేరువుగా వున్నామని తెలిపారు. పార్టీలోని అన్ని విభాగాల కార్యవర్గాల నియామకాలను త్వరగా పూర్తి చేస్తున్నామని అన్నారు. చంద్రబాబు హయాంలో నమోదుచేసిన 60 లక్షల దొంగ ఓట్ల తొలగింపుపై చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

బిసి జనగణన చేపట్టాలి

- మండలి ప్రతిపక్షనేత యనమల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సామాజిక న్యాయానికి దోహదపడే బిసి జనగణనను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాలని శాసనమండలి ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు విమర్శించారు. దేశవ్యాప్తంగా జనగణనను రాష్ట్ర ప్రభుత్వాలే చేపడుతున్నాయని, రాష్ట్రంలోని వైఎస్ జగన్ ప్రభుత్వం చేపట్టకుండా బిసిలకు తీరని ద్రోహం చేస్తోందని గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బిసిలు ఎంతమంది ఉన్నారు? వారి ఆర్థిక స్థితిగతులేంటి? దారిద్ర్యరేఖ దిగువన ఉండడానికి గల కారణాలేంటి? సంచార జాతులుగా ఎంత మంది ఉన్నారు? వారి ఆర్థిక పరిస్థితి వంటి సమాచారం బిసి జనగణన ద్వారానే వస్తుందని తెలిపారు. ఈ సమాచారం లేకుండా జగన్ ఏ విధంగా పాలన సాగిస్తారని ప్రశ్నించారు. రాష్ట్ర అప్పులపై ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి మరోసారి అబద్ధాలు చెబుతూ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేశారని మరో ప్రకటనలో విమర్శించారు. వైసిపి అధికారం చేపట్టిన తరువాత రూ.7 లక్షల కోట్ల అధికార, అనధికార అప్పులు చేసిందని ఆరోపించారు.

కోర్టు తీర్పు జగన్‌కు చెంపపెట్టు : మాజీ ఎమ్మెల్యే తెనాలి

ఆర్-5 జోన్‌పై హైకోర్టు స్టే ఇవ్వడం సిఎం జగన్‌కు చెంపపెట్టు అని మాజీ ఎమ్మెల్యే, టిడిపి నేత తెనాలి శ్రావణ్ కుమార్ అన్నారు. కోర్టు తీర్పులు తెలిసి కూడా చెల్లని పట్టాలు ఇచ్చి బడుగు, బలహీనవర్గాలను మోసం చేశారని ఒక ప్రకటనలో విమర్శించారు. రాజధాని అమరావతిని నాశనం చేసేందుకే పూనుకున్నారని ఆరోపించారు. మాస్టర్ ప్లాన్‌ను చెడగొట్టేందుకు ఆర్-5జోన్‌లో ఇళ్ల స్థలాలు కేటాయించారని విమర్శించారు.

అక్టోబరు 15 నాటికి జగనన్న శాశ్వత భూహక్కు సర్వే పూర్తి

- సమగ్ర సర్వేపై మంత్రులు పెద్దిరెడ్డి, ధర్మాన

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ప్రజలకు భూములపై సమగ్ర హక్కులు కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న శాశ్వత భూహక్కు-భూరక్షకు సంబంధించిన సమగ్ర సర్వే మొదటి విడత విజయవంతమైందని, అక్టోబరు 15 నాటికి రెండో విడత పూర్తికి లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ధర్మాన ప్రసాదరావు తెలిపారు. గురువారం సచివాలయంలో జగనన్న శాశ్వత భూహక్కు-భూరక్షపై 14వ కేబినెట్ సబ్ కమిటీ భేటీ అయ్యింది. ఈ సమావేశంలో మంత్రులు సమగ్ర సర్వేపై ఇప్పటి వరకు అధికారులు చేపట్టిన చర్యలపై సమీక్షించారు. ఈ భేటీలో అధికారులు సర్వే వివరాలను మంత్రులకు వివరించారు. దేశంలోనే అత్యంత శాస్త్రీయ విధానంలో సమగ్ర భూసర్వే చేస్తున్న రాష్ట్రాల్లో ఎపి అగ్రస్థానంలో ఉందని మంత్రులు పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో రెండు వేల గ్రామాల్లో జగనన్న భూహక్కు-భూరక్ష కింద సర్వేను విజయవంతంగా పూర్తి చేసి, భూహక్కు పత్రాలను కూడా అందించామన్నారు. రెండోదశలో భాగంగా మరో రెండువేల గ్రామాల్లో ఈ ఏడాది అక్టోబరు 15లోగా సర్వే ప్రక్రియ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకోవాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా 13,398 గ్రామాలకు సంబంధించి 12,032 గ్రామాల్లో అంటే దాదాపు 92 శాతం డ్రోన్ సర్వే పూర్తయ్యిందని అన్నారు. ఆగస్టు నెలాఖరు నాటికి డ్రోన్ సర్వేను వందశాతం పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా 7 వేల గ్రామాలకు సర్వే ఇమేజెస్ కూడా పంపించామని, మొదటిదశలో 25.7 లక్షల సర్వే రాళ్లను పాతి రైతులకు హద్దులు కూడా శాశ్వతంగా గుర్తించే ప్రక్రియను పూర్తి చేశామని తెలిపారు. రెండోదశకు సంబంధించి మరో 5 లక్షల సర్వే రాళ్లు అందించాల్సి వుందని, వాటిని కూడా ఎపిఎండిసి సకాలంలో సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. అలాగే మూడు, నాలుగో దశలకు సంబంధించి ఎన్ని సర్వే రాళ్లు కావాలో ముందుగానే రెవెన్యూ, సర్వే విభాగాలు ఇండెంట్‌ను అందించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో సర్వే ప్రక్రియ వేగంగా జరుగుతోందని, అర్బన్ ప్రాంతాల్లోనూ సర్వేను చురుగ్గా నిర్వహించాలని మంత్రులు ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 123 అర్బన్ ప్రాంతాల్లో 15 లక్షల ఎకరాలకు సర్వే చేయాల్సి ఉందని అన్నారు. అర్బన్ ఏరియాలోనే 5.5 లక్షల ఎకరాలు అగ్రికల్చర్ ల్యాండ్‌గా ఉందని, మిగిలిన 9.44 లక్షల ఎకరాలు అర్బన్ ఏరియా కింద ఉందని అన్నారు. ఈ మొత్తం ఏరియాలో 38.19 లక్షల ప్రాపర్టీలను సర్వే చేయాల్సి ఉందని, దీనిని కూడా నిర్ధేశిత గడువులోగా పూర్తి చేయాలని మంత్రులు సూచించారు. ఈ సమావేశంలో సిసిఎల్‌ఎ కమిషనరు జి సాయిప్రసాద్, పట్టణాభివృద్ధిశాఖ స్పెషల్ సిఎస్ శ్రీలక్ష్మి, గనులశాఖ స్పెషల్ సిఎస్ గోపాలకృష్ణ ద్వివేది తదితరులు పాల్గొన్నారు.

నిర్మలా సీతారామన్ కు ఫిర్యాదు పత్రాన్ని అందజేస్తున్న సర్పంచులు

రూ.8,660 కోట్లు పంచాయతీ నిధులు దారి మళ్లించారు

కేంద్ర ఆర్థికశాఖ మంత్రికి సర్పంచుల ఫిర్యాదు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రాష్ట్రంలో రూ.8660 కోట్ల మేర పంచాయతీ నిధులను దారి మళ్లించారని టిడిపి ఎంపి కె రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర సర్పంచుల సంఘం, పంచాయతీరాజ్ ఛాంబర్ నేతలు విమర్శించారు. ఈ మేరకు కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. 'గ్రామ పంచాయతీల్లో దొంగలు పడ్డారు. రూ.8,660 కోట్లు దొంగలించారు' అని నేతలు ఆరోపించారు. దీనిపై సైబర్ క్రైమ్ కేసు నమోదు చేసి, సిబిఐతో దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. 2022-23కు చెందిన రూ.2,010 కోట్లు, 2023-24కు చెందిన రూ.2,035 కోట్లు, మొత్తం రూ.4,045 కోట్లు ఇంకా పంచాయతీలకు విడుదల చేయలేదని, అస్సలు ఈ నిధులు ఎటు మళ్లించారో కూడా అర్థం కావడం లేదని, తక్షణమే దర్యాప్తు జరిపించి చర్యలు తీసుకోవాలని ఏపి పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు వైవిబి రాజేంద్ర ప్రసాద్, రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు డిమాండ్ చేశారు. 2019-23 మధ్య రూ.35 వేల కోట్లు ఉపాధి హామీ నిధులు గ్రామ పంచాయతీలకు ఇవ్వకుండా హైజాక్ చేసి తన సొంత అవసరాలకు, పథకాలకు వాడుకుంటున్నారని విమర్శించారు. టిడిపి ఎంపి రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ.. తమ ఫిర్యాదుపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని, నిధుల దోపిడీపై విచారణకు ఆదేశించి.. చర్యలు తీసుకుంటామని చెప్పారన్నారు.

పర్యావరణాన్ని దెబ్బతీసే ఆలోచన ఉపసంహరించుకోవాలి

- ఎస్ఎఫ్ఐ డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీలో విద్యార్థుల కోసం కేటాయించిన ప్రదేశాన్ని ఒబెరాయ్ హోటల్ నిర్మాణం పేరుతో పర్యావరణాన్ని దెబ్బతీసే ఆలోచనలను ఉపసంహరించుకోవాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె ప్రసన్నకుమార్, ఎ అశోక్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. వర్సిటీలో మూడు రోడ్ల నిర్మాణంతో పచ్చని చెట్లు నాశనమై కలుషిత వాతావరణం ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రత్యేకమైన భవనాలకు కూడా ప్రమాదాలు ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. విశ్వవిద్యాలయంలో విద్యార్థుల మౌలిక సదుపాయాల కోసం రోడ్ల నిర్మాణం ఉండాలే తప్ప ఇతర అవసరాల కోసం వాడటం సమంజసం కాదని అభిప్రాయం వ్యక్తం చేశారు.

ఒబెరాయ్ హోటల్ నిర్మాణం కోసం ప్రభుత్వం ఇటువంటి చర్యలకు పూనుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. వర్సిటీ చుట్టూ ప్రహరీ నిర్మించాలనే డిమాండ్‌పై నేటికీ ముందడుగు వేయలేదని పేర్కొన్నారు. రాజకీయ అవసరాల కోసం ఇటువంటి చర్యలకు పూనుకోవడం మంచిది కాదని సూచించారు. ఇప్పటికే ఆంధ్ర యూనివర్సిటీలో ప్రధాన మంత్రి పర్యటన, జి సమ్మిట్ పేరుతో ఆర్భాటాలు చేసి వర్సిటీని ఎడారిగా మార్చేశారని పేర్కొన్నారు. యూనివర్సిటీల అభివృద్ధికి ఎస్ఎఫ్ఐ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, అభివృద్ధి పేరుతో కలుషితం చేస్తే సహించబోమని హెచ్చరించారు. నాలుగు రోజులుగా విద్యార్థులు, విద్యార్థి సంఘాలు ఆందోళనలు నిర్వహిస్తున్నా వర్సిటీ ఉపకులపతి మొద్దు నిద్దుర పోతున్నారని విమర్శించారు. ప్రభుత్వం, వర్సిటీ అధికారులు జోక్యం చేసుకుని మాస్టర్‌ప్లాన్ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్రవ్యాప్త ఉద్యమంగా మారుస్తామని హెచ్చరించారు.

'ఫ్రెషర్ల'కు అవగాహన లేమి

- పార్లమెంట్‌లో టిడిపి సభ్యుల సిల్లీ ప్రశ్నలు
- గతానికన్నా మెరుగ్గానే రాష్ట్ర ఆర్థికస్థితి
- ఆర్థికమంత్రి బుగ్గన విమర్శలు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై 'ఫ్రెషర్లు' ఏమీ అవగాహన లేకుండానే మాట్లాడుతున్నారని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి విమర్శించారు. గురువారం సచివాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ చెప్పిన మాటల కన్నా బిజెపి కొత్త అధ్యక్షురాలుగా నియమితులైన పురందేశ్వరీ మాటలకే కొందరు ఎక్కువ విలువ ఇస్తున్నారన్నారు. టిడిపి సభ్యులు రాష్ట్ర ఆర్థిక స్థితిపై పార్లమెంటులో సిల్లి ప్రశ్నలు వేస్తున్నారని, కేంద్రం ఇస్తున్న జవాబులు గమనించాలని అన్నారు. చంద్రబాబు తాజాగా తాను సింహం అని చెప్పుకొంటు న్నారని, అయితే సింహం సింగిల్‌గానే వస్తుందన్నది మరిచిపోయారని ఎద్దేవా చేశారు.

రాష్ట్రంలో అప్పులు, గ్యారంటీలు, లోటు వంటి అనేక రంగాల్లో గత ప్రభుత్వం కన్నా తమ ప్రభుత్వమే మెరుగ్గా ఉందని ఆయన చెప్పారు. 2019లో తమ చేతికి అధికారం వచ్చే సమయానికి 2.6 లక్షల కోట్ల రూపాయలు రుణంగా ఉండగా, 2023 నాటికి ఆ రుణం 4.4 లక్షల కోట్ల రూపాయలకు చేరుకుందని చెప్పారు. అంటే కేవలం 1.8 లక్షల కోట్ల రూపాయలు మాత్రమే తాము అప్పులు చేసినట్లు ఆయన వివరించారు. ద్రవ్యలోటు 2014-19 మధ్య కాలంలో 4.5 శాతంగా ఉండగా, 2019-23 నాటకి నాలుగు శాతంగానే నమోదైందన్నారు. గ్యారంటీలపై మాట్లాడుతూ గ్యారంటీలతో, గ్యారంటీలు లేకుండా పలు సంస్థలకు ప్రభుత్వం రుణాలు ఇస్తుందని, ఇందులో భాగంగా గ్యారంటీ రుణాలు 2023 నాటికి 1.44 లక్షల కోట్లు ఇచ్చినట్లు పేర్కొన్నారు. అలాగే నాన్ గారంటీ రుణాలు మరో 56 వేల కోట్లు ఇచ్చామన్నారు. ప్రజా పద్దుల ద్వారా 2015-16 నుంచి 2018-19 మధ్యలో 36,241 కోట్లు ఉండగా, 2019-2023 మధ్య కాలంలో కేవలం 3,070 కోట్ల రూపాయలు మాత్రమే ఉన్నాయన్నారు. కేంద్రం చెబుతున్న 17 వేల కోట్ల పరిమితికి మించిన రుణాలు గత ప్రభుత్వ హయాంలోనే చేసినట్లు తేలిందని చెప్పారు. రాష్ట్రానికి కేందం నుంచి సాయం రాకూడదనే భావనతోనే అనేక మంది ఆర్థికస్థితిపై వ్యాఖ్యానాలు చేస్తున్నట్లు కనిపిస్తోందన్నారు. . ఆర్థికంగా రాష్ట్రం శ్రీలంకగా మారిపోతోందని అంటున్నారని, ఒక రాష్ట్రానికి, ఒక దేశానికి మధ్య పోలిక ఏమిటని బుగ్గన ప్రశ్నించారు. అందులోనూ పక్క రాష్ట్రంలోని హైదరాబాద్‌లో ఉంటున్న కొంతమంది ఆంధ్రులే ఇటువంటి విమర్శలను రాష్ట్రంపై చేయడం ఎలా అని ప్రశ్నించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి సంబంధించి ప్రతిపక్ష పార్టీకి చెందిన సభ్యులు సిల్లీ ప్రశ్నలు వేస్తున్నారని, వాటికి కేంద్రం ఇస్తున్న సమాధానాలు కూడా వారు గ్రహించాలని సూచించారు.

ఈపూరు మండలం అంగలూరులో అరటి రైతులతో మాట్లాడుతున్న లోకేష్

2300 కిలోమీటర్లకు చేరుకున్న 'యువగళం'

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఈనాం భూముల సమస్యలపై టిడిపి అధికారంలోకి వచ్చాక సమగ్ర సర్వే చేయిస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. యువగళం పేరుతో ఆయన చేపట్టిన పాదయాత్ర గురువారం వినుకొండ నియోజకవర్గంలో సాగింది. మూడో రోజు సాగిన పాదయాత్ర నగరాయపాలెం, కొండ్రముట్ల, సత్యనారాయణపురం, కొచ్చెర్ల, అంగలూరు, వనికుంట వరకు చేరుకుంది. కొండ్రముట్ల గ్రామం వద్ద పాదయాత్ర గురువారం నాటికి 2300 కిలో మీటర్ల మైలురాయికి చేరిన సందర్భంగా వరికపూడిశెల ప్రాజెక్టును టిడిపి అధికారంలోకి రాగానే పూర్తి చేస్తామని హామీ ఇస్తూ ఇక్కడ ఒక శిలాఫలాకాన్ని ఆయన ఆవిష్కరించారు. లక్షా 30 వేల ఎకరాలకు సాగు, 50 గ్రామాలకు తాగునీటి అందించే ఈ పథకాన్ని తొలి ప్రాధాన్యంలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు గుక్కుడు నీళ్లివ్వలేని అసమర్థుడు ముఖ్యమంత్రిగా ఉండటం రాష్ట్రప్రజల దౌర్భాగ్యం అన్నారు. జల్ జీవన్ మిషన్ కింద కేంద్రం నిధులిచ్చి వాటా సొమ్ము చెల్లించలేక పథకాన్ని పక్కన పడేయటం దారుణమన్నారు. కాగా, వినుకొండ నియోజకవర్గంలో లోకేష్ చేపట్టిన పాదయాత్రకు శుక్రవారం విరామం ప్రకటించారు. గుంటూరు జిల్లా మంగళగిరి కోర్టులో వైసిపి నాయకులపై దాఖలు చేసిన పరువు నష్టం కేసులో వాంగ్మూలం నమోదు చేయాల్సి ఉన్నందున ఆయన పాదయాత్రలో పాల్గొనడం లేదని పార్టీ వర్గాలు తెలిపాయి.

సున్నవారిగూడెంలోని స్మారక స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న శ్రీనివాసరావు, తదితరులు

సున్నం రాజయ్యకు ఘన నివాళి

- మూడవ వర్ధంతి సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-విఆర్.పురం (అల్లూరి జిల్లా)

సిపిఎం తొలితరం ఉద్యమ నేత, ఉమ్మడి రాష్ట్రంలోని భద్రాచలం ఎమ్మెల్యే సున్నం రాజయ్య ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పార్టీ కార్యకర్తలను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు కోరారు. రాజయ్య మూడవ వర్ధంతిని రేఖపల్లిలోని సిపిఎం కార్యాలయంలోనూ, రాజయ్య స్వగ్రామమైన సున్నవారిగూడెంలోనూ గురువారం నిర్వహించారు. సున్నవారిగూడెంలోని స్మారక స్తూపం వద్ద రాజయ్య సతీమణి సుక్కమ్మ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం, జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మర్లపాటి నాగేశ్వరరావు, పార్టీ నాయకులు, శ్రేణులు, కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించారు. స్మారక స్తూపం వద్ద ఏర్పాటు చేసిన సిపిఎం జెండాను వి.శ్రీనివాసరావు ఎగురు వేశారు. అనంతరం నిర్వహించిన సభలో వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఆదివాసీల ముద్దుబిడ్డ, పేద ప్రజల ఆశాజ్యోతి సున్నం రాజయ్య అని కొనియాడారు. ఆయన దూరమై మూడేళ్లు అయినా జ్ఞాపకాలు చిరస్థాయిగా నిలిచి ఉంటాయన్నారు. 11 మండలాల్లో ఎర్రజెండా ఎగరవేయాలని, ఏజెన్సీ ప్రాంతంలో చట్టాలను కాపాడుతూ ప్రజలందరి కోసం నిరంతరం కష్టపడిన వ్యక్తి సున్నం రాజయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పూనం సత్యనారాయణ, మేకల నాగేశ్వరరావు, చిన్నమట్టపల్లి ఎంపిటిసి సభ్యులు ప్రదీప్‌కుమార్, కూనవరం వైస్ ఎంపిపి సభ్యులు కొమరం పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

సిఎం క్యాంపు కార్యాలయం వద్ద మహిళ ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

తాడేపల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయం వద్ద వృద్ధురాలు ఆత్మహత్యాయత్నం చేసింది. భీమవరం జిల్లాకు చెందిన శారద అనే 60 ఏళ్ల వృద్ధురాలు గురువారం తన భూమిని మరొకరికి రిజిస్ట్రేషన్ చేశారని అధికారుల చుట్టూ తిరిగినా ఎవరూ స్పందించక పోవడంతో సిఎం క్యాంపు కార్యాలయం గేటు ఎదుట ఒంటిపై కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. తన రెండెకరాల భూమిని అధికారులు, బంధువులు కలిసి రూ.1.50 లక్షలకు మరొకరికి అమ్మేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి స్పందనలో ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని అన్నారు. తన పిల్లలు అనాధలు కాకుండా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించుకునేందుకు వచ్చినా అవకాశం దొరకడం లేదని, అందుకే తాను ఆత్మహత్య చేసుకోబోయానని ఆమె వివరించారు. క్యాంపు కార్యాలయం పోలీసులు ఆమెను తాడేపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

నికర లాభాల్లో జెన్‌కో

- 'పంప్డ్ స్టోరేజ్' ప్రాజెక్టులపై త్వరలో ఎంఒయు
- విద్యుత్‌శాఖ మంత్రి పెద్దిరెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

జెన్‌కో 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.33 కోట్ల నికర లాభాలను ఆర్జించిందని విద్యుత్‌శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వెల్లడించారు. అనేక ఇబ్బందులను అధిగమించి ఉద్యోగులు లాభాల బాటలోకి తీసుకొచ్చారని అభినందించారు. జెన్‌కో, నెడ్‌క్యాప్ పనితీరుపై గురువారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ఐదువేల మెగావాట్ల సామర్థ్యంతో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల నిర్మాణానికి ఎన్‌హెచ్‌పిసి, జెన్‌కో సంయుక్తంగా త్వరలో సిఎం సమక్షంలో అవగాహన ఒప్పందం కుదర్చుకోనున్నాయని వెల్లడించారు. ఈ ప్రాజెక్టుల నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేసేందుకు రెండు సంస్థలు పకడ్బందీ కార్యాచరణ ప్రణాళికతో ముందుకెళ్లాలని చెప్పారు. ఫ్లైయాష్ నిర్వహణ, విక్రయాలపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించి పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. బాటమ్‌యాష్‌కు మార్కెట్‌లో డిమాండ్ పెరిగిన నేపథ్యంలో జెన్‌కోకు ఆదాయం పెరిగేలా విధాన నిర్ణయం తీసుకుని అమలు చేయాలన్నారు. విద్యుదుత్పత్తి పెంచారని, అలాగే ఇంధన ఉత్పత్తి వ్యయం తగ్గింపుపై కూడా ప్రధానంగా దృష్టిపెట్టాలని సూచించారు. ఆర్‌టిపిపిలో ఆగ్జిలరీ వినియోగం చాలా ఎక్కువగా ఉందని, దీనిని సాధ్యమైనంత వరకూ తగ్గించాలని చెప్పారు. వర్షాకాలంలో బొగ్గు కొరత ఏర్పడకుండా ముందస్తుగా నిల్వలు ఉంచుకునేందుకు అన్ని విధాలా జాగ్రత్తలు తీసుకోవాలని, పది రోజులకు సరిపడా నిల్వలను ప్లాంట్లలో సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. విశాఖలో జరిగిన పెట్టుబడుల సదస్సులో చేసుకున్న ఒప్పందాలను త్వరగా కార్యరూపం దాల్చేలా కార్యచరణ ప్రణాళిక రూపొందించి ముందుకెళ్లాలని చెప్పారు. అనంతపురం, కడప జిల్లాల్లో ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని, అక్కడ సోలార్, విండ్ ప్రాజెక్టుల ఏర్పాటుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్‌టిపిఎస్, ఆర్‌టిపి యూనిట్లు చాలా పాతవని, అందువల్ల విద్యుత్ ఉత్పత్తి వ్యయం కొంత ఎక్కువగా ఉందని ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్, జెన్‌కో ఎమ్‌డి కెవిఎన్ చక్రధర్‌బాబు మంత్రికి వివరించారు. సాధ్యమైనంత తగ్గించడానికి ప్రయత్నిస్తామని తెలిపారు. ఆర్‌టిపిపికి బొగ్గు రవాణా వ్యయం ఎక్కువగా ఉండటం కూడా ఉత్పత్తి వ్యయం పెరగడానికి కారణమవుతోందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంధనశాఖ జాయింట్ డైరెక్టరు కుమార్ రెడ్డి, నెడ్‌క్యాప్ ఎమ్‌డి రమణారెడ్డి, జెన్‌కో డైరెక్టర్లు బి వెంకటేశులు రెడ్డి, మహ్మద్ రఫీ, చంద్రశేఖర్‌రావు, ఆంటోనీరాజ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పటిష్టంగా ఉద్యోగుల ఆరోగ్య పథకం

- అందరికీ హెల్త్‌కార్డులు అందేలా చర్యలు
- ఇహెచ్‌ఎస్ స్టీరింగ్ కమిటీలో సిఎస్ జవహర్ రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని మరింత పటిష్టంగా అమలు చేసేందుకు కృషి చేస్తామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్ రెడ్డి అన్నారు. మెడికల్ రీయింబర్స్‌మెంట్ విధానాన్ని మరింత మెరుగుపర్చేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. దీనిపై వెంటనే తగిన కసరత్తు చేయాలని ఆరోగ్యశ్రీ సిఇఒను ఆదేశించారు. ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఇహెచ్‌ఎస్)పై సిఎస్ అధ్యక్షతన వివిధ శాఖల అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో స్టీరింగ్ కమిటీ సమావేశం సచివాలయంలో గురువారం జరిగింది. ఉద్యోగులు, పెన్షనర్లు అందరికీ ఆరోగ్య కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని సిఎస్ ఆదేశించారు. ప్రభుత్వ వాటా నిధులు సకాలలో ఆరోగ్యశ్రీ ట్రస్టుకు జమయ్యే విధంగా తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు. గుండె, కిడ్నీ, కేన్సర్ వంటి 10 ప్రధాన ప్రొసీజర్లకు ప్రస్తుతం ఇస్తున్న ప్యాకేజ్ ధరలను సవరించాల్సిన అవసరం ఉందని, దీనిపై కూడా తగిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని ఆదేశించారు. గుండె జబ్బు రోగులకు కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన కే స్టంట్‌ను వేసేలా నెట్‌వర్కు ఆస్పత్రులకు నిర్దేశం చేస్తామని తెలిపారు. ఉద్యోగుల ఆరోగ్య పథకం అమలుకు జిల్లా స్థాయిలో కలెక్టర్లు వెంటనే సమావేశాలు నిర్వహించి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. వైద్యారోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటి కృష్ణబాబు మాట్లాడుతూ.. ఉద్యోగులకు సంబంధించిన కార్డులను డ్రాయింగ్ అండ్ డిస్బర్సుమెంట్ అధికారులు (డిడిఒ)కు, పెన్షనర్ల కార్డులను సబ్‌ట్రెజరీ అధికారులకు పంపేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ పథకం అమలులో సమస్యలకు సంబంధించి ఫిర్యాదులు స్వీకరించి పరిష్కరించేందుకు 104 కాల్‌సెంటర్‌ను ఏర్పాటు చేశామని ఆరోగ్యశ్రీ సిఇఒ హరీంద్రప్రసాద్ చెప్పారు. పథకం అమలులో సమస్యలు, మెడికల్ రీయింబర్స్‌మెంట్ సమస్యలను సకాలంలో పరిష్కరించాలని ఉద్యోగ సంఘాల ప్రతినిధులు కోరారు. ఈ సమావేశంలో సర్వీస్‌శాఖ కార్యదర్శి పి భాస్కర్, ఆర్థికశాఖ కార్యదర్శి కెవి సత్యనారాణ, హోంశాఖ ప్రత్యేక కార్యదర్శి విజయకుమార్, ఇహెచ్‌ఎస్ ఇడి మూర్తి, డిఎంఇ నర్సింహం, ఎపిఎన్‌జిఒ అధ్యక్షులు బండి శ్రీనివాసరావు, ఎపి సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కె వెంకట్రామిరెడ్డి, ఎపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్, ఎపిటిఎఫ్ అధ్యక్షులు సాయిశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో యువరైతు ఆత్మహత్య

ప్రజాశక్తి-సోమందేపల్లి (శ్రీసత్యసాయి జిల్లా)

అప్పుల బాధతో యువరైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన శ్రీసత్యసాయి జిల్లా సోమందేపల్లి మండలంలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు... దూకులపల్లి గ్రామానికి చెందిన కురుబ శ్రీనివాసులు (30)కు సుమారు 4 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. ఇందులో బోర్లు, వర్షాధార పంటలను వేరుశనగ, మొక్కజొన్న, కూరగాయల పంటలను సాగు చేసేవారు. ఇందు నిమిత్తం సుమారు రూ.10 లక్షల వరకు అప్పులు చేశారు. గత ఐదేళ్లుగా పండిన పంటలు చేతికందకపోవడంతో చేసిన అప్పులకు కనీసం వడ్డీ కూడా చెల్లించలేని పరిస్థితి నెలకొంది. వ్యవసాయంలో నష్టాలు రావడం, అప్పులు తీర్చలేనన్న బాధతో తీవ్ర మనోవేదనకు గురయ్యారు. ఈ క్రమంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ధ్వంసం చేసిన పొలాల్లో నాట్లు

- రైతులతో కలిసి వరి నాట్లు వేసిన సిపిఎం నాయకులు
- రెండో రోజూ కొనసాగిన విధ్వంసం
- సిపిఎం నాయకుల అరెస్టు, విడుదల

ప్రజాశక్తి - నౌపడ (శ్రీకాకుళం జిల్లా)

శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం మూలపేటలో అదానీ పోర్టు పరిధిలో రెవెన్యూ అధికారులు ధ్వంసం చేసిన పంట పొలాల్లో రైతులతో కలిసి సిపిఎం నాయకులు గురువారం నాట్లు వేశారు. గ్రీన్‌ఫీల్డ్ పోర్టు భూసేకరణకు భూములు ఇవ్వని రైతుల పొలాల్లోని పంటలను అధికారులు బుధవారం ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. ఈ పంట పొలాలను సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భవిరి కృష్ణమూర్తి, జి.సింహాచలం, జిల్లా కమిటీ సభ్యులు ఎన్.షణ్ముఖరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొల్లి ఎల్లయ్య, సిఐటియు జిల్లా కార్యదర్శి హెచ్.ఈశ్వరరావు గురువారం పరిశీలించారు. మూలపేటలో పర్యటించి బాధిత రైతులు, మహిళలతో మాట్లాడారు. భూసేకరణను వ్యతిరేకిస్తూ ఇప్పటి వరకు 43 మంది రైతులు 48 ఎకరాల భూమిని ప్రభుత్వానికి ఇవ్వలేదని రైతులు తెలిపారు. వీరిలో కొంతమంది పంట వేసుకోగా, దౌర్జన్యంగా బుల్డోజర్లతో పంటను తొక్కించేశారని సిపిఎం నాయకుల వద్ద వాపోయారు. గ్రామస్తులతో సిపిఎం నాయకులు ఒకవైపు మాట్లాడుతుండగా, మరోవైపు తహశీల్దార్ చలమయ్య ఆధ్వర్యాన రెవెన్యూ అధికారులు రెండో రోజూ బుల్డోజర్‌తో పంట పొలాలను ధ్వంసం చేశారు. విషయాన్ని తెలుసుకున్న సిపిఎం నాయకులు అక్కడకు వెళ్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులు, నాయకులకు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. ప్రాజెక్టు నిర్మిస్తే తొలుత పునరావాసం కల్పించాలని, పూర్తిస్థాయి పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏదీ కల్పించకుంటే పంట పొలాలను ఎందుకు నాశనం చేస్తున్నారని తహశీల్దార్‌ను నిలదీశారు. ధ్వంసాన్ని అడ్డుకునేందుకు పోలీసులను ప్రతిఘటించి వెళ్తుండగా పోలీసులు బలవంతంగా వారిని అరెస్టు చేసి నౌపడ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం వారిని విడుదల చేశారు.

మహిళలతో కలిసి పొలాల్లో వరినాట్లు వేస్తున్న సిపిఎం నాయకులు

రిజర్వేషన్లకు విరుద్ధంగా సీట్ల భర్తీ

- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వైద్య విద్యలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 107, 108 జిఓలు రూల్ ఆఫ్ రిజర్వేషన్‌కు విరుద్ధంగా ఉన్నాయని కెవిపిఎస్, ఎస్ఎఫ్ఐ, ప్రజారోగ్య వేదిక విమర్శించాయి. విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో గురువారం జిఓలపై భవిష్యత్ కార్యాచరణకు సంబంధించి రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి మాట్లాడుతూ.. గతంలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం లోకల్ కేటగిరి కింద కేటాయించిన 85 శాతంలో ఆయా సామాజిక తరగతులకు రిజర్వేషన్ వర్తించేవని అన్నారు. ప్రస్తుతం జిఓ నెంబరు 107 ప్రకారం కేవలం 50 శాతం సాధారణ కేటగిరి కిందకు మాత్రమే రూల్ ఆఫ్ రిజర్వేషన్ వర్తిస్తుందని, దీనివల్ల వెనుకబడిన సామాజిక తరగతులు పెద్దయెత్తున నష్టపోయే ప్రమాదం ఉన్నదని అన్నారు. ప్రజారోగ్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి కామేశ్వరరావు మాట్లాడుతూ.. ఒక్కో సీటుకు రూ.60 లక్షలు, రూ.కోటి ప్రభుత్వం నిర్ణయించడం వల్ల మధ్యతరగతి వారు వైద్య విద్యకు దూరం అవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. కామేశ్వరరావు అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ అశోక్ స్వాగతం పలుకగా, అండ్ర మాల్యాద్రి కార్యాచరణ ప్రణాళికపై తీర్మానం ప్రవేశపెట్టారు. ఆగస్టు 7న క్షేత్రస్థాయిలో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. 8న రాష్ట్ర, జిల్లా అధికారులకు వినతిపత్రాలు ఇవ్వాలని, 10న సంతకాల సేకరణ, వైద్యారోగ్యశాఖ ముఖ్య కార్యాలయం వద్ద మహాధర్నా నిర్వహించాలని రౌండ్‌టేబుల్ సమావేశంలో తీర్మానించారు. కెవిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి జి నటరాజ్ వందన సమర్పణ చేశారు. ఈ సమావేశంలో ఎంఐ రమణయ్య, సాయి ప్రసాద్, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు వై రాము, హైకోర్టు న్యాయవాది సుదర్శనరావు, 1998 డిఎస్‌సి పోస్టుల సాధన పోరాట కమిటీ రాష్ట్ర నాయకులు సుహాసిని, జి మోహనరావు, కోమలి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు కె కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
రహదారులు మరియు భవనముల శాఖ
నోట్ నెం.09/ప్ర/జిఓ/2023-24, ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు తేది: 31.07.2023
విజయవాడ (ఆర్ అండ్ బి) డివిజన్‌లో ఒక భవనం పని కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారం ద్వారా ఆన్‌లైన్ టెండర్లను ఆహ్వానిస్తున్నాము. అంచనా మొత్తం : రూ. 17.52 లక్షలు. బిడ్ సమర్పణ కొరకు చివరి తేది : 07.08.2023 నుండి 14.08.2023, మ.3.30 గం. వరకు. తదుపరి వివరాలను ఇ-మార్కెట్ ప్లేస్ అనగా.. www.apeprocurement.gov.in లో చూడగలరు.
సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, (ఆర్ అండ్ బి) డివిజన్, విజయవాడ.
DIPRNo.10452/CL/ADVT/1/1/2021-22

అటవీ సంరక్షణ చట్ట సవరణ రద్దు చేయాలి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (విశాఖపట్నం)

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన అటవీ సంరక్షణ చట్టాన్ని రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ విశాఖలోని ఎల్ఐసి కార్యాలయం సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ధర్నాలో సంఘం విశాఖ జిల్లా అధ్యక్షుడు కిముడు చిన్నం నాయుడు, ప్రధాన కార్యదర్శి రూడ సత్యారావు మాట్లాడు తూ.. మణిపూర్‌లో ఆదివాసీలపై 90 రోజులుగా బిజెపి, ఆర్‌ఎస్ఎస్ సహకారంతో అకృత్యాలు, అత్యాచారా లకు పాల్పడుతున్నారని, ఆదివాసి మహిళలను నగ్నంగా ఊరేగించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మారణ హోమంలో సుమారు 200 మంది ఆదివాసీలు మరణించారని తెలిపారు. శాంతి భద్రతలను కాపాడడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని, రాష్ట్రపతి జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. మణిపూర్‌లో మెయితీ గిరిజనేతర జాతులకు గిరిజన హోదా కల్పించి ఆదివాసి ప్రాంత సహజ వనరులను బడా కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పడాన్ని కుకీ, నాగా ఆదివాసీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. ఆదివాసి ప్రాంతంలో అపారమైన సహజ వనరులను బడా కార్పొరేట్ సంస్థలకు ధారాదత్తం చేయడానికి కేంద్ర ప్రభుత్వం నూతన అటవీ సంరక్షణ సవరణ చట్టాన్ని తీసుకొచ్చిందని, దీనిని రద్దు చేసి అటవీ హక్కుల చట్టాన్ని యథావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. బోయ /వాల్మీకులను ఎస్‌టిల్లో చేరుస్తూ రాష్ట్ర అసెంబ్లీ చేసిన తీర్మానాన్ని రద్దు చేయాలని, జిఓ 3 రిజర్వేషన్‌కు చట్టబద్ధత కల్పించాలని, పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని, నాన్ షెడ్యూల్ గ్రామాలను ఐదవ షెడ్యూల్ ఏరియాలో చేర్చాలని డిమాండ్ చేశారు. ధర్నాలో నేతలు కె.రామారావు, గాసాడి వెంకట రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు

కార్పొరేట్‌కు దీటుగా పేదలకు ప్రభుత్వ వైద్యం

- వైద్యారోగ్య శాఖ మంత్రి విడదల రజని
- రూ.30 కోట్లతో నిర్మించిన ప్రభుత్వాస్పత్రి ప్రారంభం

ప్రజాశక్తి-చిలకలూరిపేట (పల్నాడు జిల్లా)

పల్నాడు జిల్లా నియోజకవర్గ కేంద్రమైన చిలకలూరిపేట పట్టణంలో రూ.30 కోట్లతో నిర్మించిన వంద పడకల ప్రభుత్వ ఆస్పత్రిని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి విడదల రజని గురువారం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్పొరేట్‌కు దీటుగా పేదలకు ప్రభుత్వ వైద్యం అందించాలనే ధృడ సంకల్పంతో తమ ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. ఇందులో భాగంగానే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ రంగంలో సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రులను నిర్మిస్తున్నారని పేర్కొన్నారు. టిడిపి హయాంలో వైద్య రంగానికి చేసిందేమీ లేదని, చంద్రబాబుకు మించిన కటింగ్ మాస్టర్ దేశంలోనేలేరని విమర్శించారు. పల్నాడు జిల్లాలో పాదయాత్ర చేస్తోన్న లోకేశ్ మాటలు అతని మానసిక దుస్థితికి అద్దం పడుతున్నారని, ఎమ్మెల్యేగానూ ఆయన్ను ప్రజలు ఓడించారనే కోపం కనిపిస్తోందని ఎద్దేవా చేశారు. పల్నాడులో సున్నపురాయిని దోచుకుతిన్నది టిడిపి నాయకులేనని, గ్రానైట్ లారీల మాఫియాను నడిపారని ఆరోపించారు. వైనాట్ పులివెందుల అని చంద్రబాబు అంటున్నారని, ఆయనకు దమ్ముంటే ముందు కుప్పంలో పొత్తుల్లేకుండా పోటీ చేయాలని సవాలు విసిరారు.

ఆస్పత్రిని ప్రారంభిస్తున్న మంత్రి విడదల రజిని

విలపిస్తున్న తల్లిదండ్రులు

విద్యుదాఘాతంతో ముగ్గురు మృతి

ప్రజాశక్తి-సంతకవిటి, రేగిడి

విజయనగరం జిల్లాలో గురువారం విషాదం చోటు చేసుకుంది. విద్యుదాఘాతానికి గురై ముగ్గురు మరణించారు. పోలీసులు, స్థానికుల కథనం మేరకు...సంతకవిటి మండలం సోమన్నపేటకు చెందిన పొంద్రంకి రామినాయుడు కుటుంబం నూతన ఇంటి నిర్మాణం చేపడుతోంది. భవన నిర్మాణ కార్మికులు వచ్చేలోగా ఇనుప చువ్వలను డాబాపై పెట్టేందుకు పొంద్రంకి కేసరి (20), తన స్నేహితుడు గంద్రేటి చంద్రశేఖర్ (18) ప్రయత్నించారు. పక్కనే ఉన్న విద్యుత్ తీగలకు ఇనుప చువ్వలు తగలడంతో ఇద్దరూ విద్యుదాఘాతానికి గురయ్యారు. వారిని రక్షించేందుకు వెళ్లిన అంగన్‌వాడీ కేంద్రంలో పనిచేస్తున్న ఆయా దూబ రెయ్యమ్మ (53) కూడా విద్యుదాఘాతానికి గురై ముగ్గురూ మృత్యువాత పడ్డారు. చంద్రశేఖర్ డిగ్రీ పూర్తి చేసి ఐటిఐ చదువుతుండగా, కేసరి డిగ్రీ పూర్తి చేసి రైల్వేలో జాబ్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. రెయ్యమ్మకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

హింసలేని సమాజాన్ని నిర్మించుకుందాం

- మనువాదాన్ని తరిమికొట్టే వరకూ పోరు
- కొనసాగిన ఐద్వా పోరుయాత్ర

ప్రజాశక్తి- యంత్రాంగం

మహిళలపై అఘాయిత్యాలను నియంత్రించేందుకు అందరూ కలిసికట్టుగా పోరాడాలని, హింసలేని సమాజాన్ని నిర్మించుకుందామని ఐద్వా నాయకులు కోరారు. మనువాద భావజాలాన్ని తరిమికొట్టే వరకూ పోరు సాగుతుందన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురంలో ప్రారంభమైన 'మహిళా పోరుయాత్ర' గురువారం కడప జిల్లా మీదుగా అనంతపురానికి, విశాఖలో ప్రారంభమైన యాత్ర అల్లూరి సీతారామరాజు జిల్లా మీదుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ, పశ్చిమగోదావరి జిల్లాల్లో ప్రవేశించింది. కోనసీమ జిల్లాలో అమలాపురం, బండారులంక, అమలాపురం, మామిడికుదురు మండలాల్లో యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు బి.ప్రభావతి, రాష్ట్ర సహాయ కార్యదర్శి సత్యవతి మాట్లాడారు. మణిపూర్‌లో జరిగిన మారణహోమం దేశ చరిత్రలో ఓ మాయని మచ్చలా ఉండిపోయిందన్నారు. అనంతపురం జిల్లాలో తాడిపత్రి, బుక్కరాయసముద్రం, అనంతపురం, కూడేరు, ఉరవకొండ, గుత్తి, గుంతకల్లులో యాత్ర కొనసాగింది. అనంతపురం లోనికి ప్రవేశించిన పోరుయాత్రకు మున్సిపల్ కార్మికులు, సిఐటియు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి, రాష్ట్ర కోశాధికారి వి.సావిత్రిలకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతపురం కార్పొరేషన్ కార్యాలయం వద్ద ఐద్వా జిల్లా కార్యదర్శి రాజేశ్వరి అధ్యక్షతన నిర్వహించిన సభలో రమాదేవి ప్రసంగించారు. బిజెపి అధికారంలో ఉన్న ప్రతిసారీ సమాజంపై దాడి జరుగుతూనే ఉందన్నారు. గుజరాత్ సంఘటనను ఇప్పటికీ దేశం మరిచిపోలేదన్నారు. మణిపూర్ ఘటనకు యావత్ ప్రపంచమే దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తుంటే రాష్ట్రంలోని అధికార ప్రతిపక్ష పార్టీలు మోడీ ప్రభుత్వానికి మోకరిల్లడం దారుణమ న్నారు. పశ్చిమగోదావరి జిల్లా చించినాడలో అమం˘వీరుల స్తూపం వద్దకు చేరుకుని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షులు పొగాకు పూర్ణ, సహాయ కార్యదర్శి పూర్ణ, రమణి, రాష్ట్ర కమిటీ సభ్యులు నాగ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అనంతపురంలో మాట్లాడుతున్న ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి

ఆదిత్య బిర్లా CAPITAL
ఆర్థిక పెట్టుబడుల రక్షిత సలహా
ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

[illegible]

స్థిరాస్తి వివరాలు

[illegible] సంబంధించిన ఆస్తి, ఉత్తరం: హౌ.నం.60-4-5, దక్షిణం: హౌ.నం.60-4-3.

అమ్మకం యొక్క వివరణాత్మక నియమ మరియు నిబంధనల కొరకు, దయచేసి ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్/సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క వెబ్‌సైట్ అనగా., https://homefinance.adityabirlacapital.com-షార్ఫసీ యాక్ట్ క్రింద వేలం కొరకు ఆస్తులు లేదా https://BestAuctionDeal.com లో ఇవ్వబడిన లింకును పరిశీలించండి.

దయచేసి గమనించండి : దయచేసి మేము 1.08.2023న జారీ చేసిన ప్రైవేట్ ఒప్పందం నోటీసును ఉపసంహరించుకుంటున్నాము. మరియు ప్రస్తుత నోటీసును ఫైనల్‌గా పరిగణించండి.

తేది: 04.08.2023
ప్రదేశం: విజయవాడ
ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్. తరఫున అధీకృత అధికారి

పాఠశాలల్లో సనాతన ధర్మ ప్రచారం తగదు : జెవివి

ప్రజాశక్తి-విజయవాడ

పాఠశాలలు, కళాశాలలో సనాతన ధర్మ ప్రచార కార్యక్రమం నిర్వహిస్తామని, దానిని ఆగస్టు 6న కాకినాడ జిల్లా అన్నవరంలో ప్రారంభిస్తామని దేవాలయ ధర్మదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ నిర్ణయాన్ని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు బి.రాజశేఖర్ రాహుల్, జి.మురళీధర్ ఖండించారు. ఈ మేరకు గురువారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. ఆర్టికల్ 51 ఎహెచ్ ప్రకారం శాస్త్రీయ దక్పథాన్ని పెద్ద ఎత్తున ప్రజల్లో, విద్యార్థుల్లో ప్రచారం చేయాలని భారత రాజ్యాంగం ఘోషిస్తుంటే, అందుకు భిన్నంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ వ్యవహరించడం చట్ట విరుద్ధమని, ఈ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అశాస్త్రీయ భావాలను పెంపొందించే కార్యక్రమానికి పూనుకోవడం దారుణమని పేర్కొన్నారు. పాఠశాలలు, కళాశాలలో భిన్న మతాలకు, భిన్న సంస్కృతులకు చెందిన విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉన్న నేపథ్యంలో ఒక మతానికి చెందిన కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థుల మధ్య విభేదాలు పొడచూపే ప్రమాదం ఏర్పడుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. మంత్రి తన నిర్ణయాన్ని మార్చుకోవాలని డిమాండ్ చేశారు.

నవరణ

ది.03-08-2023 తేదీన ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ + ప్రజాశక్తి దినపత్రికలలో ప్రచురించిన రుణగ్రహీత శ్రీ ఉన్నతం కృష్ణారావు కు చెందిన స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటనలో రిజర్వుధర, బయానాలను తప్పుగా ప్రచురించబడినవి. సరైన రిజర్వుధర మరియు బయానాను ఈ దిగువ పేర్కొనబడినవి.

రిజర్వుధర : రూ.48,52,800/-
బయానా : రూ.4,85,280/-
బిడ్ పెంపుదల మొత్తం : రూ.25,000/-

ఇతర నియమనిబంధనలలో ఎటువంటి మార్పులు లేవు.
సం/- అధీకృత అధికారి,
పంజాబ్ & సింధ్ బ్యాంక్, విజయవాడ బ్రాంచి

రికవరీ ఆఫీసర్-II వారి కార్యాలయం
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్
భారత ప్రభుత్వము, ఆర్థిక మంత్రిత్వ శాఖ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ (బ్యాంకింగ్ విభాగం)
31-31-21, గ్రౌండ్ & 1వ అంతస్తు, నారాయణ భవనం, సాయిబాబా వీధి, డాబాగార్డెన్స్, విశాఖపట్నం-530020, ఎ.పి.
ఫోన్: 0891-2957045, ఇ-మెయిల్: ro2.drtvpatnam@gmail.com

R.P. No.360 of 2019 in OA No. 91 of 2018

కెనరా బ్యాంక్, చంద్రమౌళి నగర్ బ్రాంచ్, గుంటూరు
వర్సెస్
M/s. ముఖేష్ రైస్ ఇండస్ట్రీస్ మరియు ఇతరులు

విషయం: ఇ-వేలం అమ్మకం వాయిదా ప్రకటన

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయడమేమనగా 17.05.2023 తేదీతో జారీచేసిన సేల్ ప్రొక్లమేషన్ / ఇ-వేలం అమ్మకపు నోటీసు ప్రకారం https://www.bankeauctions.com వెబ్‌సైట్‌లో 07.07.2023వ తేదీన జరుపవలసిన షెడ్యూలు ఆస్తుల ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకం, తేది 05.07.2023 నాటి ఉత్తర్వులు మేరకు 04.08.2023 తేదీకు వాయిదావేయడమైనది. అమ్మకం బిడ్లు రానందున, సిహెచ్‌ఆర్ బ్యాంక్ యొక్క అభ్యర్ధన మేరకు మరొకసారి తేది 01-09-2023 నకు వాయిదా వేయడమైనది. ధరావత్తు మరియు బిడ్స్ సమర్పించుటకు ఆఖరు తేది 30-08-2023 మరియు బిడ్స్ హార్డ్‌కాపీలను సమర్పించుటకు ఆఖరు తేది 31-08-2023. తేది 17.05.2023 తో జారీచేసిన సేల్ ప్రొక్లమేషన్ / ఇ-వేలం అమ్మకపు నోటీసు ఇతర నియమనిబంధనలలో ఏ మార్పు లేదు.

(నేను స్వయంగా మరియు ఈ ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద తేది. 02-08-2023 న జారీచేయడమైనది)
(బి.ఎస్.ఎస్.వి.ఎస్.కె. బంగార్రాజు)
రికవరీ ఆఫీసర్

రాష్ట్రానికి బిజెపి తీరని ద్రోహం

- ఆ పార్టీకి తొత్తుగా వైసిపి, టిడిపి, జనసేన
- విశాఖ ఎంపిగా పోటీ : కెఎ పాల్

ప్రజాశక్తి- కలెక్టరేట్ (విశాఖపట్నం)

రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిన బిజెపికి తొత్తులుగా రాష్ట్రంలోని వైసిపి, టిడిపి, జనసేన పార్టీ ఉండడం సమర్ధనీయం కాదని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు కెఎ.పాల్ అన్నారు. తెలుగు జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యాన విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీట్ ది ప్రెస్‌లో ఆయన మాట్లాడారు. విభజన చట్టం ప్రకారం రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా బిజెపి తీరని ద్రోహం చేసిందని, ప్రత్యేక ప్యాకేజీ, విశాఖ రైల్వే జోన్ ఇవ్వలేదని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను అమ్మకానికి పెట్టడం సరికాదని తెలిపారు. గంగవరం పోర్టును అదానీకి అప్పగించడంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్ర ఉందని విమర్శించారు. రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు మోడీతో మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకున్నాయని, దీంతో, రాష్ట్రం సర్వనాశనమైందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల్లో ప్రజాశాంతి పార్టీ 119 స్థానాల్లో పోటీ చేస్తుందని, తాను అక్కడ శాసనసభకు పోటీ చేస్తానని చెప్పారు. 2024లో ఏపిలో జరగనున్న ఎన్నికల్లో విశాఖ నుంచి ఎంపిగా పోటీ చేస్తానని తెలిపారు.

కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు పాదయాత్ర సందర్భంగా మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

కరువు నివారణకు ఏం చేశారు?

- ఎంపి, ఎమ్మెల్యేలకు అభివృద్ధి పట్టదా..? : సిపిఎం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు (కర్నూలు)

రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుందో చెప్పాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సిపిఎం నిర్వహిస్తున్న మహాపాదయాత్ర గురువారం కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం బనవాసి, వెంకటాపురం, ఎస్ఎంఎల్ డిగ్రీ కళాశాల, అన్నమయ్య సర్కిల్ మీదుగా గోనెగండ్లకు చేరుకుంది. అంతకుముందు ఎమ్మిగనూరు సోమప్ప సర్కిల్‌లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సి.గోవిందు అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభలో వి.వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయి మాట్లాడారు. రాష్ట్ర విభజనకు ముందు, విభజన తర్వాత రాష్ట్రాభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తామని కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. రాయలసీమ అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని, వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక నిధులు కేటాయిస్తామని చెప్పారని...తొమ్మిదేళ్లుపూర్తయినా రాష్ట్రానికి, వెనుకబడిన కర్నూలు ప్రాంతానికి చేసిందేమీ లేదన్నారు. రాయలసీమ ప్రాంతానికి, కర్నూలు జిల్లాకు, ఎమ్మిగనూరు ప్రాంతానికి ఇచ్చిన హామీలను సిఎం విస్మరించారన్నారు. చేనేతలకు సబ్సిడీపై నూలు, ఇతర ముడి సరుకులు ఇవ్వడంతో పాటు వారు నేసిన వస్త్రాలకు మార్కెటింగ్ కల్పించాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వం తీసుకున్నప్పుడే చేనేతలకు మేలు జరుగుతుందని తెలిపారు. ఈ ప్రాంతంలో వ్యవసాయం బాగుపడాలంటే గురురాఘవేంద్ర ప్రాజెక్టును పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఆర్‌డిఎస్ కుడి కాలువ నిర్మాణం చేపట్టాలని, ఎల్ఎల్‌సి స్థిరీకరణ కోసం కర్ణాటక ప్రాంతంలో జలచౌర్యాన్ని నివారించాలని కోరారు. ఉమ్మడి జిల్లాలో 14 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపిలు అక్రమ ఇసుక వ్యాపారానికి, పేకాటకు, మట్టి తవ్వకాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. సిపిఎం నంద్యాల జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్ మద్దతు తెలుపుతూ పాదయాత్రలో పాల్గొన్నారు. కర్నూలు జిల్లా నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్
మీ కుటుంబ బ్యాంక్, భారతదేశం అంతటా
Celebrating 100 Years of Trust

అసెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచి, 1వ ఫ్లోర్, ప్లాట్ నెం.50, శ్రీనగర్ కాలనీ, రోడ్డు నెం.3, బంజారాహిల్స్, హైదరాబాద్-500073, తెలంగాణ రాష్ట్రం.
ఫోన్ : 040-23755686/23745686
ఇ-మెయిల్ : hyd.arm@ktkbank.com
వెబ్‌సైట్ : www.karnatakabank.com
CIN : L85110KA1924PLC001128

స్థిరాస్తుల యొక్క అమ్మకపు ప్రకటన

స్థిరాస్తులు అమ్మకానికి 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు లోని నిబంధన 8(6) అంశాలతో చదువుకొనేలా 2002 నాటి సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం క్రింద ఇవ్వబడిన ఇ-వేలం అమ్మకం ప్రకటన, రుణదాతకు మార్టిగేజి చేసిన / చార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్ అధీకృత అధికారిచే ది.27.09.2022 తేదీన నిర్మాణాత్మక స్వాధీనం చేసుకోబడిందని, సదరు ఆస్తులను రుణదాతచే ''ఎక్కడ ఉన్నది అక్కడే'' ''ఉన్నది ఉన్నట్లే'' మరియు ''యదాతథం'' ప్రాతిపదికపై తేది.21.09.2023 అమ్మకానికి తెలిపిన తేదీన విక్రయించబడునని ఋణగ్రహీతలు / హామీదారులు / సహపూచీదారులు: (1) శ్రీ కిరణ్‌కుమార్ నల్లాక, తండ్రి: శ్రీ శివ నాగేశ్వరరావు, (2) శ్రీమతి స్రవంతి నల్లాక, భర్త: కిరణ్‌కుమార్ నల్లాక, ఇరువురి చిరునామా: డి.నెం. 5-58, నల్లాక వారి వీధి, ఏటుకూరు, గుంటూరు-522017, ఆంధ్రప్రదేశ్ నుంచి రుణదాత కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్, గుంటూరు బ్రాంచి, ఫోన్: 0863-2222444 (G), 9985202444 (BM), 9676444469 (ABM) కు Term Loan Loan A/c 2557001801148601, క్రింద రూ.27,72,515.28 (అక్షరాల ఇరవై ఏడు లక్షల డెబ్బైరెండు వేల ఐదు వందల పదిహేను రూపాయలు మరియు ఇరవై ఎనిమిది పైసలు మాత్రమే) 06-07-2023 తేదీనుండి భవిష్యవడ్డీ + వ్యయాలు మొ॥ వాటితో సహా గల మొత్తాన్ని వసూలు చేయుటకై సదరు ఆస్తులు విక్రయించబడుచున్నవనీ సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రస్తుడు(లు) మరియు గ్యారంటీదారుడు(లు)లకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

స్థిరాస్తుల వివరములు

ఆంధ్రపదేశ్-522017, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ మరియు జిల్లా, ఏటుకూరు గ్రామము, ప్రత్తిపాడు రోడ్డు, సుబ్రమణ్యస్వామి టెంపుల్ దగ్గర, VGTM ఉడా, డి.నెం.136/2 నందు ప్లాట్ నెం.23, 24, 35ఎ & 36 నందు తులసి హైట్స్, 1వ అంతస్తులో శ్రీ కిరణ్‌కుమార్ నల్లాక పేరునగల 1200 చ॥అ॥ (కామన్ ఏరియా మరియు కార్ పార్కింగ్‌తో కలుపుకొని) విస్తీర్ణములోని రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.203 మరియు మొత్తం 901 చ॥గ॥ విస్తీర్ణముగల స్థలములో అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగమైన 45 చ॥గ॥ స్థలముతో సహా యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 40 అ॥ వెడల్పుగల రోడ్డు; దక్షిణం: 40 అ॥ వెడల్పుగల రోడ్డు; పడమర: 40 అ॥ వెడల్పుగల రోడ్డు మరియు ఉత్తరం: కె.శ్రీనివాసరావు యొక్క ఆస్తి. ఫ్లాట్‌కు సరిహద్దులు: తూర్పు: శూన్యాకాశము; దక్షిణం: శూన్యాకాశము, లిఫ్ట్; పడమర: ఉమ్మడి వరండా మరియు ఉత్తరం: శూన్యాకాశము. లొకేషన్: అక్షాంశము & రేఖాంశము: 16.26575814N & 80.4279726 E.

రిజర్వుధర: రూ.21,52,200/- (అక్షరాల ఇరవై ఒక్క లక్షల యాభై రెండు వేల రెండు వందల రూపాయలు)
చెల్లించవలసిన బయానా: రూ.2,15,220/- (అక్షరాల రెండు లక్షల పదిహేను వేల రెండు వందల ఇరవై రూపాయలు)

(సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) చట్టం ప్రకారము ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు / సహపూచీదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరు.) (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ (8) సబ్ రూల్ (6) క్రింద దీనిని నోటీసుగా కూడా పరిగణించబడుతుంది) అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కర్ణాటక బ్యాంక్ యొక్క వెబ్‌సైట్ అనగా www.karnatakabank.com లో "mortgaged assets for sale" హెడ్ క్రింద సందర్శించండి. ఇ-వేలము 21.09.2023 తేదీన ఉ॥ 11.00 గం॥ నుండి ఉ॥ గం॥ 11.20 ని॥ల వరకు https://bankauctions.in/ పోర్టల్ ద్వారా 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో నిర్వహించబడును. ఉద్దేశించిన బిడ్డర్ తమ పేరును https://bankauctions.in/ నందు నమోదు చేసుకొని, యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉచితంగా పొందండి మరియు ఇ-వేలంపై శిక్షణను (తాత్కాలికంగా 20.09.2023న) ఆన్‌లైన్ ద్వారా M/s.4closure, 605ఎ, HMDA మైత్రీవనం, అమీర్‌పేట, హైదరాబాద్, తెలంగాణ-500038, సంప్రదించవలసిన నెం: 040-23736405, Mobile: 8142000062/63/64, Email: prakash@bankauctions.in and info@bankauctions.in నుండి పొందవచ్చును.

తేది: 02-08-2023, ప్రదేశం: హైదరాబాద్
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్

NOTICE REGARDING LOST CERTIFICATE (S) OF AMARA RAJA BATTERIES LIMITED
Address : Renigunta, Cuddapah Road, Karakambadi, Tirupati Andhra Pradesh, India PIN : 517520

I,Nagarjun Valluripalli Son of Ramakrishna Rao Valluripalli, aged about 54 years, residing at RD 78 Plot. 33, Bharani Enclave, Jubilee Hills, Shaikpet, Hyderabad, Telangana, India, 500033, the registered holder (s) of the under mentioned shares held in the above said company, hereby give notice that the shares certificate(s) in respect of the said shares have been lost and I have applied to the Company for issue of duplicate certificates (s).Further, the said shares have been transferred to IEPF Authority, as the dividend amount remained Unpaid. Any person having any objection / claim in respect of the said shares should lodge such claims with the Company at its above referred address within 15 days from this date, else the Company will endorse to the IEPF Authority for releasing the said shares from their demat a/c to my demat account, without insisting for production of the original share certificate(s).

S. No.	Foilo No.	Face Value	Certificate No.	Dist. No.	No.of Shares
1	43910	Rs.10/-	46185	3006201-3006300	100
2	43910	Rs.10/-	17511	4416601-4416700	100
3	43910	Rs. 2/-	1630-1631	44061451-44062450	1000
4	43910	Rs. 2/-	3697-3698	84519570-84520069	500

Date : 02-08-2023
Place : Hyderabad
Nagarjun Valluripalli
Sd/- NAME OF SHAREHOLDER

సంపాదకీయం

రుషికొండపై ఉల్లంఘనలు

విశాఖ జిల్లాలోని రుషికొండపై నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు, నిర్మాణాలు జరిగాయని హైకోర్టు బుధవారంనాడు పేర్కొనడంతో సాక్షాత్తూ రాష్ట్ర ప్రభుత్వమే పర్యావరణ హననానికి పాల్పడిందని స్పష్టమైంది. ఈ అంశంపై నియమించిన నిపుణుల కమిటీ నివేదిక ఆ కొండపై నిర్మాణాల్లో ఉల్లంఘనల గురించి కుండ బద్దలు కొట్టింది. 9.88 ఎకరాల్లో నిర్మాణాలకు అనుమతి ఉంటే 17.96 ఎకరాల్లో పనులు జరిగాయని తేల్చింది. నిబంధనలను ఉల్లంఘించి తవ్వకాలు, నిర్మాణాలు జరిగాయని కమిటీ హైకోర్టుకు స్పష్టం చేసింది. నివేదిక ఆధారంగా ఉల్లంఘనలపై చర్యలు తీసుకోవాలని కేంద్ర పర్యావరణ, అటవీ శాఖను ఆదేశిస్తామని హైకోర్టు పేర్కొనడం బాగానే ఉంది. అయితే సుప్రీంకోర్టు అనుమతిచ్చిన మేరకు నిర్మాణాలు ఎందుకు చేయలేదని రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాదిని వేసిన ప్రశ్న నేరుగా రాష్ట్ర ప్రభుత్వానికీ, సంబంధిత పనులు చేపట్టిన ఉన్నతాధికారులకూ ఉద్దేశించినదిగా భావించాలి. అనుమతించిన దానికంటె కొద్దిగా ఎక్కువ విస్తీర్ణంలో నిర్మాణాలు చేపట్టడం కొన్ని సందర్భాల్లో జరుగుతుంటుంది కానీ ఏకంగా రెట్టింపు విస్తీర్ణంలో అలా చేయడం అసాధారణమైన విషయం. అది కూడా ఎవరో అనధికారిక వ్యక్తులో ప్రైవేటు సంస్థలో కాదు సాక్షాత్తూ రాష్ట్ర ప్రభుత్వమే ఇంత తీవ్రమైన ఉల్లంఘనలకు పాల్పడడం తగని పని. ఇది కాకతాళీయంగా జరిగినదని అనుకునే అవకాశమే లేదు. ఉద్దేశపూర్వకమే! ఉల్లంఘనలపై తొలి రోజుల్లోనే మీడియాలో కథనాలు ఫొటోలు, వీడియోలతోసహా పతాక శీర్షికల్లో ప్రచురితం, ప్రసారం అయ్యాయి. ఆ తరువాత పలువురు కోర్టులనాశ్రయించారు. న్యాయస్థానాల్లో వివాదం కొనసాగుతుండగానే సర్కారువారు నిర్మాణాలు చకచకా చేపట్టడం పంతానికి పోవడంగానో లేక మమ్మల్నెవరేం చేస్తారులే అన్న భావనతోనే అన్నది జనవాక్యం.

అయితే రాష్ట్ర ప్రభుత్వానికి పర్యావరణ అనుమతులు ఇచ్చిన కేంద్ర అటవీ పర్యావరణ శాఖనే ఉల్లంఘనలపై చర్యలు నిర్ణయించమని హైకోర్టు ఆదేశించడం ఆశించిన ఫలితాలనిస్తుందో లేదో తెలియదు. అడవులను, ప్రకృతి వనరులనూ కార్పొరేట్లకు ఎలా కట్టబెట్టాలా అన్న రీతిలోనే కేంద్ర అటవీ పర్యావరణ శాఖ ఇటీవలి సంవత్సరాల్లో తీసుకుంటున్న చర్యలుంటున్నాయి. కేంద్ర ప్రభుత్వంలోని అధికార పార్టీ ప్రయోజనాల కోసం ఆయా సందర్భాల్లో రాష్ట్ర ప్రభుత్వాలను నడిపించే పార్టీలవారు ఓట్లు వేయడానికి, చట్టసభల్లో చేతులెత్తడానికీ ఆయా రాష్ట్రాలకు కొన్ని పాలనాపరమైన రాయితీలివ్వడం తాజాగా నడుస్తున్న రాజకీయం. కేంద్రానికి భజన చేసే పార్టీల ఏలుబడిలోని రాష్ట్రాలకు ఉదారంగానూ వ్యతిరేకించే పార్టీల పాలనలోని రాష్ట్రాలకు కోతలు పెట్టడం కమలనాథుల పాలనా విధానంగా ఉంది. వివిధ పథకాల ప్రమాణాలను, నిబంధనలను తమకు నచ్చిన రీతిలో నిర్వచించడం, నిర్ణయించడంలో వారిది అందె వేసిన చెయ్యి. ఈ నేపథ్యాన్ని పరిశీలిస్తే ఎవరికైనా అటువంటి సందేహాలు కలగడం సహజం. అయితే ఉల్లంఘనల తీవ్రత, విధ్వంసం మూలంగా జరిగే నష్టాన్ని శాస్త్రీయంగా మదింపు వేయడం అటవీ పర్యావరణ శాఖకే ఉంటుందన్న హైకోర్టు అవగాహన మాత్రం ముమ్మాటికీ సరైనదే.

పర్యావరణ నిబంధనల్ని ఉల్లంఘించి ప్రభుత్వం నిర్మించినది ఒక ఆసుపత్రో పాఠశాలో కళాశాలో కాదు సరికదా కనీసం ప్రభుత్వ కార్యాలయం కూడా కాదు. కేవలం టూరిస్టు రిసార్టు మాత్రమే! అంటే అతి కొద్ది మంది సంతోషానికి విహారానికి ఉద్దేశించబడినదే. ఇంకా చెప్పాలంటే కొన్ని సందర్భాల్లో సంపన్నుల విలాసాలకు వినియోగపడేదే! ఇటువంటి పరిమిత ప్రయోజనం(?) కోసం ఎవరూ తిరిగి సృష్టించలేని ప్రకృతిని, పర్యావరణాన్ని ధ్వంసం చేయడం సబబు కాదు. పైపెచ్చు అందుకోసం సుప్రీం కోర్టు వరకూ వెళ్లడం అంత విజ్ఞత అవుతుందా? ఆ నిర్మాణాల్లో ప్రభుత్వం పర్యావరణ హననానికి పూనుకుందన్న విషయాన్ని కోర్టు నియమించిన నిపుణుల కమిటీ నిర్ధారించింది కనుక రాష్ట్ర ప్రభుత్వం ఇంకా వివాదాన్ని కొనసాగించకుండా ఉన్నత న్యాయస్థానం ఆదేశాలను అమలు చేయడం మంచిది. ఇకముందైనా ప్రకృతి వనరుల రక్షణ, పర్యావరణ పరిరక్షణ పట్ల తగు జాగ్రత్తలు వహించడం అవసరం. ప్రపంచం యావత్తూ కర్బన ఉద్గారాల ప్రమాదాన్ని గురించి గగ్గోలు పెడుతుంటే ప్రభుత్వాలు పర్యావరణ విధ్వంసానికి తెగబడరాదు.

మహనీయుని మాట

పుస్తకాలు ఎంత ముఖ్యమో, అంతకంటే పది రెట్లు మనిషి జీవితానుభవం ద్వారా నేర్చుకోగలుగుతాడు. విద్య పుస్తకాల వరకే పరిమితం కాక, నిత్య జీవితంతో సంబంధం కలిగి వుండాలి. అది జీవితాంతం విద్య కావాలి.

- గ్రుండ్ విగ్,
ఫోక్ హైస్కూల్ రూపకర్త

కొత్త మెడికల్ సీట్లు సామాన్యులకు దూరం

విమర్శ

వెన్నెల

మీ పిల్లల్ని ఇంజనీరింగ్ చదివిస్తారో, డాక్టర్ చదివిస్తారో, లేదంటే కలెక్టర్ చదివిస్తారో మీ ఇష్టం. మీరు చదివించండి. ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది. ఉచితంగా ఉన్నత విద్య అందిస్తాం...ఇవీ విపక్ష హోదాలో ఉన్న జగన్ మాటలు మాత్రమే కాదు. అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం జగన్ కూడా అవే చెప్పారు. కానీ తీరా చూస్తే అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. దేశంలోనే ఏ రాష్ట్రంలోనూ లేని రీతిలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ సీట్లను అమ్ముకుంటున్నారు. ప్రతిభకు, ఎస్.సి, ఎస్.టి, బి.సి విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తున్నారు. మాట్లాడితే పేదలకు, పెత్తందారులకు మధ్య యుద్ధం అంటున్న ముఖ్యమంత్రి, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారమే పేదలకు వైద్య విద్య దూరమవుతోంది. ఎంబిబిఎస్ కోసం కోటి రూపాయలు వెచ్చించగలిగిన వారికి మాత్రమే అందుతోంది. అంటే ఈ ప్రభుత్వం ప్రతిభ కలిగిన పేదల పక్షాన ఉన్నట్టా లేక డాక్టర్ పట్టా కోసం కోటి రూపాయలు ఖర్చు చేయగల పెత్తందారుల ప్రయోజనాల కోసం ఉన్నట్టా!

ప్రభుత్వ కాలేజీల్లో సీట్ల అమ్మకం...

ఈ ఏడాది మే 7న జరిగిన జాతీయ పోటీ పరీక్షలు నీట్‌కి ఎ.పి నుంచి 68 వేల మంది విద్యార్థులు హాజరయ్యారు. వారిలో 48 వేల మంది అర్హత సాధించారు. కొత్తగా 5 మెడికల్ కాలేజీల్లో 2023-24 నుంచి ప్రవేశాలకు ఎంసిసి అనుమతించడంతో రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య కళాశాలల్లో సీట్ల సంఖ్య పెరుగుతుందని, ప్రతిభ ఉన్న వారికి అవకాశాలు పెరుగుతాయని అంతా ఆశించారు. కానీ ఎ.పి ప్రభుత్వం జులై 19న 107,108 నెంబర్లతో కొత్త జీవోలు తీసుకొచ్చింది. సరిగ్గా అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభించడానికి ఒక్క రోజు ముందు ఈ జీవోలు విడుదల చేసింది. వాటి ప్రకారం కొత్తగా ప్రారంభిస్తున్న మచిలీపట్నం, ఏలూరు, రాజమహేంద్రవరం, విజయనగరం, నంద్యాల ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో సీట్ల అమ్మకానికి తెరలేపారు. ఆయా కాలేజీల్లో 150 మంది చొప్పున మొత్తం 750 సీట్లకు అనుమతి వచ్చింది. వాటిలో 15 శాతం ఆలిండియా కోటాలో అంటే 113 సీట్లు పోగా మిగిలిన 637 సీట్లను ఏపీలో కన్వీనర్ కోటా ఏ కేటగిరీలో రిజర్వేషన్లను అనుసరించి ప్రతిభ ఉన్న వారితో భర్తీ చేయాల్సి ఉంది. కానీ అనూహ్యంగా చివరి నిమిషంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు ప్రస్తుతం జనరల్ కేటగిరీలో కేవలం 50 శాతం అంటే 319 సీట్లు మాత్రమే మిగిల్చారు. 35 శాతం సీట్లను సెల్ఫ్ ఫైనాన్స్ పేరుతో బి కేటగిరీ సీట్లుగా మార్చారు. 223 సీట్లను ఆ కేటగిరీలోకి మార్చారు. దానికి ఏడాదికి రూ. 12 లక్షల చొప్పున ఫీజుగా ప్రకటించారు. మరో 15 శాతం సీట్లను అంటే 95 సీట్లు ఎన్నారై కోటాలో చేర్చారు. ఏడాదికి రూ.20 లక్షలు ఫీజుగా జీవోలో పేర్కొన్నారు. అంటే ఎంబిబిఎస్ కోర్సు కోసం బీ కేటగిరీ విద్యార్థి సుమారుగా రూ.60 లక్షలు, ఎన్నారై కోటాలో రూ.కోటి రూపాయలు చెల్లిస్తేనే ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు దక్కుతుంది.

"కొత్త మెడికల్ కాలేజీల్లో ఇంకా సదుపాయాల ఏర్పాటు పూర్తి కాలేదు. హాస్టళ్ల నిర్మాణం కూడా పూర్తికాకపోవడంతో బయట ఏర్పాటు చేసే మార్గాలను సైతం అన్వేషిస్తున్నారు. అలాంటి చోట్ల భారీగా ఫీజులు నిర్ణయించి, పాత కాలేజీల్లో 'ఏ' కేటగిరీ ఫీజుకే వైద్య విద్య అందుబాటులో ఉంటుందని చెప్పడం దేనికి సంకేతం? పైగా ప్రభుత్వ మెడికల్ కాలేజీలో కూడా రూ.కోటికి పైగా వెచ్చించి వైద్య విద్యను అభ్యసించిన తర్వాత సదరు వ్యక్తి ప్రభుత్వ ఆస్పత్రిలో సేవ చేస్తారా? కార్పొరేట్ ఆస్పత్రిలో వ్యాపారం చేస్తారా? ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేయడానికి వైద్యులు రాకపోతే ప్రజారోగ్యం ఏమి కావాలి? ప్రభుత్వ వైద్య రంగాన్ని ఏం చేయాలని ఈ ప్రభుత్వం ఆలోచిస్తున్నట్టు? పేదల ఆరోగ్యాన్ని పణంగా పెట్టి మెడికల్ సీట్ల వ్యాపారానికి అంకురార్పణ చేయడం ద్వారా జగన్ ఏం సంకేతమిస్తున్నట్టు?"

ఎ.పి లో వందేళ్ల క్రితమే తొలి మెడికల్ కాలేజి విశాఖలో ఏర్పాటయ్యింది. ఆ తర్వాత వివిధ ప్రాంతాల్లో ఏర్పడిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలు 11 ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ ఎయిమ్స్ కూడా మంగళగిరిలో అందుబాటు లోకి రావడంతో 12 ప్రభుత్వ కాలేజీలు ఉన్నాయి. వాటితో పాటుగా 2023-24లో ఎ.యు పరిధిలో 20, ఎస్వీయూ పరిధిలో 14, స్టేట్ వైడ్ కాలేజ్ గా విజయవాడ సిద్ధార్థ కాలేజీ కలుపుకుంటే మొత్తం 35 కాలేజీలకు అడ్మిషన్లు జరుగుతున్నాయి. కొత్త కాలేజీలు తీసేస్తే పాత కాలేజీలన్నింటా ఆలిండియా కోటా సీట్లు పోగా మిగిలిన వాటిని మెరిట్ ప్రాతిపదికన కేటాయిస్తున్నారు. కానీ ఎ.పి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఈ ఏడాది ప్రారంభమయ్యే కొత్త 5 కాలేజీల్లో మాత్రం మొత్తం సీట్లలో 85 శాతం ప్రతిభ ఉన్న వారికి దక్కాల్సి ఉండగా, కేవలం 42.5 శాతం అంటే సగం సీట్లు మాత్రమే మెరిట్‌కి దక్కుతున్నాయి. మిగిలిన సీట్లను ప్రభుత్వం అమ్మకానికి పెడుతోంది. ప్రైవేటు మెడికల్ కాలేజీల మాదిరిగానే ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో కూడా ప్రతిభకు కాకుండా పైసలున్న వారికే సీటు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఎ.పి లోని ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో సగం సీట్లు ఏ కేటగిరీ అంటే ప్రతిభకు కేటాయిస్తుండగా, కొత్త ప్రభుత్వ కాలేజీల్లో మాత్రం ప్రైవేటు కాలేజీల కన్నా తక్కువగా మెరిట్ స్టూడెంట్లకు సీట్లు ఇవ్వాలని జగన్ ప్రభుత్వం నిర్ణయించింది. అంటే ప్రతిభను ఏ విధంగా పాతరేస్తున్నారో అర్థమవుతోంది.

ఎస్.సి, ఎస్.టి, బి.సి రిజర్వేషన్లకు ఎగనామం..

కొత్తగా ప్రారంభమవుతున్న మచిలీపట్నం మెడికల్ కాలేజీలో 150 సీట్లకు గానూ 22 సీట్లు ఆలిండియా కోటాలో పోతే మిగిలిన 128 సీట్లు వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీ తరపున కన్వీనర్ కోటాలో ఏ కేటగిరీలో ఉండాలి. ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 6 శాతం, బి.సి ఏ 7 శాతం, బి.సి బీ 10 శాతం, బి.సి సీ 1 శాతం, బి.సి డీ 7 శాతం, బి.సి ఈ 4 శాతం కేటాయించాల్సి ఉంది. దానిని అనుసరించి ఎస్సీలకు 20 సీట్లు, ఎస్టీలకు 8 సీట్లు, బి.సి ఏ 9 సీట్లు , బి.సి బీ 13 సీట్లు, బి.సి సి కి ఒక్క సీటు, బి.సి డీ కి 9, బి.సి ఈ 5 సీట్ల వరకూ సుమారుగా దక్కాలి. మొత్తం బి.సి, ఎస్.సి, ఎస్.టి లకు కలిపి 64 సీట్లు రావాలి. అవి కాకుండా స్పోర్ట్స్, ఎన్‌సిసి, పోలీస్ అమరవీరులు వంటి వివిధ రిజర్వేషన్ కోటాలో కూడా సీట్ల కేటాయింపు ఉంటుంది.

కానీ ప్రస్తుతం జగన్ ప్రభుత్వ నిర్ణయం మూలంగా అదే మచిలీపట్నం మెడికల్ కాలేజీలో ఆలిండియా కోటా పోగా మిగిలిన 128 సీట్లలో 64 సీట్లను బీ, సీ కేటగిరీలుగా మార్చేశారు. వాటికి ఫీజులు నిర్ణయించారు. రిజర్వేషన్లు అమలు చేయబోమంటూ జీవోలో పేర్కొన్నారు. అంటే ప్రభుత్వ విద్యా సంస్థలో రిజర్వేషన్లు తొలగిస్తున్నట్టు ప్రభుత్వమే చెబుతోంది. దాని మూలంగా 64 సీట్లకు మాత్రమే రిజర్వేషన్లు అమలు చేస్తుండడంతో కేవలం 32 సీట్లు మాత్రమే సగమే ఎస్.సి, ఎస్.టి, బి.సి లకు దక్కుతున్నాయి. తద్వారా ఎస్సీలు 10 సీట్లు, ఎస్టీలు 4 సీట్లు, బీసీలు 37 సీట్ల వరకూ కోల్పోతున్నారు. అంటే 5 కొత్త కాలేజీలకు కలిపి ఎస్సీలకు 50 సీట్లు , బీసీలకు 185 సీట్లు, ఎస్టీలకు 20 సీట్ల వరకూ జగన్ ప్రభుత్వం ఎగనామం పెడుతోంది. నిత్యం నా ఎస్.సి, నా బి.సి, నా ఎస్.టి లు అంటూ మాట్లాడే ముఖ్యమంత్రి హయంలోనే మొదటిసారి ఎస్.సి, ఎస్.టి, బి.సి లకు ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో రిజర్వేషన్లు మాయమవుతున్నాయి. ఇవి ప్రస్తుతానికి 5 కాలేజీలు మాత్రమే. త్వరలో మరో 12 కాలేజీలు ప్రారంభించే ప్రయత్నంలో ఉన్నారు. ఆ తర్వాత ఇదే విధానాన్ని అన్ని ప్రభుత్వ కాలేజీలకు వర్తింపజేయరనే నమ్మకం ఎలా కలుగుతుంది?

సెల్ఫ్ ఫైనాన్స్ అంటే చెల్లుతుందా!

కొత్త మెడికల్ కాలేజీల్లో సీట్ల విక్రయానికి తెరలేపిన ప్రభుత్వం దానికి సెల్ఫ్ ఫైనాన్స్ సీట్లు అంటూ చెబుతోంది. దేశంలో ఇప్పటి వరకూ సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులతో పేరుతో కొత్త కోర్సులు ప్రారంభించిన చరిత్ర ఉంది. కానీ తొలిసారిగా పాత కోర్సులను కొత్త కాలేజీల్లో సెల్ఫ్ ఫైనాన్స్ అంటూ చెప్పడం జగన్ ప్రభుత్వానికే చెల్లింది. ప్రభుత్వం నుంచి నిధులు కేటాయించే వరకూ కొత్త కోర్సులకు అయ్యే ఖర్చు విద్యార్థుల నుంచి వసూలు చేయడమే సెల్ఫ్ ఫైనాన్స్ విధానం. కానీ ఇప్పుడు ఎ.పి ప్రభుత్వం కొత్త మెడికల్ కాలేజీల ఏర్పాటు తమ ఘనతగా చెబుతోంది. అంటే ప్రభుత్వమే కాలేజీలు ఏర్పాటు చేసినట్టు అంగీకరిస్తోంది. ప్రభుత్వ కాలేజీల్లో పాత కోర్సులకు కొత్త పేరు పెట్టి సీట్ల విక్రయానికి శ్రీకారం చుట్టడం ప్రభుత్వ తీరుని తేటతెల్లం చేస్తోంది.

మచిలీపట్నం మెడికల్ కాలేజీ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వమే 60 శాతం నిధులు అందిస్తోంది. పిడుగురాళ్ల, అరకులో నిర్మాణంలో ఉన్న కాలేజీలకు కూడా నిధులు కేటాయించినట్టు కేంద్ర ప్రభుత్వం అధికారికంగా వెల్లడించింది. ఎ.పి ప్రభుత్వం కూడా కేంద్రం నుంచి రూ. 585 కోట్లు కేటాయించినట్టు పేర్కొంది. అంటే ప్రభుత్వ నిధులతో నిర్మించిన కాలేజీలు, ప్రభుత్వ సొమ్ముతో నిర్వహించిన కాలేజీల్లో సెల్ఫ్ ఫైనాన్స్ సీట్లు అంటే చెల్లుతుందా. ఇప్పటి వరకూ ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో ఆలిండియా కోటా మినహా ఒకటే కేటగిరీలో ప్రతిభ కలిగిన వారికి అవకాశం దక్కేది. కానీ ప్రస్తుతం దానిని ఆలిండియా కోటాతో పాటుగా, ఎ, బి, సి కేటగిరీ విద్యార్థులు కూడా ఉంటారని ఎ.పి ప్రభుత్వ జీవో చెబుతోంది. అంటే ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన కాలేజీలో నాలుగు కేటగిరీల విద్యార్థులకు ప్రవేశం కల్పిస్తామని చెప్పడం విస్మయకరంగా కనిపిస్తోంది. ప్రభుత్వ తోడ్పాటు లేని కొత్త కోర్సులకు మాత్రమే సెల్ఫ్ ఫైనాన్స్ విధానం తీసుకురాగా, దాన్ని ప్రభుత్వ వ్యయంతో అందుబాటులోకి వస్తున్న పాత కోర్సులకు వర్తింపజేస్తామని జగన్ ప్రభుత్వం చెప్పడం అసంబద్ధ వ్యవహారాన్ని చాటుతోంది.

దేశానికి భిన్నంగా...

ఈ ఏడాది దేశవ్యాప్తంగా 50 మెడికల్ కాలేజీలకు నేషనల్ మెడికల్ కౌన్సిల్ నుంచి అనుమతి వచ్చింది. అందులో ఎ.పి లో 5 కాలేజీలు ఉండగా, తెలంగాణలో 9 ఉన్నాయి. గడిచిన నాలుగేళ్లలోనే తెలంగాణలో 20 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు అందబాటులోకి తెచ్చారు. కర్ణాటకలో కూడా గత ఏడాది నాలుగు కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలు వచ్చాయి. తమిళనాడులో సైతం కొత్త మెడికల్ కాలేజీలు వచ్చాయి. దేశంలో అన్ని రాష్ట్రాల్లోనూ ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తున్నారు. ప్రతీ జిల్లాకు కనీసంగా ఒక మెడికల్ కాలేజి అందుబాటులో ఉండాలన్న విధానం కేంద్ర ప్రభుత్వం తీసుకోవడంతో కొత్త మెడికల్ కాలేజీల ఏర్పాటు వేగంగా జరుగుతోంది. ఏ ఒక్క రాష్ట్రంలోనూ ఇలా ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో సీట్ల విక్రయానికి సిద్ధపడిన దాఖలాలు లేవు. ప్రభుత్వ మెడికల్ కాలేజీ అనగానే దేశవ్యాప్తంగా ఒకే విధానం అమలులో ఉంది. కేవలం ఎ.పి లో జగన్ ప్రభుత్వమే అందుకు విరుద్ధంగా నడుస్తోంది.

పాత మెడికల్ కాలేజీల్లో సదుపాయాలు, సిబ్బంది, బోధనాస్పత్రులలో అందుబాటులో ఉండే రోగుల సంఖ్య వంటివి మెరుగ్గా ఉంటాయి. కొత్త మెడికల్ కాలేజీల్లో ఇంకా సదుపాయాల ఏర్పాటు కూడా పూర్తి కాలేదు. హాస్టళ్ల నిర్మాణం కూడా పూర్తికాకపోవడంతో బయట ఏర్పాటు చేసే మార్గాలు కూడా అన్వేషిస్తున్నారు. అలాంటి చోట్ల భారీగా ఫీజులు నిర్ణయించి, పాత కాలేజీల్లో ఏ కేటగిరీ ఫీజుకే వైద్య విద్య అందుబాటులో ఉంటుందని చెప్పడం దేనికి సంకేతం? పైగా ప్రభుత్వ మెడికల్ కాలేజీలో కూడా రూ.కోటికి పైగా వెచ్చించి వైద్య విద్యను అభ్యసించిన తర్వాత సదరు వ్యక్తి ప్రభుత్వ ఆస్పత్రిలో సేవ చేస్తారా? కార్పొరేట్ ఆస్పత్రిలో వ్యాపారం చేస్తారా? ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేయడానికి వైద్యులు రాకపోతే ప్రజారోగ్యం ఏమి కావాలి? ప్రభుత్వ వైద్య రంగాన్ని ఏం చేయాలని ఈ ప్రభుత్వం ఆలోచిస్తున్నట్టు? పేదల ఆరోగ్యాన్ని పణంగా పెట్టి మెడికల్ సీట్ల వ్యాపారానికి అంకురార్పణ చేయడం ద్వారా జగన్ ఏం సంకేతమిస్తున్నట్టు? ప్రభుత్వ నిర్ణయాన్ని ఇప్పటికే విపక్షాలు, వివిధ సంఘాలు తప్పుబట్టాయి. విద్యార్థులు, జూనియర్ డాక్టర్లు సైతం ఆందోళనకు దిగారు. ప్రభుత్వం పునరాలోచన చేయాలి. ప్రభుత్వ మెడికల్ కాలేజీ సీట్లను అమ్మకానికి పెట్టాలనే ఆలోచన విరమించుకోవాలి.

/ వ్యాసకర్త మెడికల్ విద్యార్థిని /

కామన్ సెన్స్

ఆరో తరగతి చదివిన అహంకారి రాజు కథ

ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఒక భారీ బహిరంగ సభలో హిందీలో చెప్పిన కథ...నా తెలుగు పాఠకులకు అందిస్తున్నాను. అది ఇలా సాగుతుంది... "ఎవడో రాజుగారికి చెప్పాడు. దేశంలోని నోట్లు రద్దు చేయ్. దేశంలో లంచగొండితనం, తీవ్రవాదం లేకుండా పోతాయ్ అని. అంతే, ఒక రోజు సాయంత్రం రాజు గారు టి.వి లోకి వచ్చి నోట్లు రద్దు చేస్తున్నానని ప్రకటించాడు. ఏమయ్యిందీ? బ్యాంకుల ముందు పెద్ద పెద్ద క్యూలు కనిపించాయి. క్యూలలో ఎంతో మంది చచ్చిపోయారు. చిన్నా, చితక వ్యాపారాలన్నీ మూలపడ్డాయి. మరొకనాడు మరొకరెవరో వచ్చి రెండు వేల రూపాయల నోట్లు తీసుకురా అని చెప్పాడు. రాజుగారు తీసుకొచ్చారు. నాలుగేళ్ళ తర్వాత కొందరెవరో రెండు వేల నోట్లు రద్దు చేయమని అడిగారు. రాజు గారు అలాగే చేశారు. రాజు గారికి తెలివి లేదు. చదువు లేదు. ఎవడో వచ్చి చెప్పాడు. రైతుల బతుకులు తెల్లగా చేయడానికి నల్లచట్టాలు తెమ్మని. అవివేకపు రాజుకు ఆలోచించే శక్తి లేదు. రైతు వ్యతిరేక చట్టాలు తెచ్చాడు. దేశంలోని రైతులందరూ రోడ్లమీదకొచ్చి ఆందోళనలు చేశారు. బుద్ధిహీనుడైన రాజు నిర్ణయంతో 750 మంది రైతులు మరణించారు. ఒక సంవత్సరం తర్వాత రాజు తన మూర్ఖత్వం పక్కనపెట్టి, విధిలేక రైతు చట్టాలు రద్దు చేసుకోవాల్సి వచ్చింది.

డా॥ దేవరాజు మహారాజు

రాజు తన మిత్రులను బాగా చూసుకునేవాడు. రాజు స్నేహితుడొకరు రూ. పది వేల కోట్లు దొంగతనం చేశాడు. రాజు అతణ్ణి విదేశాలకు పంపి రక్షించుకున్నాడు. రాజుగారికి మరొక ప్రియ మిత్రుడున్నాడు. రాజుగారు మొత్తం విమానాశ్రయాలను అతనికి అమ్మేశాడు. నౌకలు, పోర్టులూ అమ్మేశాడు. రాజుగారికి మరో ప్రియమైన ఫ్రెండున్నాడు. అతను అంతర్జాతీయ క్రీడారంగంలో ఎన్నో పతకాలు గెల్చుకుని వచ్చిన, మహిళా క్రీడాకారులతో అసభ్యంగా ప్రవర్తించాడు. రాజు అతణ్ణి చట్టానికి అప్పగించాల్సింది. కానీ, మహిళల్ని అవమాన పరిచిన మిత్రుడి గూర్చి ఒక్కమాట మాట్లాడలేదు.

ఆరో తరగతి చదివిన అహంకారి రాజు కథ ఇది! ఈ సువిశాల దేశంలోని ఒక మారుమూల గ్రామంలో ఓ రోజు ఓ పిల్లవాడు పుట్టాడు. జ్యోతిషుడొకడు చెప్పాడు తిమ్మిని బమ్మి చేసి ఎలాగైనా వీడు చాలా పెద్దవాడైపోతాడని! వాడికి చదువు మీద ధ్యాస ఉండేది కాదు. ఆరో తరగతిలో ఉండగా పాఠశాల రిజిస్టర్‌లో అతని పేరు కొట్టేశారు. అయితే ఊరికి కూతవేటు దూరంలో ఒక రైల్వేస్టేషన్ ఉండేది. ఈ పిల్లవాడు ఆ స్టేషన్‌లో చాయ్ అమ్ముతుండేవాడు. ఎలాగైతేనేం ఆ పిల్లవాడు ఆ దేశానికి సమ్రాట్ అయిపోయాడు. రాజు చదువుకోలేదన్న విషయం మెల్లమెల్లగా దేశమంతా తెలిసిపోయింది. రాజుగారు నొచ్చుకున్నారు. వెంటనే ఓ యం.ఎ. డిగ్రీ సృష్టించుకున్నారు. యం.ఎ. డిగ్రీ అబద్ధపుదని-ఎవరికీ తెలియగూడదనుకున్నాడు. ఎన్ని విషయాలు రహస్యంగా ఉంచుదామనుకున్నా అన్నీ దేశ ప్రజల్లో చర్చనీయాంశాలైపోయాయి.

ఒకసారి దేశంలో ఒక మహమ్మారి ప్రవేశించింది. ఫలితంగా జనం ఎక్కడికక్కడ చచ్చిపోతున్నారు. ఒకడెవడో వచ్చి సాయంత్రం వేళ చప్పట్లు చరిపించమని, ప్లేట్లు మోగించమని సలహా ఇచ్చాడు. రాజుగారు టి.వి లో కనపడి దేశ ప్రజలకు దిశానిర్దేశం చేశారు. ఆ చప్పుళ్ళు మహమ్మారి వినిపించుకోలేదు. పైగా దేశం విడిచిపోలేదు. డాక్టర్ల అవసరం, మందుల అవసరం, ఇంజక్షన్ల అవసరం, వ్యాక్సిన్ల అవసరం ఉంటుందని దేశ ప్రజలకు తోచింది. ఎవరి ప్రయత్నాలు వారు చేసుకున్నారు. దేశంలో జరుగుతున్న అన్యాయాల గూర్చి రాసిన రచయితలను, జర్నలిస్టులను, హేతువాదులను వెతికి వెతికి పట్టుకుని చంపించాడు. లేదా జైళ్ళలో వేశాడు. రాజుగారికి లేదా ఆయన సహచరులకు వ్యతిరేకంగా తీర్పులు చెప్పిన జడ్జిల్ని చంపించేవాడు. లేదా రాజ్యసభ సీట్లిచ్చి నోరు మూయించేవాడు.

ఓ రోజు భోరున వర్షం కురిసింది. ప్రకృతి విలయతాండవం చేసింది. అందులో ఆకాశవాణి పలికింది... ఇంత గొప్ప దేశంలో ఉన్న ప్రజలారా! మీరు రాజు గారి లాగా చదువురాని వారు కాదు. తెలివీ, వివేకం లేనివారు కాదు. ఎందుకు ఉపేక్షిస్తున్నారూ? మీరంతా వివేకవంతులు. అహంకారి రాజును దింపేయండి! అంది. అంతే!! ప్రజలు మేల్కొన్నారు. తిరగబడ్డారు. ఐకమత్యంతో రాజును ఎదిరించారు. రాజు దిగిపోయాడు. ఉత్తుత్తి 'అచ్చే దిన్' కాదు, నిజంగానే మంచి రోజులొచ్చాయి!"

• • •

భారత ప్రధాని ఇటీవలి అమెరికా పర్యటనను నిరసిస్తూ వాషింగ్టన్ డి.సి రోడ్ల మీద పెద్ద ఎత్తున పలు నిరసన కార్యక్రమాలు జరిగాయి. అందులో అమెరికా అధ్యక్ష భవనం సమీపంలో జరిగిన ఒక నిరసన కార్యక్రమంలో భారత జర్నలిస్ట్ నిరంజన్ టక్లే ఉపన్యాసం ఇలా సాగింది... "నేను ఇండియాలో ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్ట్‌గా 25 ఏళ్ళకు పైగా పనిచేశాను. నా చివరి ఇన్వెస్టిగేషన్ రిపోర్టు ఒక జడ్జి-జస్టిస్ లోయా ఎలా హత్య చేయబడ్డాడూ? అనేది. ఆ విషయం ఎందుకు చెపుతున్నానంటే, ఇండియాలో జర్నలిజం పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో మీరు అర్థం చేసుకుంటారని! అది 2017లో ఇండియాలో అతి పెద్ద సంచలనాత్మకమైన కథనం! నేను ఇప్పుడు ఈ సమావేశానికి ఎందుకొచ్చానంటే... అమెరికా ప్రజాస్వామ్యాన్ని కాపాడుతుందని, మానవ హక్కుల్ని పరిరక్షిస్తుందని, ప్రెస్‌కు, మీడియాకు పూర్తి స్వేచ్ఛనిస్తుందనీ విన్నాను. మరి వీటన్నిటినీ తొక్కిపెట్టి దుర్మార్గ పాలనను అందిస్తున్న భారత ప్రధానికి అమెరికా ప్రభుత్వం ఎందుకు స్వాగతం పలుకుతోందో మీ అందరికీ అర్థం కానట్టే, నాకూ అర్థం కావడం లేదు. 2002లో, గుజరాత్‌లో జరిగిన మారణకాండకు కారకుడు నరేంద్ర మోడీ. అప్పుడే కాదు, ఇప్పుడు కూడా ఒకటిన్నర నెలలుగా మణిపూర్‌లో మానవహననం జరుగుతోంది. జాతుల మధ్య విద్వేషాలు చెలరేగిపోయి మనుషులు హత్య చేయబడుతున్నారు. ఇళ్ళూ, వాకిళ్ళూ కాలిపోయి అనాథలై ప్రజలు రోడ్డున పడుతున్నారు. అయినా భారత ప్రధాని దాని గురించి ఒక్క మాట కూడా మాట్లాడడు. ఇప్పుడు భారతదేశంలో జరుగుతున్న వాస్తవాలు తెలుసుకుంటే ఎవరూ హర్షించరు. అలాంటిది, అమెరికా ప్రభుత్వం స్వాగతించడం, ఆయనగారు యు.ఎస్. కాంగ్రెస్ జాయింట్ సెషన్‌లో ఉపన్యసించడం అవసరమా? ఆయనకు ఎలాగూ సిగ్గులేదు. ఆహ్వానం పలుకుతున్న అమెరికా ప్రభుత్వానికైనా ఉండాలి కదా?

ఇదిగో చూడండి. జడ్జి హత్య గురించి నేను రాసిన పుస్తకం ఇదే (హు కిల్డ్ జడ్జ్ లోయా). ఇప్పుడు కేంద్ర హోంమంత్రిగా ఉన్న అమిత్‌షా ఒక నేరస్థుడు-అని తీర్పు చెప్పిన సిబిఐ స్పెషల్ కోర్టు జడ్జిని నిర్దాక్షిణ్యంగా అమిత్ షా చంపించాడు. ఆ తరువాత 15 రోజులకు వచ్చిన కొత్త జడ్జి తీర్పుకు సంబంధించిన ఒక్క పేపరు కూడా చూడకుండా అమిత్ షా నిర్దోషి అని తీర్పు ఇచ్చాడు. ఇండియాలో న్యాయ వ్యవస్థ ఎలా పని చేస్తోందో ఎత్తి చూపడానికే అన్ని వివరాలు సేకరించి నేను ఈ పుస్తకం రాశాను. ఇప్పుడున్న ఈ ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకం. స్వేచ్ఛకు, మానవ హక్కులకూ వ్యతిరేకం.

వివేచన లేని ఒకానొక మనిషి నా దేశానికి ప్రధానిగా ఉన్నాడని ఇక్కడ వాషింగ్టన్ డి.సి.లో వైట్‌హౌస్ దగ్గరలో నిలబడి చెప్పుకోవడానికి నేను సిగ్గు పడుతున్నాను. నేను తిరిగి ఇండియాకు వెళ్ళిపోతాను. వెళ్ళిపోయాక ఏమవుతుందో నాకైతే తెలియదు. కానీ, పోరాడడానికి సిద్ధపడే మళ్ళీ నేను నా దేశానికి వెళతాను. భిన్నత్వంలో ఏకత్వం సాధించడానికి మానవీయ విలువల్ని పరిరక్షించుకోవడానికి భారతీయులంతా ఏకం కాక తప్పదు-చదువు, నైతికత, క్రమశిక్షణ ప్రపంచ జ్ఞానం, ఇంగిత జ్ఞానం ఏవీ లేని ఈ ప్రస్తుత పాలకుల్ని దింపేసే వరకు భారతీయులెవరూ నిద్రపోరు. అనునిత్యం పోరు సల్పుతూనే ఉంటారు - జైహింద్!" అని ముగించారు నిరంజన్ టక్లే!

రోఫెల్‌గాంధీ పేరుతో సోషల్ మీడియాలో వచ్చిన ఒక కవితా చరణం ఈ విధంగా ఉంది..."డిగ్రీ న పూఛో ఫకీర్‌కి / కరియే బస్ గుణోంక జాప్ / చర్చా కరే ఎగ్జామ్ కి / చాహే ఖుద్ రహే అంగూఠా ఛాప్" (దేశ ప్రధాని మణిపూర్ అల్లర్ల విషయంలో పార్లమెంట్‌కు ముఖం చాటేసి, పూనా వెళ్ళి తిలక్ అవార్డు స్వీకరించిన సందర్భంగా..).

/ వ్యాసకర్త కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు గ్రహీత, జీవశాస్త్రవేత్త /

జనవాక్యం

విస్తరిస్తున్న వ్యాధులు

సికిల్ సెల్ వ్యాధులు దేశ వ్యాప్తంగా చాప కింద నీరులా వ్యాపిస్తున్నా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం చాలా బాధాకరం. తక్షణమే ఈ వ్యాధిని ప్రజారోగ్య సమస్యగా గుర్తించాలని 2008వ సంవత్సరంలో డిసెంబర్ నెలలో ఐక్యరాజ్యసమితి ప్రత్యేకంగా తీర్మానించింది. సికిల్ సెల్ వ్యాధులపై ప్రపంచ దేశాలకు, ప్రజలకు అవగాహన కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఐక్యరాజ్యసమితి సభ్య దేశాలను ఆదేశించింది. అయినా మన భారత దేశంలో నియంత్రణ చర్యలు శూన్యం. సికిల్ సెల్ అనీమియా అనే జన్యు పరమైన వ్యాధిని కలిగిన వారిలో ఉన్న రక్తహీనత నిర్మూలించడానికి...2018 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం 'అనీమియా ముక్త్ భారత్' కార్యక్రమాన్ని ప్రారంభించింది. కానీ కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని 2023 సంవత్సరం నాటికి కూడా చేరుకోలేదు. ఇప్పటికైనా అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు ప్రభుత్వం కృషి చేయాలి.

- ఉప్పలపు శేషునాథ్,
పి.నైనవరం గ్రామం, ఎన్టీఆర్ జిల్లా.

మీ రచనలను పంపాల్సిన మెయిల్ : editpageps@gmail.com

రాజీవ్ గౌబా పదవీ కాలం మూడోసారి పొడిగింపు

న్యూఢిల్లీ: కేంద్ర కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబా పదవీకాలాన్ని కేంద్ర ప్రభుత్వం మరో ఏడాది పొడిగించింది. ఇలా పొడిగించడం మూడోసారి కావడం గమనార్హం. 1982 బ్యాచ్‌కు చెందిన ఐఎఎస్ అధికారి రాజీవ్ గౌబా గతంలో కేంద్ర హోంశాఖ కార్యదర్శిగా పనిచేశారు. 2019లో కేబినెట్ కార్యదర్శిగా నియమితులు కాగా.. 2021 ఆగస్టులో తొలిసారి ఆయన పదవీ కాలాన్ని ఏడాది పాటు కేంద్రం పొడిగించింది. ఆ తర్వాత 2022 ఆగస్టులో రెండోసారి పొడిగించడంతో ఆ గడువు ఈ నెలతో ముగిసిపోనుంది. ఈ నేపథ్యంలో ఆగస్టు 30 నుంచి మరో ఏడాది పాటు ఆయన పదవీకాలాన్ని పొడిగిస్తున్నట్టు కేంద్ర సిబ్బంది వ్యవహారాల శాఖ గురువారం వెల్లడించింది.

అక్రమ మైనింగ్‌లో బ్రిజ్ భూషణ్

- విచారణ జరపనున్న ఎన్‌జిటి

న్యూఢిల్లీ: బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్ సింగ్ గుర్తున్నారా? మహిళా మల్లయోధులపై లైంగిక వేధింపులకు పాల్పడినట్టు ఆరోపణలు రావడం, ఆయనపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రెజ్లర్లు రాజధానిలో రోజుల తరబడి నిరసన తెలపడం గుర్తుండే ఉంటుంది. తాజాగా ఉత్తరప్రదేశ్‌లోని గోండా జిల్లాలో ఆయన అక్రమ మైనింగ్‌కు పాల్పడ్డారని ఫిర్యాదులు వచ్చాయి. ఇందులోని వాస్తవాలను తెలుసుకొని, తగిన చర్యలు చేపట్టేందుకు జాతీయ హరిత ట్రిబ్యునల్ ఓ కమిటీ ఏర్పాటు చేసింది. కేసర్‌గంజ్ ఎంపి అయిన బ్రిజ్ భూషణ్ గోండా జిల్లా తరాబ్‌గంజ్ తాలూకాలోని మఝ్రత్, జైత్‌పూర్, నవాబ్‌గంజ్ గ్రామాలలో అక్రమ మైనింగ్ జరిపారని హరిత ట్రిబ్యునల్‌కు ఫిర్యాదు అందింది. 'భూమి నుంచి ఖనిజాలను తవ్వి, వాటిని ట్రక్కులలో సరఫరా చేస్తున్నారు. ఇలా ప్రతి రోజూ 700కు పైగా ట్రక్కులను అక్రమంగా రవాణా చేస్తున్నారు. వాటిని నిల్వ చేసి, అక్రమంగా విక్రయిస్తున్నారు. ఇలా 20 లక్షల క్యూబిక్ మీటర్లను తవ్వేశారు. సామర్థ్యానికి మించి ట్రక్కులను ఖనిజాలతో నింపి తరలించడం వల్ల పట్పర్ బ్రిడ్జి, రోడ్డుకు నష్టం వాటిల్లుతోంది' అని ఆ ఫిర్యాదులో వివరించారు. జ్యుడీషియల్ మెంబర్ జస్టిస్ అరుణ్ కుమార్ త్యాగి, నిపుణుడు ఎ.సెంథిల్ వేల్‌తో కూడిన హరిత ట్రిబ్యునల్ బెంచ్ ఫిర్యాదును పరిశీలించి అందులో పర్యావరణానికి సంబంధించిన పలు ప్రశ్నలు లేవనెత్తారని వ్యాఖ్యానించింది. వాస్తవాలను తెలుసుకొని, అవసరమైన చర్యలు తీసుకునేందుకు వీలుగా కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. వారానికి ఒకసారి సమావేశం కావాలని, మైనింగ్ జరిగే ప్రదేశాన్ని సందర్శించాలని కమిటీని ఆదేశించింది. నిబంధనలకు అనుగుణంగా మైనింగ్ జరుగుతున్నదీ లేనిదీ ఈ కమిటీ తెలుసుకుంటుంది. రెండు నెలల్లో నివేదికను అందజేస్తుంది. ఫిర్యాదుపై తదుపరి విచారణను నవంబర్ 7వ తేదీన చేపడతారు.

లోక్‌సభలో ఢిల్లీ బిల్లు ఆమోదం

- నిరసనగా ప్రతిపక్షాలు వాకౌట్
- మద్దతు ఇచ్చిన వైసిపి, హాజరుకాని టిడిపి
- రాజ్యసభలో మూడు బిల్లులు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ గవర్నమెంట్ ఆఫ్ నేషనల్ క్యాపిటల్ టెరిటరీ (సవరణ) బిల్లు లోక్‌సభలో గురువారం ఆమోదం పొందింది. ఈ బిల్లును కేంద్ర హోం శాఖ మంత్రి మంత్రి అమిత్ షా ప్రవేశపెట్టారు. అనంతరం చర్చ జరిగింది. ఈ బిల్లును ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. బిజెపితో పాటు పివి మిథున్ రెడ్డి (వైసిపి), పినాకి మిశ్రా (బిజెడి), రాహుల్ రమేష్ షెవాలే (శివసేన (షిండే)) బిల్లుకు మద్దతు ఇవ్వగా, టిడిపి హాజరుకాలేదు. బిల్లును కాంగ్రెస్, డిఎంకె, టిఎంసి, సిపిఎం, జెడియు, ఎన్‌సిపి, ఎస్‌పి, సిపిఐ, ఐయుఎంఎల్, నేషనల్ కాన్ఫరెన్స్, శివసేన (ఠాక్రే), ఆర్‌ఎస్‌పి, ఆప్ తదితర ఇండియా కూటమి పార్టీలతో పాటు బిఆర్‌ఎస్, ఎంఐఎం పార్టీలు వ్యతిరేకించాయి. డిఎంకె తరపున దయానిధి మారన్ మాట్లాడుతున్నప్పుడు స్పీకర్ స్థానంలో ప్యానెల్ స్పీకర్ రాజేంద్ర అగర్వాల్ మరో సభ్యుడిని మాట్లాడేందుకు పిలవడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన డిఎంకె సభ్యులు వాకౌట్ చేశారు. బిల్లుపై ఎన్‌సిపి ఎంపి సుప్రియా సులే ఎన్నికైన ప్రభుత్వాన్ని ఎంపికైన వ్యక్తులు ఎలా నడుపుతారని ప్రశ్నించారు. వినాయక్ రౌత్ (శివసేన ఠాక్రే) మాట్లాడుతూ ఈ బిల్లు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని అన్నారు. సభ్యులు మాట్లాడిన తరువాత అమిత్ షా సమాధానం ఇచ్చారు. అమిత్ షా సమాధానం తరువాత ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి. అనంతరం మూజువాణి ఓటుతో బిల్లును ఆమోదించుకున్నారు. అలాగే డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు, ఫార్మసీ సవరణ బిల్లును ప్రవేశపెట్టారు. డేటా ప్రొటెక్షన్ బిల్లు, 2023ని స్టాండింగ్ కమిటీకి పంపాలని ప్రతిపక్ష నేతలు కోరారు. మరోవైపు రాజ్యసభలో ఆఫ్‌షోర్ ఏరియాస్ మినరల్ (డెవలప్‌మెంట్ అండ్ రెగ్యులేషన్) సవరణ బిల్లు, న్యాయవాదుల సవరణ బిల్లు, ప్రెస్ అండ్ రిజిస్ట్రేషన్ ఆఫ్ పీరియాడికల్స్ బిల్లులను మూజువాణి ఓటుతో ఆమోదించుకున్నారు.

రాజ్యాంగ వ్యతిరేకం సమాఖ్య వ్యవస్థకు విరుద్ధం
ఢిల్లీ బిల్లుపై సిపిఎం ఎంపి ఎఎం ఆరీఫ్

కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఢిల్లీ బిల్లు రాజ్యాంగ వ్యతిరేకమని సిపిఎం ఎంపి ఎఎం ఆరీఫ్ విమర్శించారు. గురువారం లోక్‌సభలో ఢిల్లీ బిల్లుపై జరిగిన చర్చలో సిపిఎం తరపున ఆయన పాల్గొన్నారు. చర్చలో ఆరీఫ్ మాట్లాడుతూ ఈ బిల్లును సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. ఈ బిల్లు ప్రజాస్వామ్య, రాజ్యాంగ, సమాఖ్య వ్యవస్థకు విరుద్ధంగా ఉందని అన్నారు. మే 11న సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన ఏడు రోజుల్లోనే కేంద్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకొచ్చిందని, సుప్రీం తీర్పును అధిగమించి ఆర్డినెన్స్ తెచ్చారని విమర్శించారు. ఆఘమేఘాలమీద ఆర్డినెన్స్ తీసుకురావల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. .

ఢిల్లీ బిల్లు ఉపసంహరించుకోవాలి : బిఆర్‌ఎస్ ఎంపి జి.రంజిత్ రెడ్డి

ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వంపై కేంద్రం పెత్తనమా? అని బిఆర్‌ఎస్ ఎంపి జి.రంజిత్ రెడ్డి ప్రశ్నించారు. ఎన్నికైన ఢిల్లీ ప్రభుత్వ అధికారాలను కేంద్రం నియంత్రిస్తుందని విమర్శించారు. వెంటనే ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లోక్‌సభలో ఢిల్లీ బిల్లుపై జరిగిన చర్చలో బిఆర్‌ఎస్ తరపున జి. రంజిత్ రెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఉద్దేశ్యం ఏమిటో తెలియాలని ఆశిస్తున్నాను. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలోని విలువలకు విరుద్ధంగా ఉండే ఈ బిల్లును తమ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. ఢిల్లీ బ్యూరో క్రసీపై చాలా ఏళ్లగా చర్చ జరుగుతుందని, ఎవరు ఎవరికి రిపోర్టు చేయాలని, వారి బాధ్యతేందీ, ఎవరికి జవాబుదారీతనంగా ఉండాలి అనే దానిపై చర్చ జరుగుతోందని అన్నారు.

ఇతర రాష్ట్రాల్లో తీసుకురారని ఆశిస్తున్నాను : పివి మిథున్ రెడ్డి

ఢిల్లీ బిల్లుకు వైసిపి పార్టీ మద్దతు ఇస్తుందని ఆ పార్టీ లోక్‌సభ పక్షనేత పివి మిథున్ రెడ్డి అన్నారు. ఈ మేరకు లోక్‌సభలో బిల్లుపై జరిగిన చర్చల్లో వైసిపి తరపున పివి మిథున్ రెడ్డి పాల్గొన్నారు. ఈ బిల్లు మా రాష్ట్రానికి సంబంధం లేనిదని, కనుక కొన్ని అంశాలు మాట్లాడుతానని తెలిపారు. సుప్రీం కోర్టు తీర్పును సమీక్షించి ఆర్డినెన్స్ తీసుకొచ్చారని తెలిపారు. సర్వీసులకు సంబంధించిన చట్టాలను చేసే అధికారం పార్లమెంట్‌కు ఉందని, అయితే అన్ని భాగస్వామ్య పక్షాలతో చర్చించాలని కోరారు.

రెండేళ్ల తరువాత వైసిఎల్ కార్యకర్తపై విచారణ ప్రారంభం

లండన్ : కాప్ 26 సదస్సుకు వ్యతిరేకం నిరసనల్లో పాల్గొన్నందుకు యంగ్ కమ్యూనిస్ట్ లీగ్ (వైసిఎల్) కార్యకర్తపై విచారణ దాదాపు రెండేళ్ల ఆలస్యం తర్వాత గురువారం ప్రారంభమైంది. కాప్ 26 సమ్మిట్ నవంబర్ 2021లో జరిగింది, వాతావరణ మార్పులపై నిర్ణయాత్మక చర్య తీసుకోవాల్సిన అవసరాన్ని ప్రపంచ నాయకులను గుర్తుచేస్తే ప్రయత్నంలో భాగంగా ఈ నిరసనలు జరిగాయి. నిరసనల్లో పాల్గొన్న అనేక మందిని పోలీసులు ఆదే రోజు అరెస్టు చేశారు. వీరిలో ఎక్కువ మందిని వెంటనే విడుదల చేశారు. కానీ, గ్లాస్గో వైసిఎల్ కార్యదర్శి నాథన్ హెన్నెబ్రీ మాత్రం విచారణను ఎదుర్కొంటున్నారు.

విస్తరణతో బ్రిక్స్ బలోపేతం : రష్యా

మాస్కో : కొత్త సభ్యులను చేర్చుకోవడం ద్వారా బ్రిక్స్ గ్రూపు మరింత బలోపేతమవుతుందని రష్యా గురువారం పేర్కొంది. బ్రిక్స్‌ను విస్తరించాలా లేదా అనే విషయమై తన వైఖరిని స్పష్టంగా వెల్లడించింది. ప్రస్తుతం బ్రిక్స్ గ్రూపులో బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికాలు వున్నాయి. అమెరికా నేతృత్వంలోని పశ్చిమ దేశాలకు దీటుగా అంతర్జాతీయ వ్యవహారాల్లో ప్రభావితం చేయగల సామర్థ్యం బ్రిక్స్‌కు వుందని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ విలేకర్లతో అన్నారు. బ్రిక్స్‌లో సౌదీ అరేబియాను చేర్చుకోవడం చాలా కీలకమని బ్రెజిల్ అధ్యక్షుడు డసిల్వా చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. అలాగే అర్జెంటైనా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ కోరుకుంటే వాటిని కూడా గ్రూపులో చేర్చుకోవాలని డసిల్వా సూచించారు. ఈ మూడు దేశాలతో రష్యాకు నిర్మాణాత్మక సంబంధాలున్నాయని పెస్కోవ్ చెప్పారు. అయితే, ఈ నెల 22-24 తేదీల్లో దక్షిణాఫ్రికాలో బ్రిక్స్ సదస్సులో ఈ అంశంపై చర్చించడానికి ముందుగా "మనందరికంటే మేం ముందుండాలని కోరుకోం" అని అన్నారు. అమెరికా ఆధిపత్యాన్ని దెబ్బతీసి, బహుళ ధ్రువ ప్రపంచాన్ని నిర్మించాలన్న రష్యా దార్శనికతలో భాగమే బ్రిక్స్‌ను బలోపేతం చేయడం. ఉక్రెయిన్‌లో తమ చర్యలను ఖండించకుండా సంయమనం పాటించే వర్ధమాన దేశాలతో సంబంధాలు పెంచుకోవడానికి రష్యా విలువనిస్తోంది. పశ్చిమ దేశాల ఆంక్షలతో దెబ్బతిన్న రష్యా ఆర్థిక వ్యవస్థ ప్రభావాన్ని భర్తీ చేసేందుకు ఆ దేశాలతో వాణిజ్యం నెరపాలని కూడా రష్యా భావిస్తోంది. దక్షిణాఫ్రికాలో జరిగే బ్రిక్స్ సదస్సుకు రష్యా విదేశాంగ మంత్రి సెర్గి లావ్‌రోవ్ హాజరు కానున్నారు.

సామూహిక ఖననంపై హైకోర్టు స్టే

- మణిపూర్‌లో కర్ఫ్యూ పొడిగింపు

ఇంఫాల్: మణిపూర్‌లో గత మూడు నెలలుగా జరుగుతున్న హింసాకాండలో మరణించిన 35 మంది మృతదేహాలను ఖననం చేసేందుకు గురువారం కుకీ తెగ గిరిజన నాయకుల ఫోరం సిద్ధమైంది. అయితే, దీనిపై రాష్ట్ర హైకోర్టు స్టే విధించింది. సామూహిక ఖననానికి నిర్దేశించిన ప్రాంతంలో యథాస్థితిని కొనసాగించాలని హైకోర్టు తాత్కాలిక న్యాయమూర్తి జస్టిస్ మురళీధరన్ ఉత్తర్వులు జారీ చేశారు. దీని తరువాత కేంద్ర హోం మంత్రి అమిత్ షా అభ్యర్థన మేరకు ఐదు రోజుల పాటు మృతదేహాల ఖననం ప్రక్రియను వాయిదా వేస్తున్నట్లు ఐటిఎల్ఎఫ్ ప్రకటించింది. 'కేంద్ర హోం శాఖ అభ్యర్థన మేరకు మృతదేహాల ఖననాన్ని ఐదు రోజులు వాయిదా వేయాలని నిర్ణయించాం. మృతదేహాలను ఖననం చేసేందుకు మేం ఎంచుకున్న స్థలాన్ని ప్రభుత్వం అధికారికంగా గుర్తించి అనుమతులు జారీ చేస్తామని హామీ ఇచ్చింది. మిజోరం ముఖ్యమంత్రి సైతం ఇదే విషయంపై మమ్మల్ని అభ్యర్థించారు. ఈ విషయమై ఐదు డిమాండ్‌లను ప్రభుత్వం ముందు ఉంచాం' అని ఐటీఎల్ఎఫ్ తెలిపింది. దీనికి ముందు చురాచంద్‌పూర్ జిల్లా హావోలై ఖోపి ప్రాంతంలో సామూహిక ఖననం కార్యక్రమం చేయనున్నట్లు ఐటీఎల్ఎఫ్ ప్రకటించింది. దీంతో భారీ సంఖ్యలో ప్రజలు హావోలై ఖోపికి చేరుకున్నారు. ముందు జాగ్రత్త చర్యగా ప్రభుత్వం చురాచంద్‌పూర్, బిష్ణుపూర్ జిల్లాల్లో అదనపు బలగాలను మోహరించింది. భద్రతా బలగాలు ఏర్పాటు చేసిన బారికేడ్లను తొలగించి సామూహిక ఖననం చేసే ప్రాంతానికి చేరుకునేందుకు స్థానికులు ప్రయత్నించడంతో ఆ ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో వారిని చెదరగొట్టేందుకు భద్రతా బలగాలు టియర్ గ్యాస్ ప్రయోగించాయి. ఈ ఘటనలో 17 మంది గాయపడినట్లు అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో తూర్పు, పశ్చిమ ఇంఫాల్ ప్రాంతంలో కర్ఫ్యూను తిరిగి అమలు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు.

పెరుగుతోన్న కండ్లకలక వ్యాధులు

- మెడిబడ్డీ డేటా వెల్లడి

హైదరాబాద్ : దేశంలో గత కొన్ని వారాలుగా భారీ వర్షాలు, వరదలు సంభవించడంతో ఇటీవల కండ్లకలక, కంటి ఫ్లూ సంబంధిత కేసుల సంఖ్య గణనీయంగా పెరిగినట్లు మెడిబడ్డీ వెల్లడించింది. భారతదేశంలోని అతిపెద్ద డిజిటల్ హెల్త్‌కేర్ ప్లాట్‌ఫారమ్ అయినా మెడిబడ్డీ డాటా ప్రకారం.. వివిధ కంటి సంబంధిత సమస్యల కోసం వైద్య సలహాలను కోరుకునే రోగుల సంఖ్య క్రమంగా పెరుగుతుంది. కండ్లకలక, కళ్లు ఎర్ర బడి నీరు కారటం , నిద్ర లేచిన వెంటనే కళ్లు అంటుకునే ఉండటం వంటి సమస్యలు ఎక్కువగా ఉన్నాయి. తమ వేదికపై గత సంవత్సరం 1 శాతం నేత్ర వైద్యుల సంప్రదింపులు ఉంటే ప్రస్తుతం అది 2.6 శాతానికి పెరిగిందని మెడిబడ్డీ వెల్లడించింది. ఇది భారీగా 137 శాతం పెరుగుదల చోటు చేసుకుందని పేర్కొంది. వయసు వారీగా చూస్తే 49 శాతం పెరుగుదలతో 25 మరియు 35 సంవత్సరాల మధ్య వయస్సు గల యువకులలో కండ్లకలక అధికంగా కనిపిస్తుందని మెడిబడ్డీ మెడికల్ ఆపరేషన్స్ హెడ్ డాక్టర్ గౌరి కులకర్ణి తెలిపారు. వ్యక్తులు ఈ లక్షణాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వెంటనే వైద్యుడిని సంప్రదించాలని సూచించారు.

మార్కెట్లను వీడని అమెరికా భయాలు

- ఫిచ్ రేటింగ్ కోత ఎఫెక్ట్
- సెన్సెక్స్ మరో 500 పాయింట్లు ఫట్

ముంబయి : అంతర్జాతీయ రేటింగ్ ఏజెన్సీ ఫిచ్ అమెరికా పరపతికి కోత పెట్టడంతో రెండో రోజూ ప్రపంచ మార్కెటు ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. గురువారం సెషన్‌లో బిఎస్ఇ సెన్సెక్స్ 542 పాయింట్లు లేదా 0.82 శాతం పతనమై 65,241కు పడిపోయింది. అదే బాటలో ఎన్ఎస్ఇ నిఫ్టీ 145 పాయింట్లు లేదా 0.74 శాతం కోల్పోయి 19,382 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో సెన్సెక్స్ 64,963, నిఫ్టీ 19,296 కనిష్ట స్థాయిలను తాకాయి. వరుసగా రెండు రోజుల ఒత్తిడితో సెన్సెక్స్ 1200 పాయింట్ల మేర నష్టపోయింది. దీంతో దాదాపు రూ.5 లక్షల కోట్ల మేర మదుపరుల సంపద ఆవిరైంది. అమెరికా రుణ పరపతి రేటింగ్‌ను ఫిచ్ 'ఎఎఎ' నుంచి ఎఎప్లస్‌కు తగ్గించడంతో అంతర్జాతీయ మార్కెట్లతో పాటు దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాలు చవి చూశాయి. అమెరికా మార్కెట్లు అయినా డోజోన్స్, నాస్ డాక్, ఆస్ట్రేలియాకు చెందిన ఎఎస్ఎక్స్, షాంఘై కాంపోజిట్, హాంకాంగ్‌కు చెందిన హాంగ్‌సెంగ్, జపాన్ నిక్కీ కూడా నష్టపోయాయి. దీనికి తోడు అమెరికా బాండ్ రాబడులు పెరగడం, విదేశీ పెట్టుబడులు తరలిపోవడం వంటి పరిణామాలు ప్రతికూల సెంటిమెంట్‌కు కారణమయ్యాయి. ప్రముఖ బ్రోకరేజీ సంస్థ మోర్గాన్ స్టాన్లీ భారత్ మార్కెట్ల రేటింగ్‌ను ఓవర్ వెయిట్‌గా మార్చి.. చైనా రేటింగ్‌ను ఈక్వల్ వెయిట్‌కు కుదించింది. అయినా ఇవేవీ మదుపరుల్లో విశ్వాసాన్ని నింపలేకపోయాయి. నిఫ్టీ-50లో 30 స్టాక్స్ ప్రతికూలతను ఎదుర్కొన్నాయి. వాటిలో టైటాన్, బజాజ్ ఫిన్ సర్వ్, ఒఎన్‌జిసి, ఐసిఐసిఐ బ్యాంక్, నెస్లే ఇండియా, అల్ట్రాటెక్ సిమెంట్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, యుపిఎల్, బజాజ్ ఫినాన్స్ అధికంగా నష్టాలు చవి చూసిన వాటిలో ముందు వరుసలో ఉన్నాయి. బిఎస్ఇలో మిడ్ క్యాప్ 0.14 శాతం, స్మాల్ క్యాప్ 0.23 శాతం చొప్పున తగ్గాయి.

మన్యం బంద్ సంపూర్ణం

మొదటి పేజీ తరువాయి

హోమాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. ఆ రాష్ట్రంలోని సహజ వనరులను బడా పెట్టుబడిదారులకు అప్పజెప్పడానికి అక్కడి బిజెపి ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ భావజాలంతో కుకి, నాగ గిరిజన జాతులపై గిరిజనేతరులైన మైతీలతో దాడులు చేయిస్తూ మారణ హోమం సృష్టిస్తోందని విమర్శించారు. అత్యాచారాలు, దాడులపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ప్రభుత్వం నోరు మెదపకపోవడం శోచనీయమన్నారు. చర్చిలు, మసీదులపై దాడి చేసే హక్కు బిజెపి, ఆర్ఎస్ఎస్‌లకు ఎవరిచ్చారని ప్రశ్నించారు. ఇద్దరు మహిళలను వివస్త్రను చేసి ఊరేగిస్తుంటే, పోలీసులు ప్రేక్షక పాత్ర పోషించడం దారుణమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించకపోవడం శోచనీయమన్నారు. దేశవ్యాప్తంగా అటవీ సంపదను ప్రయివేట్ కార్పొరేట్ శక్తులకు అప్పగించడానికి అటవీ చట్టానికి సవరణ చేశారని, ఇది అమలైతే గిరిజన ప్రాంతాల్లో గ్రామసభలకు ఉన్న అధికారం నిర్వీర్యం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సవరణలను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మారేడుమిల్లిలో భారీ ర్యాలీ నిర్వహించారు. రాజవొమ్మంగిలో ప్రధాన రహదారిపై బైఠాయించారు. చింతూరు ఏజెన్సీలోని చింతూరు, విఆర్.పురం మండల కేంద్రాల్లో ర్యాలీ నిర్వహించారు. పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురంలో ఆటోలు, ట్రక్కర్ల యజమానులు, రిక్షా కార్మికులు బంద్‌కు సహకరించారు. ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యాన గిరిజనులు ఎల్విన్‌పేట నుంచి గుమ్మలక్ష్మీపురం వరకు ర్యాలీ నిర్వహించారు. పార్వతీపురంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. కురుపాం మండలం రావాడ జంక్షన్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోలక లక్షణమూర్తి, గిరిజన సంఘం, గిరిజన అభ్యుదయ సంఘం నాయకులు పాల్గొన్నారు. ఏలూరు జిల్లా బుట్టాయగూడెంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి నెహ్రూ బొమ్మ కూడలి వరకూ ప్రదర్శన, మానవహారం నిర్వహించారు.

ఇవి 'పోలవరం' వరదలే!

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం గాలికొదిలేసిందని విమర్శించారు. చింతూరుతో సహా ఎటపాక మండలంలోని గ్రామాల ప్రజలు మూట ముల్లె సర్దుకుని స్కూళ్ళలోను, అవకాశం ఉన్న చోట్ల తలదాచుకోవడానికి వారంతట వారు ఏర్పాట్లు చేసుకున్నారని చెప్పారు . వరద ప్రాంతాల్లో ముఖ్యమంత్రి పర్యటనకు వస్తారని చెప్పారని, ప్రజల్లో సహాయం అందక అసంతృప్తి ఉంది కనుక ఇప్పుడే రామంటున్నారన్నారు. సహాయ శిబిరాలలోకి వెళ్ళిన వారికి దొండకాయలు, దుంపలు ఇచ్చారు తప్ప అక్కడ వండేందుకు బియ్యం, నీళ్ళు లేవని, మంచినీళ్ళు కూడా కొనుక్కోవలసి వస్తోందన్నారు. కొండల మీద ఉన్న వాళ్ళకు పరకాలు కూడా ఇవ్వలేదని విమర్శించారు. అంతా అయిపోయాక ఎమ్మెల్యే వచ్చి హడావిడి చేసి నాలుగు పరకాలు పంచి వీడియో తీయించుకుని వెళ్ళిపోయారన్నారు. శిబిరాల్లోకి వచ్చిన వారికి ప్రభుత్వమే ఉచితంగా తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. శిబిరాలు వదిలివెళ్ళిపోయేప్పుడు రెండు వేలు ఇస్తాం అని పేర్లు నమోదు చేసుకున్నారు తప్ప ఎవరికీ ఇవ్వలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి సహాయం చేయకపోతే కేంద్రం మీద పోరాడాలి, లేకుంటే రాష్ట్ర ప్రభుత్వమే పునరావాసాని కయ్యే ఖర్చు భరించాలని డిమాండ్ చేశారు. పోలవరం మ్యాపులు చూస్తే ప్రజల సమస్యలు అర్థం కావని, వారి దగ్గరకు వెళ్ళి గ్రామాల్లో ఊరూరా రోడ్డుమార్గాన తిరిగితే ముఖ్యమంత్రికి వాస్తవ పరిస్థితి తెలుస్తుందన్నారు. ముంపు బాధితులకు తాత్కాలికంగా ఊరట కలిగించి రాజకీయం చేయడం కాకుండా ప్రభుత్వం పూర్తిస్థాయిలో ముంపు గ్రామాలన్నింటినీ గుర్తించి వారి పునరావాసానికి శాశ్వత చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏడవ తేదిన ఢిల్లీలోని పార్లమెంటు వద్ద నిర్వహించనున్న ధర్నా సందర్భంగా రాష్ట్రపతిని, కేంద్ర మంత్రులను కలిసి నిర్వాసితుల సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్తామన్నారు. సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం మాట్లాడుతూ పాలకులకు కనీస విచక్షణ లేదని, ప్రజలు అల్లాడుతుంటే చోద్యం చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) రంపచోడవరం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్, మర్లపాటి నాగేశ్వరరావు, ఎర్రంశెట్టి శ్రీనివాసరావు, చిన్నబాబు, పాయం సీతారామయ్య, ఐ.వెంకటేశ్వరరావు, సీసం సురేష్, పల్లపు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

దక్షిణమధ్య రైల్వే
మమ్మల్ని @SCRailwayindia ద్వారా అనుసరించవచ్చు. ద.మ రైల్వేలోని టెండరు ప్రకటనల వివరాలు మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in లో చూడవచ్చు.

ఇ-టెండరు ప్రకటననెం. 21-డిప్యూటీ-సిఇ- జిఎస్-జిఎన్‌టి తేది.02.08.2023
PUB/0869

క్రింది సంతకందారుడు దిగువ పనుల కొరకు **24.08.2023న 15.30గం.ల** వరకు ఇ-టెండరును ఆహ్వానిస్తున్నారు.

క్ర.సం.01 టెండరు ఐడి: 50 సెక్షన్: డిప్యూటీ సిఇ/జిఎస్/జిఎన్‌టి, **పని వివరణ:** ఎస్‌డబ్ల్యు-1: జిఎన్‌టి-ఎన్‌డికెడి సెక్షన్‌లో కిమీ.69/23-24 వద్ద ఎల్‌సి (ఎం) నెం.60కు బదులుగా సబ్‌వే ఏర్పాటు. ఎస్‌డబ్ల్యు-2: జిఎన్‌టి-ఎన్‌డికెడి సెక్షన్‌లో కిమీ.70/10-11 వద్ద ఎల్‌సి (ఎం) నెం.61కు బదులుగా సబ్‌వేల ఏర్పాటు. ఎస్‌డబ్ల్యు-3: జిఎన్‌టి-ఎన్‌డికెడి సెక్షన్‌లో కిమీ. 18/25-26 వద్ద ఎల్‌సి (ఎం) నెం. 17కు బదులుగా సబ్‌వేల ఏర్పాటు. **సుమారు విలువ:** రూ. 139521647/-, **ధరావత్తు:** రూ. 847600/-

క్ర.సం.02 టెండరు ఐడి: 51 సెక్షన్: డిప్యూటీ సిఇ/జిఎస్/జిఎన్‌టి, **పని వివరణ:** ఎస్‌డబ్ల్యు-1: జిఎన్‌టి-టిఇఎల్ సెక్షన్‌లో కిమీ. 7/28-30 వద్ద ఎల్‌సి (ఎం) నెం.232కు బదులుగా సబ్‌వేల ఏర్పాటు. ఎస్‌డబ్ల్యు-2: జిజిఎన్‌టి-టిఇఎల్ సెక్షన్‌లో కిమీ. 13/31-33 వద్ద ఎల్‌సి (ఎం) నెం.240కు బదులుగా సబ్‌వేల ఏర్పాటు. ఎస్‌డబ్ల్యు-3: ఎన్‌ఎల్‌డిపి-ఎన్‌డిఎల్ సెక్షన్‌లో కిమీ. 40/8-9 వద్ద ఎల్‌సి (ఎం) నెం.287కు బదులుగా సబ్‌వేల ఏర్పాటు. **సుమారు విలువ:** రూ. 158470964/-, **ధరావత్తు:** రూ. 942400/-

1. ఇ-బిడ్లను ఆన్‌లైన్ ద్వారా సమర్పించుటకు చివరి తేది: 24.08.2023న 15.30గం.ల వరకు. వివరణాత్మక వివరాలను www.ireps.gov.in కు లాగాన్ అవ్వండి.
2. ఏదేని తదుపరి కమ్యూనికేషన్/ సవరణను ఇ-పోర్టల్ www.ireps.gov.in ద్వారా మాత్రమే తెలియజేయబడును.

డిప్యూటీ చీఫ్ ఇంజనీరు, గతిశక్తి, గుంటూరు

టెండరు ప్రకటన నెం.జి/ఇ.29/టిఆర్/టెండరు ప్రకటన నెం.11/2023-24, తేది.02.08.2023
PUB/0870

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరు/ ట్రాక్షన్/ గుంతకల్ వారు దిగువ తెలిపిన పనుల కొరకు ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

టెండరు నెం.జిటిఎల్-టిఆర్‌డి-29-ఇఎన్‌టి-21-2023-24. **పని పేరు:** గుంతకల్ డివిజన్-(1) జిటిఎల్-ఆర్‌యు & ఎన్‌డిఎల్‌వైపి సెక్షన్‌లో టిఎఫ్‌టిఆర్ పనులతోకలుపుతూ ఓహెచ్ఇ మోడిఫికేషన్స్. (2) జిటిఎల్-ఆర్‌యు సెక్షన్‌లో టిఎఫ్‌టిఆర్ పనులతోకలుపుతూ ఓహెచ్ఇ మోడిఫికేషన్స్. **సుమారు విలువ:** రూ. 42,01,810/-, **ధరావత్తు:** రూ. 84,000/-

ముగింపుతేదీ & సమయం: 25.08.2023న 15.00గం.లకు
గమనిక:
1. టెండరు పత్రాలను www.ireps.gov.in నుండి టెండరుదారులు ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చును.
టెండరు బిడ్డింగ్ మరియు ఇతర వివరాలకు www.ireps.gov.in కు లాగాన్ అవ్వండి. సవరణ ఏదేని ఉన్నచో ఆన్‌లైన్ ద్వారా మాత్రమే జారీచేయబడును.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరు, టిఆర్, గుంతకల్.

టెండరు ప్రకటన నెం.2/2023/ఎస్టీబిఏ/జిఎన్‌టి తేది.02.08.2023
గుంతకల్ డివిజన్‌పై స్టేషన్ టికెట్ బుకింగ్ ఏజెంట్ల నియామకం
PUB/0871

1. భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, గుంటూరు డివిజన్, దక్షిణ మధ్య రైల్వే వారు **"గజ్జెలకొండ, వేజెండ్ల, రామన్నపేట, విష్ణుపురం & రేపల్లె"** 6 కేటగిరీ స్టేషన్లలో స్టేషన్ టిక్కెట్ బుకింగ్ ఏజెంట్ల (STBAs) అవార్డు కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. కమీషన్ ఆధారంగా అన్‌రిజర్వ్‌డ్ టికెటింగ్ సిస్టమ్ (యుటిఎస్) ద్వారా అన్‌రిజర్వ్‌డ్ టిక్కెట్‌లను జారీ చేయడానికి దక్షిణ మధ్య రైల్వేలోని గుంటూరు డివిజన్‌లో మూడు సంవత్సరాల పాటు. వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి.

. **పని వివరణ** :కమీషన్ ఆధారంగా స్టేషన్ టిక్కెట్ బుకింగ్ ఏజెంట్ల (STBAల) నియామకం కొరకు **స్టేషన్ యొక్క పేరు & కెటగిరి:** 1. గజ్జెలకొండ (ఎన్ఎస్‌జి-6) 2. వేజెండ్ల (ఎన్ఎస్‌జి-6) 3. రామన్నపేట (ఎన్ఎస్‌జి-6) 4. విష్ణుపురం (ఎన్ఎస్‌జి-6) **ఈఎండి:** రూ.5000/-, 5) రేపల్లె (ఎన్ఎస్‌జి-5), **ఎస్టీబిఏ అవసరమైన సంఖ్య:** 1(ఒకటి) ప్రతిస్టేషన్ 4(నాలుగు), **టెండరు వ్యవధి:** మూడు సంవత్సరాలు, **ఈఎండి:** రూ. 5000/-, **టెండరు ఫారం ధర:**ఉచితంగా

ముఖ్యమైన తేదీలు:
టెండరు బాక్సులో టెండరు ఫారాలు సమర్పించుటకు తేది & & సమయం: 06.08.2023 న 10.00గం.ల నుండి
టెండరు బాక్సు ముగింపు తేది& సమయం: 11.09.2023న 15.00గం.ల వరకు
టెండరు బాక్సు తెరుచు తేది & సమయం: 11.09.2023 న 15.30గం.లకు.
టెండరు ఫారాలు సమర్పించు: ----స్టేషన్ వద్ద స్టేషన్ టికెట్ బుకింగ్ ఏజెంట్ నియామకం కొరకు టెండరు గా పెద్దఅక్షరాలతో టెండరు ఫారాలను టెండరుదారులు సమర్పించాలి.
. సీల్డు టెండరు ఫారాలను ధరావత్తుతోసహా సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ వారి కార్యాలయం, రైల్‌వికాస్ భవన్, 2వ అంతస్తు, పట్టాభిపురం, గుంటూరు లో ఉంచబడిన సీల్డు టెండరు బాక్సులో డిపాజిట్ చేయాలి.
పై నాట్‌విత్‌స్టాండింగ్‌తో ఎటువంటి కారణాలు తెలుపకుండానే ఏదేని లేదా ప్రతి టెండరును తిరస్కరించుటకు అధికారం రైల్వే అడ్మినిస్ట్రేషన్‌కు ఉంటుంది.
తదుపరి వివరాల కొకు, దయచేసి క్రింది సంతకందారుని కార్యాలయంలో ఏదేని పనిరోజుల్లో సంప్రదించవచ్చు.
దరఖాస్తుదారు ఫారం, అర్హత నియమావళి మరియు ఇతర వివరాలను వెబ్‌సైట్: www.scrailway.tenders.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును.

సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, గుంతకల్.

A1219

తదుపరి టెండర్ నియమాలు/వివరాలు మరియు టెండర్ డాక్యుమెంట్ల డౌన్‌లోడ్ కోసం దయచేసి వెబ్‌సైట్ https:www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.inని సందర్శించండి.

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ
మంగళగిరి బ్రాంచి (UBI)
1/643, ఫస్ట్ ఫ్లోర్, ఓల్డ్ జి.టి.రోడ్డు, మెయిన్ రోడ్డు, మంగళగిరి-522503

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

{సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(1)}

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారము **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన నిబంధన 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీ వంగా వెంకట సుబ్బారెడ్డి** వారు చెల్లించవలిసిన బకాయిమొత్తం **రూ.28,13,109/- (అక్షరాల ఇరవై ఎనిమిది లక్షల పదమూడు వేల నూట తొమ్మిది రూపాయలు మాత్రమే)** మరియు వడ్డీ సదరు నోటీసు తేదీనుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.17.04.2023 న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారుడు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 8 ప్రకారము **29 జూలై 2023 తేదీన** దిగువ పేర్కొన్న **ఆస్తిని స్వాధీనత తీసుకోవడమైనదని** ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ముఖ్యంగా ఋణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తులతో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు సదరు ఆస్తులతో జరిపే ఏ లావాదేవీలైనా **30.06.2023 తేదీనాటికి చెల్లించవలసిన బకాయిమొత్తం రూ.29,00,103/- (అక్షరాల ఇరవై తొమ్మిది లక్షల నూట మూడు రూపాయలు మాత్రమే)** మరియు భవిష్య వడ్డీ & ఇతర ఆకస్మిక చార్జీలు మొ॥ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి. సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8) చట్టం ప్రకారము ఋణ గ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరు.

స్థిరాస్తి వివరములు

గుంటూరు జిల్లా, కొల్లిపర రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా, కొల్లిపర మండలం, మున్నంగి గ్రామము & పంచాయతీ, డి.నెం.423/6, డోర్ నెం.7-14 నందు 447.54 చ॥గ॥ విస్తీర్ణముగల స్థలము మరియు అందులో నిర్మించిన ఆర్‌సిసి రూఫ్డ్ రెసిడెన్షియల్ భవనమునకు సంబంధించిన యావత్తు. **దీనికి హద్దులు: ఉత్తరం:** సర్కారు బజారు (రోడ్డు); **దక్షిణం:** శ్రీ భీమవరపు సీతమ్మకు చెందిన ఆస్తి; **తూర్పు:** పంచాయతీ బజారు (రోడ్డు); **పడమర:** శ్రీ గుడిబండి నాగిరెడ్డికి చెందిన ఆస్తి.

తేది : **29-07-2023** సం/- చీఫ్ మేనేజర్, అధీకృత అధికారి
ప్రదేశము : మంగళగిరి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

దక్షిణమధ్య రైల్వే
మమ్మల్ని @SCRailwayindia ద్వారా అనుసరించవచ్చు, ద.మ రైల్వేలోని టెండరు ప్రకటనల వివరాలు మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in లో చూడవచ్చు.

ఇ-వేలం లీజింగ్ ద్వారా గుంటూరు డివిజన్ కలిపి అందించే వాణిజ్య సంపాదన కొరకు నెలవారీ జాబిత
PUB/0872

భారత రాష్ట్రపతి మరియు ఎస్ఆర్. డివిజినల్ కమర్షియల్ మేనేజర్, సౌత్ సెంట్రల్ రైల్వే, గుంటూరు డివిజన్, గుంటూరు తరపున ఇ-వేలం లీజింగ్ ఐఆర్ఇపిఎస్ మాడ్యూల్ వెబ్ పోర్టల్ ద్వారా ఇ-బిడ్లను ఆహ్వానించడమైనది. ప్రచురించబడిన క్యాటరింగ్ జాబితా వివరాలు క్రింది విధంగా ఉన్నాయి. సైకిల్/స్కూటర్/మోటార్ సైకిల్/కార్ పార్కింగ్ స్టాండ్ యొక్క ఆపరేషన్ మరియు నిర్వహణ.

క్ర. సం	ఒప్పందం రకం	స్టేషన్	జాబితా ఒప్పందం	ఇఎమ్‌డి విలువ	వేలం ప్రారంభ తేది మరియు సమయం
1	సాధారణ కార్ పార్కింగ్ స్టాండ్	గుంటూరు/తూర్పు (జిఎన్‌టి)	3సం॥	5శాతం బిడ్ విలువ	11:00 hrs of 18-08-2023
2	సాధారణ సైకిల్/ మోటార్ సైకిల్/ పార్కింగ్ స్టాండ్	మంగళగిరి (ఎమ్‌ఏజి)	3సం॥	5శాతం బిడ్ విలువ	11:00 hrs of 18-08-2023
3	సాధారణ సైకిల్/ స్కూటర్/మోటార్ సైకిల్/పార్కింగ్ స్టాండ్	రేపల్లె/పశ్చిమం (ఆర్ఏఎల్)	3సం॥	5శాతం బిడ్ విలువ	11:00 hrs of 18-08-2023
4	సాధారణ సైకిల్/ స్కూటర్/మోటార్ సైకిల్ కం కార్ పార్కింగ్ స్టాండ్	రేపల్లె/తూర్పు (ఆర్ఏఎల్)	3సం॥	5శాతం బిడ్ విలువ	11:00 hrs of 18-08-2023

ఇ-టెండర్‌లో పాల్గొనేందుకు డిజిటల్ సంతకం సర్టిఫికేట్ పొందడం మరియు ఐరెప్స్ 'ఇ' వేలం లీజింగ్‌లో తమను తాము నమోదు చేసుకోవడం టెండరర్ యొక్క బాధ్యత. ఐరెప్స్ పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ మరియు 'ఇ'వేలం లీజింగ్‌లో పాల్గొనడానికి ముందస్తు అవసరాలు పోర్టల్ www.ireps.gov.in యొక్క మాన్యువల్ మరియు మార్గదర్శకాల క్రింద అందుబాటులో ఉన్నాయి. టెండరర్లు అవసరమైన పత్రాలను పిలిచినప్పుడు సంతకం చేసిన కార్యాలయంలో సమర్పించాలి. టెండర్‌కు సంబంధించి అవసరమైన పత్రాల చెల్లింపు లేదా అప్‌లోడ్ సమయంలో ఐరెప్స్ పోర్టల్‌లో ఏర్పడే ఏదైనా అడ్డంకికి రైల్వే అడ్మినిస్ట్రేషన్ బాధ్యత వహించదు. టెండర్ ఫారంలో నిర్దేశించిన అన్నీ షరతులను నెరవేర్చకుండా స్వీకరించిన టెండర్లు తిరస్కరించబడతాయి. పై టెండర్ యొక్క పూర్తి వివరాలు పోర్టల్ www.ireps.gov.in యొక్క ఇ-వేలం లీజింగ్ మాడ్యూల్‌లో అందుబాటులో ఉన్నాయి.

ఎస్ఆర్. డివిజినల్ కమర్షియల్ మేనేజర్, గుంటూరు.

A1222

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
ఆంధ్రా Andhra कार्पोरेशन Corporation
బెంజ్ సర్కిల్ శాఖ, విజయవాడ-520010. ఫోన్: 93267 16091

డిమాండ్ నోటీస్

13(2) ఆఫ్‌సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ యాక్ట్ 54 ఆఫ్ 2002

1	**ఋణగ్రహీత మరియు హామీదారు పేరు మరియు చిరునామా: 1) శ్రీమతి గుమ్మడి సాయి లక్ష్మి (దరఖాస్తుదారుడు)**, భర్త: కుర్ర అశోక్, **2) శ్రీ కుర్ర అశోక్ (సహ దరఖాస్తుదారు)**, తండ్రి: కుర్రా నరసింహారావు, ఫ్లాట్ నెం.206, గ్రీన్ పార్క్ అపార్ట్‌మెంట్స్, యస్.ఆర్ నగర్, హైదరాబాద్, తెలంగాణ. **3) శ్రీమతి గుమ్మడి సాయి లక్ష్మి (దరఖాస్తుదారుడు)**, భర్త: కుర్ర అశోక్, **4) శ్రీ కుర్ర అశోక్ (సహ దరఖాస్తుదారు)**, తండ్రి: కుర్రా నరసింహారావు, ఫ్లాట్ నెం.4ఎఫ్-8, 4వ అంతస్తు, రామకృపా రెసిడెన్సీ, తాడిగడప-న్యూ ఆటో నగర్ రోడ్, కానూరు, విజయవాడ. **ఋణ స్వభావం - హౌసింగ్ లోన్ - 160930100004793, ఋణ పరిధి - రూ. 14,25,000/-, తేది. 30-05-2023 నాటికి బకాయి మొత్తము రూ. 9,08,682.34 పై, డిమాండ్ నోటిసు తేది. 17-07-2023.** స్థిరాస్తి వివరములు: షెడ్యూల్-ఏ: కృష్ణాజిల్లా, విజయవాడ జిల్లా రిజిస్టర్ ఆఫీస్, పటమట సబ్ రిజిస్ట్రర్, పెనమలూరు మండలం, కానూరు గ్రామం, ఆర్.యస్.నెం.294/1, 1716.3 చ.గ.లలో 100 చ.అ.ల రోడ్డు వైండింగ్ తో మొత్తం 1538.0 చ.గ.ల భూమి ఈ దిగువ హద్దులలో **తూర్పు:** 100 చ.అ.ల రోడ్డు, **దక్షిణం:** 33 చ.అ.ల రోడ్డు, **పడమర:** మెదసాని వెంకయ్య ఇతరులకు అమ్మారు, **ఉత్తరం:** మల్లంపాటి పూర్ణచంద్రరావు ఇతరులకు అమ్మారు. పై నాలుగు సరిహద్దులలో మొత్తం 1538.0 చ.గ.లు లేదా 1285.92 చ.మీ.లలో 46 చ.గ.లు లేదా 38.46 చ.మీ.లలో అవిభాజ్యపు మరియు అనిశ్చితపు వాటా అన్ని సులభ హక్కులతో. షెడ్యూల్-బి: రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.5477/2010, తేది. 24-09-2010, యస్.ఆర్.ఓ పటమట ప్రకారం: పై షెడ్యూల్-ఏ లో "రామకృప రెసిడెన్సి" పేరుతో నిర్మించిన అపార్ట్‌మెంట్ 4వ అంతస్తులోని ఫ్లాట్ నెం.4ఎఫ్-8 శ్రీమతి గుమ్మడి సాయి లక్ష్మి, భర్త: కుర్ర అశోక్ గారికి చెందినది ఈ దిగువ హద్దులలో: **తూర్పు:** ఓపెన్ టూ స్కై, **దక్షిణం:** ఓపెన్ టూ స్కై, **పడమర:** ఉమ్మడి దారి, **ఉత్తరం:** ఓపెన్ టూ స్కై. పై నాలుగు సరిహద్దులలో 1031 చ.అ.ల ప్లింత్ ఏరియా, 50 చ.అ.ల కామన్ ఏరియా & 80 చ.అ.ల కార్ పార్కింగ్ ఏరియా అన్ని సులభ హక్కులతో.
2	**ఋణగ్రహీత మరియు హామీదారు పేరు మరియు చిరునామా: 1) శ్రీ ఆళ్ళ గోపి రెడ్డి**, తండ్రి: ఆళ్ళ బసవ శంకర్ రెడ్డి, **2) శ్రీమతి ఆళ్ళ భాను**, భర్త: ఆళ్ల గోపి రెడ్డి, డి.నెం.1-66, పెనుమాక, తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లా-522501. **3) శ్రీ ఆళ్ళ గోపి రెడ్డి**, తండ్రి: ఆళ్ళ బసవ శంకర్ రెడ్డి, **4) శ్రీమతి ఆళ్ళ భాను, భర్త: ఆళ్ళ గోపి రెడ్డి**, ఆర్.యస్ నెం. 2/1, ఫ్లాట్ నెం.జిఎఫ్-2, గ్రౌండ్ ఫ్లోర్, పుట్ట రోడ్, యనమలకుదురు, మారేడు ఎన్‌క్లేవ్, పెనమలూరు మండలం, ఎన్టీఆర్ జిల్లా-520007. **ఋణ స్వభావం - హౌసింగ్ లోన్ - 160930100009895, ఋణ పరిధి - రూ. 14,00,000/-, తేది. 30-05-2023 నాటికి బకాయి మొత్తము రూ. 14,43,498.58 పై, డిమాండ్ నోటిసు తేది. 30-05-2023.** స్థిరాస్తి వివరములు: షెడ్యూల్-ఏ: కృష్ణాజిల్లా, విజయవాడ జిల్లా రిజిస్టర్ ఏరియా, పటమట సబ్ రిజిస్ట్రర్, యనమలకుదురు గ్రామం పంచాయితీ బోర్డు, ఆర్.యస్.నెం.2/1, 374 చ.గ.లు లేదా 312.7 చ.మీ.ల భూమి ఈ దిగువ హద్దులలో **తూర్పు:** మారేడు నాగేశ్వరరావు మరియు ఇతరులు అమ్మిన ఆస్తి, **దక్షిణం:** శ్రీ కామినేని వెంకట నారాయణ గారి ద్వార వదిలిన 24 అడుగుల వెడల్పు రోడ్డు, **పడమర:** కె. మాల్యాద్రి గారి ఆస్తి, **ఉత్తరం:** 15 అడుగుల పంచాయతీ రోడ్డు. పై నాలుగు సరిహద్దులలో మొత్తం 374 చ.గ.లలో 33 చ.గ.లు లేదా 27.59 చ.మీ.లలో అవిభాజ్యపు మరియు అనిశ్చితపు వాటా అన్ని సులభ హక్కులతో. షెడ్యూల్-బి: రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.8137/2012, తేది. 23-11-2012, యస్.ఆర్.ఓ పటమట ప్రకారం: పై షెడ్యూల్-ఏ లో "మారేడు ఎన్‌క్లేవ్" పేరుతో నిర్మించిన ఆర్.సి.సి రూఫ్డ్ అపార్ట్‌మెంట్ క్రింది అంతస్తులోని ఫ్లాట్ నెం.జి.ఎఫ్-2 ఆళ్ళ గోపి రెడ్డి, తండ్రి: బసవ శంకర్‌రెడ్డి గారికి చెందినది ఈ దిగువ హద్దులలో **తూర్పు:** పార్కింగ్ స్థలం, **దక్షిణం:** శ్రీ కామినేని వెంకట నారాయణ గారి ద్వార వదిలిన 24 అడుగుల వెడల్పు రోడ్డు, **పడమర:** కె. మాల్యాద్రి గారి ఆస్తి, **ఉత్తరం:** ఉమ్మడి కారిడార్ & మెట్లు. పై నాలుగు సరిహద్దులలో 700 చ.అ.ల ప్లింత్ ఏరియా, 100 చ.అ.ల కామన్ ఏరియా & 25 చ.అ.ల స్కూటర్ పార్కింగ్ ఏరియా అన్ని సులభ హక్కులతో.

అమ్మ / అయ్యా.
విషయం: మీరు బెంజ్‌సర్కిల్ శాఖ నుండి పొందిన ఋణ సౌకర్యములను ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ 13 (2) నోటిసు ప్రకారము - నిరర్థక ఆస్తిగా వర్గీకరించడమైనది.
ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా **బెంజ్‌సర్కిల్ శాఖ** వారి నుండి పొందిన ఋణమును బకాయి / వడ్డీ / ఇన్‌స్టాల్‌మెంట్ తిరిగి చెల్లించుటలో విఫలమైనందున నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడింది. అనేక మార్లు విన్నపములు చేసినప్పటికీ, మీరు బకాయి చెల్లించుటలో విఫలమైనారు. మీ ఖాతాలోని బకాయి మొత్తములను చెల్లించలేదు / మీ ఋణములను చెల్లించలేదు. కావున మీ ఖాతాను **ది.29-05-2023** తేదిన ఎన్.పి.ఏ (నిరర్థక ఆస్తి) అయ్యింది.
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఆర్డినెన్స్, 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారము మీ యొక్క బకాయి మరియు ఋణ పత్రములో అంగీకరించబడిన నియమ నిబంధనలలో ఉన్న ఒప్పందపు రేటు ప్రకారము పైన తెలుపబడిన ఋణం రాబట్టుటకు + చార్జ్ చేయని వడ్డీ + ఇతర ఛార్జీలు + ముగింపు తేది వరకు జేబు ఖర్చులతో సహ ఈ నోటిసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసి ఉంటుందని, అట్లు చేయుటలో విఫలమైనచో మీరు మా బ్యాంక్‌కు హామీ ఇచ్చిన ఆస్తులపై సదరు చట్టం ప్రకారం లభించు ఏవేని లేద అన్ని హక్కులను ప్రయోగించవలసి ఉంటుందని తెలియజేయడమైనది. మీరు పైన ఉదహరించిన బకాయిని 60 రోజులలో లోపల తిరిగి చెల్లించని యెడల బ్యాంకు వారు సదరు చట్టంలోని అన్ని హక్కులను ఉపయోగించి మరియు అమ్మకము జరిగిన తరువాత పూర్తి బకాయి చెల్లించుటలో విఫలమైన బ్యాంకు వారు కోర్టు ఆఫ్ లా/డెబ్ట్ రికవరి ట్రిబ్యూనల్ ద్వారా మిగిలిన బకాయిని చట్టరీత్యా వసూలు చేయబడును. సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) ప్రకారము ఈ నోటిసు అందిన నుండి మీరు పైన చెప్పబడిన ఆస్తిని సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు, మరియు లావాదేవిలు జరుపరాదు, సదరు సెక్షన్ నిబంధనల అతిక్రమణ జరిగితే తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.
SARFAESI చట్టంలో సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారము ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువు లోపల విడిపించుకొనుటకు దృష్టిసారించవలసి ఉన్నది.

తేది : 17-07-2023 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

మీకోసం

పాలమీగడ, తేనె, ఛాయపసుపు కలిపిన మిశ్రమాన్ని ముఖానికి రాసుకొని 20 నిమిషాల తర్వాత కడిగేస్తే, ముఖం కాంతివంతం అవుతుంది.

జీవన సౌరభం

జీవితంలో ఏదైనా సాధించాలి అనుకుంటే ముందుగా మనలోని బలాలు, బలహీనతలను బేరీజు వేసుకొని నిర్ణయం తీసుకోవాలి.

ఓపిక

సురేష్ అనే విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి మంచి మార్కులతో ఉత్తీర్ణుడయ్యాడు. ఆర్థిక పరిస్థితుల కారణంగా పై చదువులకు వెళ్లలేకపోయాడు. ఊర్లోనే ఉంటూ కూలీనాలీ పనులు చేసుకుంటూ కుటుంబా నికి చేదోడు వాదోడుగా ఉంటున్నాడు. కానీ, కొద్దిపాటి ఆదాయంతో కుటుంబం గడవడం కష్టంగా మారింది. దీంతో, ఉపాధి నిమిత్తం సమీప పట్టణానికి వెళ్లాడు. చాలా షాపులు తిరిగినా ఎక్కడా పని దొరకలేదు. సురేష్ నిరాశ చెందాడు.

సాయంత్రం అయ్యింది. ఖాళీగా ఉన్న ఒక బట్టల షాపు వద్దకు వెళ్లాడు. "మాది చాలా పేద కుటుంబం. నాకు పని ఇప్పించండి." అని కోరాడు. ఆ షాపు యజమాని సురేష్ వైపు చూస్తూ "నాకే పనీ పాటా లేక ఖాళీగా కూర్చున్నాను. పొద్దున్నుంచి అర్ద రూపాయి గిరాకీ లేదు. ఇక నీకెలా పని ఇచ్చేది?' అంటూ విసుక్కున్నాడు.

"అయ్యా... నాకు పని లేకపోతే ఇంట్లో అమ్మానాన్న పస్తులుంటారు" అంటూ సురేష్ నిట్టూర్చాడు. షాపు యజమానికి సురేష్ పరిస్థితి అర్థమైంది. తన గుమాస్తాతో భోజనం తెప్పించి, తినమన్నాడు. కుర్రోడు మంచివాడే అని మనసులో అనుకున్నాడు.

భోజనం అయ్యాక, సురేష్ ... షాపు యజమానికి ధన్యవాదాలు చెప్పి, ఇక వెళతాను సార్ ..." అన్నాడు. "నేను వచ్చే దాకా ఇక్కడే ఉండు." అని షాపు యజమాని బయటకు వెళ్లాడు. చాలాసేపటి తరువాత వచ్చాడు.

ఈలోగా గుమాస్తా చిన్న చిన్న పనులు చెప్పాడు. సురేష్ అవన్నీ చాలా శ్రద్ధగా, ఓపికగా చేశాడు.

షాపు యజమాని వచ్చాక, "నేను వెళతానండీ.." అని సురేష్ చెప్పాడు. అప్పుడు అతడు రూ.300 లు చేతిలో పెట్టి, ఇది ఈరోజు కూలి. రేపటి నుంచి వచ్చి ఇక్కడే పనిచేయి." అన్నాడు.సురేష్ చాలా సంతోషించాడు. ఈరోజు నేను ఏ పనీ చేయలేదు కదా? ఈ డబ్బు ఎందుకిచ్చారు? పైగా మీ దగ్గర ఎలాంటి పనీ లేదని చెప్పారు కదా?" అని అన్నాడు.

"నీ మాటల్లో నిజాయితీ ఉంది. నీ ప్రవర్తనలో ఓపిక ఉంది. మా షాపులో పనిచేయాలి అంటే ఈ రెండూ ముఖ్యం. నీకు తెలియకుండానే పరీక్ష పెట్టాను. నువ్వు నెగ్గావు. అందుకే నీకు పని ఇస్తున్నాను." అన్నాడు షాపు యజమాని. ఆ మాటలకు సురేష్ చాలా సంతోషపడ్డాడు. ప్రతిరోజూ షాపునకు వచ్చి పనిచేస్తూ, మంచి సహాయకుడుగా పేరు తెచ్చుకున్నాడు.

– కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి,
94415 61655

నేను గీచిన బొమ్మ



ఆదూరి లూర్దుమేరి
5వ తరగతి, ఎంపిపిఎస్ స్కూలు, చిల్లకల్లు (మెయిన్), జగ్గయ్యపేట, ఎన్‌టిఆర్‌జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

పర్యావరణ పరిరక్షణలో 'నేను సైతం'

మానవ అవసరాలు రోజురోజుకూ పెరుగుతున్న క్రమంలో ప్రకృతికి, పర్యావరణానికి తీవ్రమైన నష్టం కలుగుతోంది. గాలి, నీరు, ధ్వని కాలుష్యాలతో మానవాళిని సమస్యలు చుట్టుముడుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో పర్యావరణ పరిరక్షణకు 'నేనున్నా'నంటూ తన వంతు కృషి చేస్తున్నారు పశ్చిమ గోదావరి జిల్లా ఉండి మండలం చెరుకువాడ గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు గాదిరాజు రంగరాజు.

పాలకోడేరు మండలం గొల్లల కోడేరులో సామాన్య రైతు కుటుంబంలో గాదిరాజు శ్రీరామరాజు, సీతమ్మ దంపతులకు 1960లో జన్మించారు రంగరాజు. తల్లిదండ్రులు వ్యవసాయం చేస్తూ కుటుంబ జీవనాన్ని గడిపేవారు. రంగరాజు కూడా వ్యవసాయంలో సహకారం అందించేవారు. చిన్ననాటి నుంచే తనకు వ్యవసాయం పట్ల, ప్రకృతి పట్ల అమితమైన ప్రేమ. ఆరేడు తరగతులు చదువుతున్న సమయంలో అప్పటి పిఇటి గాదిరాజు సూర్యనారాయణ రాజు మొక్కల పెంపకాన్ని ప్రోత్సహించేవారు. దాంతో, తనకు ఇంట అలవడ్డ మొక్కల ప్రేమ మరింత పెరిగింది. తోటి విద్యార్థులతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారు. ఇదే స్ఫూర్తితో తమ ఇంటి పరిసరాల్లోనూ మొక్కలు పెంచటాన్ని ఆరంభించారు. ఎంఎ, ఎంఇడి చేసిన ఆయన 1989లో సోషల్ ఉపాధ్యాయుడిగా ఉద్యోగ బాధ్యతలను స్వీకరించారు. చెరుకువాడలో ఉంటూ 2020లో ఉద్యోగ విరమణ పొందారు. తను పనిచేసిన అన్నిచోట్లా పర్యావరణ పరిరక్షణకు తన వంతు కృషిచేశారు. పిల్లలకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు.

ఔషధ మొక్కల పెంపకమే లక్ష్యంగా ...

రంగరాజు ఇప్పుడు అరుదైన ఔషధ మొక్కలను సేకరిస్తూ వాటి పరిరక్షణకు కృషిచేస్తున్నారు. ఎన్నో అరుదైన మొక్లను, చెట్లను నాటి, పెంచి, తన ఇంటి చుట్టూ ఒక చిట్టడవిలా తీర్చిదిద్దారు. ఐదేళ్లక్రితం ఉద్యోగ విరమణ చేసిన దేశంలోని చాలా ప్రదేశాలను సందర్శించి, అక్కడ లభించే మొక్కలను కొనుగోలు చేసి తన ఇంటి పరిసర ప్రాంతాల్లో నాటారు. ఇప్పుడు ఆ ఇల్లు అరుదైన, ఔషధ గుణాలు ఉన్న వివిధ మొక్కల మధ్య హరితవనంలా కళ కళలాడుతోంది. తులసి, మెంతి, నిమ్మ, బాసిల్, కలబంద, పుదీనా, గోతు కోలా (బ్రహ్మి), అశ్వగంధ, జామ, నిమ్మ, అరటి, పుచ్చ, చిలగడదుంప, నల్లద్రాక్ష, వేరుశనగలు, కాఫీ, టీ, మల్బరీస్, స్ట్రాబెర్రీ, ఉసిరి, బత్తాయి, కమలా, క్యాప్సికం వంటి మొక్కలను వారి ఇంటి వద్ద మనం దర్శించవొచ్చు. ఏ రోగమైనా మొట్టమొదట మన శరీరంలోని రోగ నిరోధక శక్తి (ఇమ్యూనిటీ) పై దాడి చేసి, గెలిచి మన శరీరాన్ని ఆక్రమిస్తుంది. కనుక మనలో రోగ నిరోధక శక్తి నిండుగా ఉండడం ముఖ్యం. సి విటమిన్ ఉన్న జామ, బత్తాయి, కమలా, నిమ్మకాయ, క్యాప్సికమ్ వంటివి తినాలి. వెల్లుల్లి, అల్లం, పసుపు, మిరియాలు, ఆకుకూరలు, ముఖ్యంగా మునగాకు తింటే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. అందుకే ఇలాంటి చెట్లను, మొక్కలను తాను పెంచుతున్నానని గాదిరాజు రంగరావు చెబుతున్నారు.

మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా...

గాదిరాజు రంగరాజు బహుముఖ ప్రజ్ఞాశాలి. ఉపాధ్యాయుడిగా పాఠాలు బోధిస్తూనే రచనలు చేశారు. నాటకాల్లో పాత్రలు ధరించారు. కవిగా, రచయితగా, కళాకారుడగా, సామాజిక వేత్తగా తన జీవితాన్ని ఆయన తీర్చిదిద్దుకున్నారు. ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న సమయంలో ఆయా గ్రామాల్లో మూఢ నమ్మకాలైన చేతబడులు, ఇతర క్షుద్ర పూజలకు వ్యతిరేకంగా తన వంతు కృషి చేశారు. చినకాపవరం గ్రామంలో విద్యార్థులు 'దెయ్యం' పేరుతో భయపడుతున్నప్పుడు తానే స్వయంగా ఆ పాఠశాలకు వెళ్లి, విద్యార్థుల్లో మార్పు తీసుకొచ్చారు. వివిధ ప్రాంతాలకు వెళ్లి పర్యావరణం, మూఢ నమ్మకాలు, కౌమార బాలికల సమస్యలపై అవగాహన తరగతులు నిర్వహిస్తున్నారు.

అనేక అవార్డులు...రివార్డులు

ఎంఎ తెలుగు, ఎంఎ జాగ్రఫీ, ఎంఎ పాలిటిక్స్, ఎంఎ పబ్లిక్ అడ్మిస్ట్రేషన్, ఎంఇడి పూర్తిచేశారు. పిహెచ్‌డి కోసం 'పశ్చిమ గోదావరి జిల్లా నాటక రంగ వికాసం' తొలి నాటక పరిశోధన గ్రంథాన్ని కర్ణాటక సార్వత్రిక విశ్వ విద్యాలయం (మైసూర్)కు థీసెస్‌గా సమర్పించారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు, జనాభా లెక్కల సేకరణలో జాతీయ స్థాయి సిల్వర్ మెడల్, జన్మ భూమి పోటీల్లో గోల్డ్, సిల్వర్ మెడల్స్, కార్టూన్ కళలో అంతర్జాతీయ ప్రశంసలు, కవిత్వం, కార్టూన్లు, కథలకు అనేక పురస్కారాలు, బహుమతులు పొందారు. పురాతన నాణేలు సేకరించటం, బొమ్మలు గీయటంలో కూడా ఆయన దిట్ట. ప్రభుత్వం తరపున ఉగాది పురస్కారాలను అందుకున్నారు. 2017లో రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అప్పటి సిఎం చంద్రబాబు చేతుల మీదుగా అందుకున్నారు. లయన్స్ క్లబ్ ఉండి అధ్యక్షుడిగా ఐదేళ్లుగా పనిచేస్తున్నారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకుడిగా కొనసాగుతున్నారు. పలు సీనియళ్లలో కూడా నాటించారు. రాజ్‌తరుణ్ హీరోగా నటించిన 'అనుభవించు రాజా' సినిమాలో గుమస్తాగా నటించారు.

– గొట్టేటి శ్రీనివాసులు, 93971 39966

భావితరాలకు ఔషధ మొక్కలు

దేశంలోని అనేక ప్రాంతాల్లో పర్యటించి, అనేక రకాలైన ఔషధ మొక్కలను సేకరించి తెచ్చాను. మా ఇంటి పరిసరాల్లో వందలాది మొక్కలూ నాటాను. ప్రతిరోజూ కొంతమంది వచ్చి కూరగాయలు, పండ్లు, ఔషధాలను తీసుకెళ్తుంటారు. అనేక రకాలైన మామిడి, పండ్లు, పుష్పాల మొక్కలు ఉచితంగానే అందజేస్తున్నాం. శీతల ప్రదేశాల్లో ఉండే కాఫీ మొక్కలను సైతం పెంచుతున్నాను. ప్రస్తుతం 57 రకాల ఔషధ మొక్కలు అందుబాట్లో ఉన్నాయి. ఔషధ గుణాల మొక్కల వల్ల స్వచ్ఛమైన గాలి లభిస్తుంది. రోగ నిరోధకశక్తి పెరుగుతుంది. కనుమరుగవుతున్న మొక్కలను భావితరాలకు అందించటమే నా లక్ష్యం.

– గాదిరాజు రంగరాజు

12 రోజులు వరదలో ఉన్నా

గిద్దెడు బియ్యం ఇవ్వలేదు

వరద బాధిత ముంపు గ్రామాల ప్రజల ఆవేదన
కిలో బంగాళాదుంపలు, అరకేజీ బెండకాయల, అరలీటరు పాలు

చింతూరు, ఎటపాక నుంచి వల్లభనేని సురేష్

"వరద ముంపుతో వెళ్లగొట్టేయాలని చూస్తున్నారు. 12 రోజులు బయట ప్రపంచంతో సంబంధాలు తెగిపోయినా అడిగినవారు లేరు. కనీసం మంచినీరూ ఇవ్వలేదు". అని పోలవరం ముంపు గ్రామాల ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. వారి బాధలు చూసి పరామర్శించేందుకు వెళ్లిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ముందు తమగోడు వెళ్లబోసుకున్నారు. గతంలో భద్రాచలం వద్ద గోదావరి 42 అడుగలకు నీరొస్తే తమ గ్రామాలకు ముంపు ఏర్పడేది, ఇప్పుడు 32 అడుగులు నీరొస్తేనే మునిగిపోయాయని, ఇది సహజంగా వచ్చిన వరద కాదని ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఎటపాక, కూనవరం, విఆర్.పురం, చింతూరు మండలాల్లో నెల్లిపాక, లక్ష్మీపురం, వీరాయిగూడెం, చింతూరు, టేకులబోరు, సున్నంవారిపల్లి, బాసవాగు తదితర ప్రాంతాల్లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం తదితరులు పర్యటించారు. ముంపునకు గురైన ప్రాంతాలను పరిశీలించారు. బాధితులను అడిగి వివరాలు తెలు సుకున్నారు. ఈ క్రమంలో అనేక అంశాలు వెలుగు లోకి వచ్చాయి. వరద ముంపు మొదలైనప్పటి నుండి అధికారులెవరూ తమ గ్రామాల్లోకి రాలేదని నెల్లిపాక పంచాయతీ సర్పంచ్ కుర్సా భద్రమ్మ తెలిపారు. వీరాయిగూడెం పంచాయతీకి పూర్తిగా రాకపోకలు నిలిచిపోయాయని, రేకులషెడ్లు కూడా పూర్తిగా మునిగిపోయేంత వరద వచ్చిందని తెలి పారు. తమ గ్రామం 45.72 మీటర్ల కాంటూరులో ఉందని, అయినా భద్రాచలం వద్ద 30 అడుగుల నీరు రాగానే గ్రామం మునిగిపోయిందని, 12 రోజులపాటు వచ్చేందుకు వెళ్లేందుకు మార్గం లేదని తెలిపారు. దీనిపై అధికారులను పడవ ఏర్పాటు చేయాలని కోరగా చివర్లో ఒక పడవ వచ్చిందని అప్పటికి వరద తగ్గిందని తెలిపారు. తమ గ్రామం చుట్టూ మునిగిపోయిందని, అయినా తాము ముంపు బాధితులం కాదని అంటున్నారని, ఆదెక్కడి న్యాయమని నెల్లిపాకకకు చెందిన వీరమ్మ పేర్కొన్నారు. నిత్యావసర సరుకులు కూడా ఇవ్వలేదని తెలిపారు. గిద్దెడు బియ్యం ఇవ్వలేదని, కూరగాయాలు కూడా రెండు రోజుల క్రితం కొంచెం కొంచెం ఇచ్చారని, .పది రోజులకు కిలో కూరగాయలు ఎలా సరిపోతాయని నెల్లిపాకకు చెందిన నాగలక్ష్మి కోరారు. శబరి నది నీరు వెనక్కు తన్నుకొచ్చి తమ ఇళ్లు మునిగిపోయాయని చింతూరుకు చెందిన మహ్మద్ హుస్సేన్ తెలిపారు. మూడురోజులపాటు నీళ్లు అలాగే ఉన్నాయని, హైస్కూల్లో సామాన్లు పెట్టుకుని పడుకుంటున్నా మని వారం రోజులకు కలిపి కిలోన్నర కూర గాయలు ఇచ్చాని, అరలీటరు పాలప్యాకెట్ ఇచ్చి సర్దుకోమన్నారని తిరుపతమ్మ తెలిపారు. ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, అడిగినా సందించడం లేదని, ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండంటూ బెదిరిస్తున్నారని నాలుగు మండలాలకు చెందిన ముంపు ప్రజలు ముక్తకంఠంతో తెలిపారు. నిన్నటి వరకు స్పందించని ప్రభుత్వ యంత్రాంగం ముఖ్యమంత్రి పర్యటన ఉందనే పేరుతో బుధ, గురువారాల్లో హడావిడిగా కొద్దిపాటి నిత్యావసర సరుకులు, రూ.2వేల పరిహారం పంపిణీ చేస్తున్నారు.

వీరాయిగూడెంలో వరద బాధితులతో శ్రీనివాసరావు, మంతెన

పాస్టర్ల వినతి

ముంపు గ్రామాల ప్రజలకు న్యాయం చేయా లని ఎటపాక మండల పాస్టర్ల ఫెలోషిప్ సభ్యులు సిపిఎం బృందానికి విన్నవించారు. దాదాపు 60 మంది పాస్టర్లు తమకు న్యాయం చేయించాలని కోరారు. దీనికి స్పందించిన శ్రీనివాసరావు న్యాయం చేసేలా పోరాటం చేస్తామని అన్నారు. అలాగే కేంద్రం మతపరంగా ప్రజలను విడగొట్టేందుకు చూస్తోందని, దీనిపైనా అందరూ ఐక్యంగా పోరాడాలని సూచించారు. మణిపూర్లో మతం పేరుతో మారణ హోమం చేస్తున్నారని, దీనిపైనా తిరుగుబాటు చేయాలని వారికి సూచించారు.

కిందే కూర్చుంటున్న ఇంటర్ విద్యార్థినులు

నెల్లిపాకలో ముంపునకు గురైన ప్రభుత్వ జూని యర్ కళాశాలను సిపిఎం బృందం పరిశీలించింది. అక్కడ విద్యార్థినులు నేలపైనే కూర్చుని పాఠాలు వింటుండటాన్ని చూసి ప్రిన్సిపల్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. డెస్కులు వేయించేలా తాము కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని ప్రిన్సిపల్‌కు సూచించారు. ఈ పర్యటనలో సిపిఎం రాష్ట్ర కార్య దర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం, రంపచోడ వరం జిల్లా కార్యదర్శి బి.కిరణ్, నాయకులు ఎం.నాగేశ్వరరావు, ఐ.వెంకటేశ్వరరావు, వై. శ్రీనివా సరావు, సీసం సురేష్, పల్లపు వెంకట్ పాల్గొన్నారు.

సిడి ఫైల్ సీల్డ్ కవర్‌లో ఇవ్వండి

డ్రైవరు సుబ్రమణ్యం హత్య కేసులో హైకోర్టు

ప్రజాశక్తి-అమరావతి

డ్రైవరు సుబ్రమణ్యం హత్య కేసుకు చెందిన సిడి ఫైల్‌ను సీల్డ్ కవర్‌లో అందజేయాలని పోలీసులకు హైకోర్టు ఆదేశించింది. జస్టిస్ యు దుర్గాప్రసాదరావు, జస్టిస్ జ్యోతిర్మయితో కూడిన ధర్మాసనం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. తన కుమారుడు హత్య కేసులో వైసిపి ఎమ్మెల్సీ అనంతబాబుపై పోలీసులు నమోదు చేసిన కేసు దర్యాప్తు సక్రమంగా లేదని, సిబిఐకి బదిలీ చేయాలని సుబ్రమణ్యం తల్లిదండ్రులు వీధి నూకరత్నం, సత్యనారాయణ దాఖలు చేసిన కేసులో పై ఆదేశాలిచ్చింది. సిబిఐ దర్యాప్తునకు నిరాకరించింది.

నారాయణ పిటిషన్‌పై ముగిసిన వాదనలు

ప్రజాశక్తి-అమరావతి

అమరావతి ప్రాంతంలో అసైన్డ్ భూములు కొనుగోలు చేశారని సిఐడి నమోదు చేసిన కేసును కొట్టేయాలంటూ మాజీ మంత్రి పి నారాయణ దాఖలు చేసిన పిటిషన్‌పై గురువారం వాదనలు ముగి శాయి. అదే తరహా వ్యాజ్యాన్ని దాఖలు చేసిన మాజీ సిఎం నారా చంద్రబాబు నాయుడు కేసులో రిప్లై వాదనలు ఈ నెల 9న వింటామని జస్టిస్ కృపాసాగర్ ప్రకటించారు. సిఐడి తరఫున అదనపు ఎజి పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలూ వింటామన్నారు.

వరుణ్ హ్యాట్రిక్

చైనాపై 7-2గోల్స్‌తో భారత్ ఘన విజయం
ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ హాకీ

చెన్నై: ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ హాకీలో భారత్ తొలి మ్యాచ్‌లోనే ఘన విజయం సాధించింది. గురువారం చైనాతో జరిగిన తొలి లీగ్ మ్యాచ్‌లో భారత్ 7-2 గోల్స్ తేడాతో గెలిచింది. మిడ్ ఫీల్డర్ వరణ్ కుమార్ హ్యాట్రిక్ గోల్స్‌తో సత్తా చాడాడు. అర్ధభాగం ముగిసే సమయానికే భారత్ 5-2గోల్స్ ఆధిక్యతలో నిలిచింది. తొలి క్వార్టర్ ముగిసే సరికే భారత్ 3-0గోల్స్ ఆధిక్యతలో ఉంది. 5వ, 8వ ని.లో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ రెండు గోల్స్ కొట్టాడు. ఆ తర్వాత సుఖ్‌జీత్ సింగ్ అందించిన బంతిని వరుణ్ కుమార్ 15వ ని.లో గోల్ చేయడంతో భారత్ తొలి క్వార్టర్ ముగిసేసరికే 3-0 ఆధిక్యతలో నిలిచింది. ఇక రెండో క్వార్టర్ ప్రారంభంలోనే మన్‌ప్రీత్ సింగ్(16వ ని.), 19వ ని.లో వరుణ్ కుమార్ ఒక్కో గోల్ కొట్టారు. దీంతో భారత్ 5-1 ఆధిక్యతలో నిలిచింది. ఈ క్రమంలో చైనా తరఫున జీ-షింగ్ జియో ఒక గోల్ కొట్టి భారత్ ఆధిక్యతను 5-2కు తగ్గించాడు.

తొలి మ్యాచ్‌లో మలేషియా జట్టు 3-1గోల్స్ తేడాతో పాకిస్తాన్‌ను, కొరియా జట్టు 2-1గోల్స్ తేడాతో జపాన్‌ను ఓడించి శుభారంభం చేశాయి. 6న జరిగే రెండో లీగ్ మ్యాచ్‌లో చైనా-కొరియా, పాకిస్తాన్-జపాన్, భారత్-మలేషియా జట్ల మధ్య పోటీలు జరగనున్నాయి. దీంతో పాయింట్ల పట్టికలో భారత్, మలేషియా, దక్షిణ కొరియా 3పాయింట్లతో టాప్-3లో ఉన్నాయి. ఈ హాకీ పోటీలు చెన్నైలోని మేయర్ రాధాకృష్ణన్ స్టేడియంలో జరుగు తుండగా.. తొలిసారి తమిళనాడు ప్రభుత్వం హాకీ పోటీలకు ఆతిథ్యమిస్తోంది.

దేవధర్ ట్రోఫీ విజేత సౌత్‌జోన్

ఫైనల్లో ఈస్ట్‌జోన్‌పై 45 పరుగుల తేడాతో గెలుపు

పుదుచ్చేరి: దేవధర్ ట్రోఫీని సౌత్‌జోన్ జట్టు కైవసం చేసుకుంది. గురువారం జరిగిన ఫైనల్లో సౌత్‌జోన్ జట్టు 45 పరుగుల తేడాతో ఈస్ట్‌జోన్‌పై ఘన విజయం సాధించింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన సౌత్‌జోన్ నిర్ణీత 50 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 328పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేసింది. ఓపెనర్ రోహన్ కున్నుమ్మల్(107), కెప్టెన్ మయాంక్ అగర్వాల్(63) తొలి వికెట్‌కు 181పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఆ తర్వాత వికెట్ కీపర్ నారాయణ్ జగదీశన్(54), రోహిత్ రాయుడు(26), సాయి కిషోర్(24) బ్యాటింగ్‌లో రాణించారు. షాబాజ్, రియాన్ పరాగ్, ఉత్కర్ష్ సింగ్‌కు రెండేసి, మణిశంకర్, ఆకాశ్‌దీప్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. ఛేదనలో ఈస్ట్‌జోన్ టాప్ ఆర్డర్ బ్యాటర్స్ నిరాశపరిచినా.. మిడిలార్డర్ బ్యాటర్ రియాన్ పరాగ్(95), కుమార్ కుశాగ్ర(68), సుదీప్(41) రాణించడంతో వెస్ట్‌జోన్ జట్టు ఓ దశలో లక్ష్యాన్ని ఛేదించేలా కనిపించింది. చివర్లో వరుసగా వికెట్లు కోల్పోయి 46.1 ఓవర్లలో 283పరుగులకు ఆలౌటైంది. వాషింగ్టన్ సుందర్‌కు మూడు... కవిరప్ప, కౌశిక్, విజయ్‌కుమార్‌కు రెండేసి, సాయి కిషోర్‌కు ఒక వికెట్ దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ కన్నుమ్మల్‌కు లభించింది.

తొలి టి20లో నిరాశ

విండీస్ చేతిలో నాలుగు పరుగుల తేడాతో ఓటమి

ట్రినిడాడ్: వెస్టిండీస్‌తో జరిగిన తొలి టి20లో టీమిండియా నాలుగు పరుగుల తేడాతో ఓడింది. వెస్టిండీస్ జట్టు నిర్దేశించిన 150పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో టీమిండియా 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 145 పరుగులే చేయగలిగింది. హైదరాబాదీ బ్యాటర్ తిలక్ వర్మ(39) రాణించాడు. కేవలం 22 బంతుల్లో 2ఫోర్లు, 3 సిక్సర్ల సాయంతో 39పరుగులు చేశాడు. తొలుత ఓపెనర్లు ఇషాన్ కిషన్(6), శుభ్‌మన్(3) నిరాశపరిచినా.. సూర్యకుమార్ యాదవ్(21)తో కలిసి తిలక్ వర్మ స్ఫూర్తి దాయక ఇన్నింగ్స్ నిర్మించాడు. వీరిద్దరి నిష్క్రమణ తర్వాత టీమిండియా వరుసగా వికెట్లను చేజార్చుకుంది. అంతకుముందు టాస్ గెలిచి తొలిగా బ్యాటింగ్‌కు దిగిన ఆతిథ్య వెస్టిండీస్ 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 149 పరుగులు చేసింది. కైల్ మేయర్స్(1) బ్రాండన్ కింగ్(28), జాన్సన్ చార్లెస్(3) నిరాశపరిచినా.. పూరన్(41), కెప్టెన్ పావెల్(48) బ్యాటింగ్‌లో రాణించారు. భారత బౌలర్లలో చాహల్‌కు రెండు, కుల్దీప్ యాదవ్, హార్దిక్ పాండ్యా, అర్ష్‌దీప్ సింగ్ తలా ఒక వికెట్ తీశారు. దీంతో ఐదు టి20ల సిరీస్‌లో వెస్టిండీస్ 1-0 ఆధిక్యతలో నిలవగా.. 2వ టి20 ఆదివారం జరగనుంది.

క్వార్టర్స్‌కు సింధు, శ్రీకాంత్

ఆస్ట్రేలియన్ ఓపెన్ సూపర్-500

సిడ్నీ: ఆస్ట్రేలియా ఓపెన్ సూపర్-500 బ్యాడ్మింటన్ టోర్నీలో పివి సింధు, కిదాంబి శ్రీకాంత్‌తోపాటు హెచ్‌ఎస్ ప్రణయ్ రాయ్ క్వార్టర్‌ఫైనల్లోకి దూసుకెళ్లగా.. మిధున్ మంజునాథ్, కిరణ్ జార్జి రెండోరౌండ్‌లో ఓటమిపాలయ్యారు. గురువారం జరిగిన రెండోరౌండ్ పోటీలో ప్రణయ్ 19-21, 21-19, 21-13తో చైనీస్ తైపీ ఆటగాడు చి-యూ-జెన్‌పై, కిదాంబి శ్రీకాంత్ 21-10, 21-17తో చైనీస్ తైపీకే చెందిన సు-లీ-యాంగ్‌పై సునాయాసంగా విజయం సాధించాడు. ఇక ప్రియాంశు రాజ్‌వత్ 21-8, 13-21, 21-19తో ఉత్కంఠ పోరులో చైనీస్ తైపీ ప్లేయర్ వాంగ్ జూ వీను చిత్తు చేసి క్వార్టర్స్‌కు చేరాడు. ఇక మహిళల సింగిల్స్‌లో పివి సింధు 21-14, 21-10తో భారత్‌కే చెందిన ఆకర్షి కశ్యప్‌ను చిత్తు చేసి క్వార్టర్స్ చేరారు.

కాంపౌండ్ ఫైనల్‌కు జ్యోతి సురేఖ త్రయం

బెర్లిన్: ఆర్చరీ ప్రపంచకప్‌లో భారత మహిళా ఆర్చర్లు సత్తా చాటారు. బుధవారం జరిగిన సెమీఫైనల్లో డిఫెండింగ్ ఛాంపియన్ కొలంబియాకు ఝలక్ ఇచ్చి ఫైనల్లోకి దూసుకెళ్లారు. కాంపౌండ్ విభాగం సెమీస్‌లో జ్యోతి సురేఖ, పర్ణీత్ కౌర్, అదితి స్వామిలతో కూడిన త్రయం 220-216పాయింట్ల తేడాతో డిఫెండింగ్ ఛాంపియన్ కొలంబియాపై సంచలన విజయం సాధించారు. ఇక కాంపౌండ్ పురుషుల, మిక్స్‌డ్ విభాగంలో భారత్ పోరాటం ముగిసింది. క్వార్టర్‌ఫైనల్లో అభిషేక్ వర్మ, ఓఝూస్, ప్రథమేశ్‌లతో కూడిన భారతజట్టు 230-235పాయింట్ల తేడాతో నెదర్లాండ్స్ చేతిలో ఓడింది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68